సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

ఆదివారం | 11 మే 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 198

| పేజీలు 8+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, వైశాఖ శుద్ధ చతుర్దశి రా.7.00, స్వాతి తె.5.27 వరకు, వర్జ్యం ఉ.9.03 నుంచి 10.49 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.34 నుంచి 5.25 వరకు



# యుద్ధం లేనట్టే

## అధికారంగా ప్రకటించిన భారత్

- భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం
- స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 5 గంటల నుంచి అమలు
- భూమి, గగనతలం, సముద్ర మార్గాల్లో కాల్పులు, సైనిక చర్యల నిలిపివేత
- ఇరు దేశాల డీజీఎంఓల మధ్య కుదిరిన అంగీకారం
- 12న మరోసారి చర్చలు జరిపే అవకాశం

గత కొన్ని రోజులుగా తీవ్ర ఉద్రిక్తతలతో వేడెక్కిపోయిన వాతావరణం చల్లబడేలా అత్యంత కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పందం కుదిరినట్లు భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ అధికారికంగా ప్రకటించారు. ఈ ఒప్పందం తక్షణమే అమల్లోకి రానుండటం సరిహద్దు ప్రాంతాల్లో శాంతియుత వాతావరణానికి దోహదపడుతుందని భావిస్తున్నారు. భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5 గంటల నుంచి భూమి, గగనతలం మరియు సముద్ర మార్గాల్లో అన్ని రకాల కాల్పులు, సైనిక కార్యకలాపాలను నిలిపివేయాలని ఇరు దేశాలు అంగీకరించినట్లు విక్రమ్ మిస్రీ వెల్లడించారు.



6 లో

## హిందువులు, ఆలయాలే టార్గెట్



6 లో

### పహల్గాం ఉగ్రవాదుల్లానే పాకిస్తాన్ వ్యవహారం

ఉగ్రవాదులు మతం ప్రాతిపదికనే మారణహోమానికి పాల్పడ్డారు. పహల్గాంలో హిందువులను ఎంచుకొని మరీ కాల్చి చంపారు. అందుకు ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టింది ఇండియా.

## కాల్పుల విరమణకు అంగీకరించాం



6 లో

### పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్

భారత్, పాక్ తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శనివారం ఈ సమాచారాన్ని ఇచ్చారు. ఈ అంశంపై పాక్ మంత్రి స్పందించారు. పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ తక్షణ కాల్పుల విరమణను ధృవీకరించారు.

## ఉగ్ర చర్యలను యుద్ధంగానే పరిగణిస్తాం!

### పాక్‌కు భారత్ స్ట్రాంగ్ వార్నింగ్



6 లో

- ఉగ్రవాద సంస్థలకు, వాటికి మద్దతు ఇస్తున్న దేశాలకు హెచ్చరికలు
- మరోమారు ప్రధాని మోడీతో సమావేశమైన దోవల్
- ప్రతీకారం తీర్చుకుంటామంటున్న ప్రభుత్వ వర్గాలు
- భారత్ గగనతల రక్షణ వ్యవస్థ ఆకాశంలో మనదే పైచేయి

## ఆంక్షలు కొనసాగుతాయి : మిస్రీ

- కాల్పులు విరమించాలని పాకిస్తాన్ కాల్ చేసింది
- మే 12న ఇరుదేశాల చర్చలు
- చర్చల అనంతరమే ఆంక్షలపై చర్యలు
- విదేశాంగశాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రీ



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మారని పాక్ వక్రబుద్ధి

- మళ్లీ మొదలైన యుద్ధం!
- జమ్మూకశ్మీర్ సరిహద్దుల్లో కాల్పుల మోత
- కాల్పుల విరమించుకున్నట్లు ప్రకటించి పట్టుమని మూడు గంటలు కాకముందే ఉల్లంఘనలు



5 లో

కాల్పుల విరమించుకున్నట్లు భారత్-పాక్ ప్రకటించి పట్టుమని ఐదు గంటలు గడిచాయో..లేదో.. సరిహద్దుల్లో మళ్లీ కాల్పుల మోత ప్రారంభమైంది. కాల్పుల విరమణ ఉల్లంఘనకు పాల్పడిన పాక్.. భారత్పై దాడులకు తెగబడింది. ఎల్వోసీలో మళ్లీ కాల్పుల మోత వినిపించింది. జమ్మూకశ్మీర్ సరిహద్దుల్లో కాల్పుల మోత మళ్లీ ప్రారంభమైంది. బుద్ధి మార్చుకోని పాకిస్థాన్ కాల్పుల విరమణకు నీళ్లు వదిలేసింది.

## సమస్యలను పరిష్కరిస్తాం

- అక్కకు సోదరునిగా ఈ సమస్యల పరిష్కారంలో నా వంతు పాత్ర పోషిస్తా
- భద్రకాళి, సమ్మక్క సారక్క జిల్లా మంత్రి సీతక్క
- తెలంగాణ ఉద్యమంలో మీ అందరి పాత్రను మర్చిపోలేను
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



2 లో

తెలంగాణలో నెలకొన్న అన్ని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. పెద్ద అంబర్పేటలో తెలంగాణ పంచాయతీ సెక్రటరీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రులు సీతక్క ,పొన్నం ప్రభాకర్.

## దేశ ఆత్మ ఆత్మగౌరవం పల్లెలోనే

- గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం పంచాయతీ కార్యదర్శులతోనే సాధ్యం
- రాజీవ్ గాంధీ కృషి పట్టుదల వల్లే 73 వ రాజ్యాంగ సవరణ
- 25లోపు పంచాయతీ కార్యదర్శులతో సమావేశమై సమస్యను పరిష్కరిస్తాం
- పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

భారతదేశ ఆత్మ ఆత్మగౌరవం పల్లెలోనే ఉందని, గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం పంచాయతీ కార్యదర్శుల తోనే సాధ్యమవుతుందని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృాఎద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క తెలిపారు. రాజీవ్ గాంధీ గారి కృాఎషి పట్టుదల వల్లే 73 వ రాజ్యాంగ సవరణ తో గ్రామ స్వరాజ్యం ఆచరణలోకొచ్చిందన్నారు.



2 లో

## అంతా ఇంతే!




ఫైనల్‌గా ట్రంప్ కార్డు పడింది

## జనగణన చారిత్రాత్మక అవసరం
# కులగణనతోనే అభివృద్ధి

- తూతూ మంత్రంగా కాకుండా శాస్త్రీయంగా జరపాలి
- రాజ్యసభ సభ్యులు బిజెపి ఓబీసీ సెల్ కన్వీనర్ డాక్టర్ కే లక్ష్మణ్
- ఎన్డీఏ ప్రభుత్వం జనగణనలో కుల గణన చేపట్టి బీసీలకు న్యాయం చేస్తుంది
- యూపీ బీసీ సంక్షేమ శాఖ సహాయ మంత్రి కశ్యప్
- సామాజిక అధికారంతోనే బీసీలకు అధికారం సాధ్యం సీనియర్ ఐఏఎస్ పరికిపండ్ల నరహరి
- బీసీలకు న్యాయం కోసమే కేంద్రం జనగణనలో కుల గణన చేస్తుంది, బీసీ సాధికారత సంస్థ డైరెక్టర్ వీరేందర్ గౌడ్

వెనుకబడిన తరగతుల సాధికార సంస్థ ఆధ్వర్యంలో బిసిసిఈ డైరెక్టర్, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్ అధ్యక్షతన శనివారం సోమాజిగూడ లోని కత్రియ హోటల్ లో కుల గణన; సామాజిక న్యాయంఅనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది.




2 లో

## అమృత్ పథకంతో రైల్వేకు మహర్దశ



7 లో

- రూ. 2,051 కోట్లతో 73 రైల్వే స్టేషన్ల ఆధునీకరణ
- ప్రయాణీకులకు మరిన్ని సౌకర్యాలు

అమృాఎత్ భారత్ పథకం కింద రూ.2,051 కోట్లతో స్టేషన్లలో అత్యాధునిక సౌకర్యాలు రానున్నాయి. కొత్త ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, ఎస్కలేటర్లు, షాపింగ్ కాంప్లెక్సులు, వైఫై వంటి అనేక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ మార్పులు ప్రయాణికులకు మరింత సౌకర్యాన్ని అందించనున్నాయి.

## నేడు తెలంగాణ ఈఏపీ సెట్ ఫలితాలు



2 లో

- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఫలితాలు విడుదల
- ఏప్రిల్ 29 నుంచి మే 4 వరకు జరిగిన ఈఏపీ సెట్ పరీక్షలు

నేడు తెలంగాణ ఈఏపీసెట్ ఫలితాలు విడుదల కానున్నాయి. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఫలితాలను రిలీజ్ చేస్తారు. జేఎన్టీయూ, ఉన్నత విద్యాశాఖ అధికారులు ఈఏపీసెట్ ఫలితాల విడుదల కార్యక్రమంలో పాల్గొననున్నారు. విద్యార్థులు సాధించిన ర్యాంకులు, మార్కుల జాబితాను విడుదల అధికారులు వెల్లడిస్తారు.



## మన సైన్యం పోరాడుతున్న తీరు స్ఫూర్తిదాయకం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఆపరేషన్ సిందూర్లో భాగంగా దేశ రక్షణ కోసం మన సైన్యం పోరాడుతున్న తీరు స్ఫూర్తిదాయకమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. దేశ ప్రజలంతా సైన్యానికి సంఘీభావం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. పాక్ దాడిలో అమరుడైన ఏపీ జవాన్ మురళీ నాయక్కు బీఆర్ఎస్ ఘనంగా నివాళులర్పిస్తున్నదని చెప్పారు. హైదరాబాద్ తెలంగాణ భవన్లో బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, కురువ విజయ్ కుమార్తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. అందాల పోటీలకు బీఆర్ఎస్ వ్యతిరేకం కాదన్నారు. అందాల పోటీలు ఆహ్లాదకరమైన వాతావరణంలో జరగాలని, యుద్ధ వాతావరణంలో కాదని చెప్పారు. మిస్ వరల్డ్ పోటీలకు మూడంచెల భద్రత కల్పిస్తామని ప్రభుత్వం షెడ్యూల్ కూడా ప్రకటించింది, అత్యవసర సేవలు యుద్ధక్షేత్రంలో ఉండాలి కానీ, అందాల పోటీల్లో కాదని వెల్లడించారు. రేవంత్ పాలనలో రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని విమర్శించారు. సలహాదారులు ముఖ్యమంత్రికి ఏం సలహాలు ఇస్తున్నారో అర్థం కావడం లేదని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో కగార్ను కూడా నిలిపి వేశారు. కగార్లో పాల్గొంటున్న బలగాలను కేంద్రం అత్యవసరంగా వెనక్కి పిలిచింది . సైన్యానికి సంఘీభావంగా దేశమంతా ర్యాలీలు జరుగుతుంటే సీఎం మాత్రం అందాల పోటీలు, క్యాట్వాక్ పోటీల్లో బిజీగా ఉన్నారని ఎద్దేవా చేశారు. దేశవ్యాప్తంగా అనేక విమానాశ్రయాలు, పోర్టులను కూడా మూసి వేశారని, నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతాయని ప్రజలు ఆందోళనలతో ఉన్నారని తెలిపారు. ప్రజల భయాందోళనలు నివృఎత్తి చేయాల్సిన సీఎం రేవంత్ అందాల పోటీల బిజీలో ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందాల పోటీలు రాష్ట్ర భవిష్యత్కు కీలకమని ఓ చీఫ్ సెక్రటరీ స్థాయి అధికారి మాట్లాడొచ్చా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ తెలంగాణ పరువును దిగజారుస్తున్నారని విమర్శించారు. పాలన అంటే చిన్న పిల్లల ఆటనా అని మండిపడ్డారు. అభినవ నీరో రేవంత్ రెడ్డి .. మన విద్యార్థులు పంజాబ్, శ్రీనగర్ నుంచి సొంత స్థలాలకు రావాలనుకుంటున్నారు. వారిగురించి ఒక్కసారైనా ఆలోచించారా అని ప్రశ్నించారు. అలో లక్ష్మణా అని ఓ వైపు రైతులు అల్లాడుతుంటే.. సీఎం రేవంత్ అందాల పోటీలు అంటూ వెంపర్లాడుతున్నారు . సీఎం ఆలోచనా విధానం మారాలి. అందాల పోటీలను తక్షణమే ఆపాలని డిమాండ్.

# దేశ ఆత్మ ఆత్మగౌరవం పల్లెలోనే

- గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం పంచాయతీ కార్యదర్శులతోనే సాధ్యం
- రాజీవ్ గాంధీ కృషి పట్టుదల వల్లే 73 వ రాజ్యాంగ సవరణ
- త్వరలో పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లుల క్లియర్
- ఈనెల 25 లోపు పంచాయతీ కార్యదర్శులతో సమావేశమై సమస్యను పరిష్కరిస్తాం
- పంచాయతీ కార్యదర్శులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నందుకు అభినందనలు
- పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరోప్రతినిధిః భారతదేశ ఆత్మ ఆత్మగౌరవం పల్లెల్లోనే ఉందని, గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం పంచాయతీ కార్యదర్శుల తోనే సాధ్యమవుతుందని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృఎద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క తెలిపారు. రాజీవ్ గాంధీ గారి కృఎషి పట్టుదల వల్లే 73 వ రాజ్యాంగ సవరణ తో గ్రామ స్వరాజ్యం ఆచరణలోకొచ్చిందన్నారు. శనివారం పెద్ద అంబర్పేటలో తెలంగాణ పంచాయతీ సెక్రటరీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన పంచాయతీరాజ్ గ్రామీణ అభివృఎద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క. ఈ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పొన్నం ప్రభాకర్తో పాటు, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాం, ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి పంచాయతీ కార్యదర్శుల ఆత్మీయ సమ్మేళనాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క

ఈ సదస్సుకు వేల సంఖ్యలో హాజరైన పంచాయతీ కార్యదర్శులు అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నందుకు అభినందనలు తెలియజేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆదివాసి బిడ్డకు, ఒక ఆడబిడ్డకు పంచాయతీరాజ్ శాఖ ను కాంగ్రెస్ అధిష్టానం, ముఖ్యమంత్రి అప్పగించారు. వారి నమ్మకాన్ని మమ్ము చేయకుండా నేను గ్రామాల అభివృఎద్ధి కోసం పనిచేస్తున్నాను. గ్రామపంచాయతీ ఎన్నికలు జరగకపోవడం వల్ల కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు, సామాజిక న్యాయాన్ని అమలు చేసేందుకు రాష్ట్రంలో కులగణన చేపట్టి పూర్తి చేసుకున్నాం. 1931 తర్వాత దేశంలో తెలంగాణలో తొలిసారి కుల గణన ప్రక్రియ పూర్తి చేసుకున్నాం. రాహుల్ గాంధీ గారి ఆదేశానుసారం కుల గణన చేపట్టాం జనాభా ప్రాతిపదికన ఎవరెంతో వారికంత అప్పచెప్పేందుకు కులగనన చేపట్టాము. అందుకే పంచాయతీ ఎన్నికలు ఆలస్యమయ్యాయి. స్థానిక ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో భారం మొత్తం నీ మీదే పడుతుంది. ఎంత భారం పడినా పనులు జరగాలన్న ఉద్దేశంతో మీరు మీ విధులను నిర్వర్తిస్తున్నారు.. అందుకు అభినందనలు మీ పని భారం పెరగడానికి గత ప్రభుత్వమే కారణం. గ్రామాల్లో వీఆర్వో వీవోల వ్యవస్థను అన్యాయంగా ఏకపక్షంగా రద్దు చేసింది. దీంతో మీపై పని ఒత్తిడి పెరిగింది.. మీ పని భారాన్ని తగ్గించేందుకు గ్రామాల్లో పాలన అధికారులను నియమిస్తున్నాము. నాలుగేళ్లు మీతో సేవలు చేయించుకొని మీ సర్వీసును గత ప్రభుత్వం పరిగణలోకి తీసుకోలేదు. మీ అప్పాయింట్మెంట్ డే తో పాటు, మీ నాలుగేళ్ల సర్వీసును పరిగణలోకి తీసుకునే అంశం, ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతులు కల్పించడంతో పాటు ఇతర అంశాలపై త్వరలో పంచాయతీ కార్యదర్శుల సంఘాలతో సమావేశం అవుతాం. పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, డైరెక్టర్ తో ఈనెల 25 లోపు సమావేశాన్ని ఏర్పాటు చేసి న్యాపరమైన చిక్కుముడులేని సమస్యలను పరిష్కరిస్తాం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు మా ప్రభుత్వం ముందుంటుంది. కొందరు అధికారులకు ఇష్టం లేకున్నా సీఎం రేవంత్ రెడ్డి, నేను పట్టు పట్టి పంచాయతీరాజ్ శాఖలో కారుణ్య నియామకాలు చేపట్టాము. 93,000 మంది గ్రామీణ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే ఒకటో తారీకున జీతాలు ఇచ్చే లాగా గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేశాము

పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లులను త్వరలో క్లియర్ చేస్తాము. సర్పంచులకు ఉప సర్పంచ్లకు కలిపి జాయింట్ చెక్ పవర్ ఇచ్చిన గత ప్రభుత్వం.. తప్పులు జరిగితే పంచాయతీ కార్యదర్శులను శిక్షించడం అన్యాయం. పంచాయతీ కార్యదర్శులను శిక్షించే విధానాన్ని సమీక్షించి పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేస్తాం

ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చి గ్రామాభివృఎద్ధికి పంచాయతీ కార్యదర్శులు పాటుపడాలి. పంచాయతీరాజ్ కుటుంబ సభ్యులుగా మీకు ఉద్యోగ భద్రత కల్పించే బాధ్యత మాది. చిన్న చిన్న సమస్యలు వస్తే కలిసి పరిష్కరించుకుందాం. గ్రామ అభివృఎద్ధిలో మీదే కీలక పాత్ర.. మీ పనులు నిర్వహించేందుకు ప్రభుత్వంలో వేరే యంత్రాంగం లేదు

సరిహద్దుల్లో సైనికులు ఎలాగో గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు అలాగే ఉంటారు. దేశ సరిహద్దుల్లో సమస్యలు వస్తే అన్ని ఇబ్బందులను పక్కనపెట్టి సైనికులు రంగంలోకి దిగుతారు. అలాగే గ్రామాల్లో సమస్యలు ఉంటే పంచాయతీ కార్యదర్శులు సైనికులు లాగా రంగంలోకి దిగాలి. తాగు నీటి సమస్య అయినా పారిశుద్ధ్య సమస్య అయినా.. ఈ సమస్య అయినా తీర్చే బాధ్యత మీ మీద ఉంది. మీది సైనికుని పాత్ర అనుకొని పనిచేయండి. ఈనెల 25 లోపు మీతో సమావేశమై సమస్యను పరిష్కరిస్తాము. గ్రామాలు పరిశుభ్రంగా ఆనందంగా ఆహ్లాదంగా ఉంటున్నాయంటే దానికి కారణం పంచాయతీ కార్యదర్శులే. మీరు బదిలీ అయితే మీకోసం గ్రామస్తులు ధర్నా చేసే విధంగా మీ సేవలతో ప్రజల మనసులు గెలవాలి. గ్రామ స్వరాజ్యానికి అసలైన అర్థం మీరే. గ్రామాలను పచ్చగా పరిశుభ్రంగా ఉంచే శాస్త్రవేత్తలు మీరే

ఏదైనా సమస్యలు తలెత్తితే మా దృఎష్టికి తీసుకురండి. మీరు ఒత్తిడికి లోనై ఆరోగ్యాలు పాడు చేసుకోవద్దు. మీరు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఆన్లైన్లోనే మీ సమస్యలు చెప్పుకునే విధంగా మన శాఖలో ఆన్లైన్ గ్రీవెన్స్ను ఏర్పాటు చేసాము. ప్రతి రెండో శుక్రవారం ప్రతి నాలుగవ శుక్రవారం మీ సమస్యలను చెప్పుకునే అవకాశం కల్పించాం. ఆన్లైన్ గ్రీవెన్స్ విధానాన్ని పంచాయతీ కార్యదర్శులు సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటాం. మీరు లేవనెత్తిన అంశాల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉంది. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృఎత నిశ్చయంగా ఉంది. ఆర్థికపరమైన అంశాలు కాకుండా మిగిలిన అన్ని అంశాలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తాం. నేను మీ అందరికీ అందుబాటులో ఉంటాను.. మీ సమస్యలు నా సమస్యలు అన్నట్లుగా పనిచేస్తున్నానని పేర్కొన్నారు. చివరిగా జై పంచాయతీ రాజ్.. జై జై పంచాయతీ కార్యదర్శి అంటూ మంత్రి సీతక్క తన ప్రసంగాన్ని ముగించారు.

## ఆందోళనలు వద్దు సమస్యలను పరిష్కరిస్తాం

- అక్కకు సోదరునిగా ఈ సమస్యల పరిష్కారంలో నా వంతు పాత్ర పోషిస్తా
- భద్రకాళి, సమ్మక్క సారక్క జిల్లా మంత్రి సీతక్క
- తెలంగాణ ఉద్యమంలో మీ అందరి పాత్రను మర్చిపోలేను
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో నెలకొన్న అన్ని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృఎషి చేస్తుందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. పెద్ద అంబర్పేటలో తెలంగాణ పంచాయతీ సెక్రటరీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రులు సీతక్క ,పొన్నం ప్రభాకర్. ఈ కార్యక్రమానికి వేల సంఖ్యలో హాజరైన పంచాయతీ కార్యదర్శులు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడారు. నా నియోజకవర్గంలో గ్రామాల్లో నీటి సమస్య ఉందా అని నేను పంచాయతీ కార్యదర్శులతో ఒక అల్పాహార సమావేశాన్ని నిర్వహించాను. వారితో చర్చించి గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి సమస్య లేకుండా సక్రమంగా పనిచేయాలని సూచించాను. పంచాయతీ కార్యదర్శుల సమస్యలు మాకు తెలుసు. సమస్యల పరిష్కారానికి మా ప్రభుత్వం సానుకూలంగా ఉంది. అనవసరమైన ఆందోళనలు అవసరం లేదు. భద్రకాళి ,సమ్మక్క సారక్క జిల్లా మంత్రి సీతక్క మీ శాఖ మంత్రిగా ఉన్నారు. సమస్యలు పరిష్కరిస్తారన్న విశ్వాసం నాకుంది అక్కకు సోదరునిగా ఈ సమస్యల పరిష్కారంలో నా వంతు పాత్ర పోషిస్తాను. తెలంగాణ ఉద్యమంలో మీ అందరి పాత్రను మర్చిపోలేను. పంచాయతీ కార్యదర్శుల నుంచి ఆర్టీసీ కార్మికుల వరకు అందరూ పోరాటం చేశారు. మీ అందరి ఆశీర్వాదం మేరకు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. హామీలు నెరవేర్చే బాధ్యత మాది మీరు మీ బాధ్యతలను పూర్తిగా నిర్వర్తిస్తే.. మీ హక్కులను నెరవేర్చే బాధ్యత మాది. గత 10 ఏళ్లలో ఆర్థిక విధ్వంసం జరిగింది. అందుకే మీ సమస్యల పరిష్కారంలో కొంత ఆలస్యం జరుగుతోంది. గతంలో ప్రభుత్వము, ప్రభుత్వ సిబ్బంది మధ్య కంచెలు ఉండేటివి. ఆ కంచెలను తెంచి ఈ సమస్యలు తెలుసుకునేందుకు ప్రభుత్వం ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటుంది. చీఫ్ సెక్రటరీకి జాబ్ చాట్ లేదు.. అలాగే పంచాయతీ కార్యదర్శులకు కూడా జాబ్ కార్డు ఉండదు. గ్రామపంచాయతీల్లో సర్వాధికారాలు మీవే. రాష్ట్ర ప్రభుత్వానికి పంచాయతీ కార్యదర్శులు దిక్సూచి, కండ్లు చెవులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేటంలో పంచాయతీ కార్యదర్శి కీలకపాత్ర హుస్నాబాద్ నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో కేవలం 250 ఇండ్లని ఇచ్చారు. కానీ నా ప్రభుత్వం సంగీతం మొదలుకొని ఉచిత బస్సు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తోంది. పంచాయతీ కార్యదర్శులు సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే వారదులు. మీరు మీ పనిని బాధ్యతగా కొనసాగించండి అండగా ఉంటాం మీ బాధ్యతను మీరు నెరవేరిస్తే మీ హక్కులను మేము నెరవేరుస్తాం. హక్కులు బాధ్యతలు కలిసే ఉంటాయి.. ఒకటి లేనిది మరొకటి లేదు. గ్రామాల అభివృద్ధి కోసం మీరు మనస్ఫూర్తిగా పనిచేయండి.. మీ సమస్యలను పరిష్కరించే బాధ్యత మాది.

## బీసీ మేలుకొలుపు యాత్రకు బ్రహ్మరథం

- బీసి మేలు కొలుపు రథ యాత్ర
- ప్రతి పల్లెలో బీసీల జెండాను వేస్తాం
- బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన 42% రిజర్వేషన్ బిల్ అమలు చేయాలని, దేశ వ్యాప్తంగా కుల గణన ప్రక్రియ శాస్త్రీయ పద్ధతిలో వెంటనే చేపట్టాలని బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో బీసీ మేలు కొలువు రథ యాత్ర ఈ రోజు కుంటాల మండలానికి చేరుకున్నది, జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న యాత్రలో బీసీ నేతలు పాల్గొని జనాభా ప్రాతిపదికన బీసీలకు విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో వాటాను అందించాలని మేమెంతో మాకంత వాటా నినాదంతో బీసీ మేల్కొవు రథ యాత్ర కుంటాల మండల కేంద్రంలో జరిగినది, స్థానిక బస్ స్టాండ్ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు సరియైన అవకాశాలు లేక అన్ని రంగాల్లో వెనుకబడి అణగారిన వర్గాలుగా పేదవారుగా ఉన్నారని నిజానికి ఈ దేశానికి మూల నివాసులైన ప్రజలు మెజారిటీ ప్రజలు బీసీలనీ, ఈ స్వతంత్ర భారతదేశంలో మెజారిటీ ప్రజల లక్ష్యాలను పక్కనపెట్టి కార్పొరేటీకరణకు, పెట్టుబడిదారులకు ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయని విద్యా, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాలలో బీసీలకు జనాభా ప్రాతిపదికన అవకాశాలను కల్పించాలని, జనాభా ప్రాతిపదికన వాటాను అందించాలని తద్వారా బీసీల అభివృఎద్ధి సాధించి ప్రతి పౌరుడు అభివృఎద్ధి ద్వారా దేశ అభివృఎద్ధి సాధ్యమవుతుంది కాబట్టి దేశ అభివృఎద్ధికి దోహదపడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు, గతంలో బీసీల ప్రాథమిక హక్కుయైన కుల గణన సాధన కోసం 78 సంవత్సరాలుగా బీసీలు పోరాడుతున్న ప్రభుత్వాలు వంచించడం తప్ప చిత్తశుద్ధితో పనిచేయడం లేదని, బీసీల అభివృఎద్ధి కోసం మండల కమిషన్ చేసిన సిఫారసులను తుంగలో తొక్కారని ఈ దేశానికి స్వాతంత్రం వచ్చాక బీసీలకు స్వాతంత్రం పోయిందని కాబట్టి విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ సామాజిక రంగాలలో మేమెంతో మాకంత వాటాను సాధించినప్పుడే నిజమైన విముక్తిని సాధిస్తామని బీసీల అభివృఎద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని, బీసీ ఉద్యమాన్ని ప్రతి పల్లెలో బలోపేతం చేసి ప్రతి పల్లెలో బీసీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో సుదీర్ఘకాలం పాటు బీసీ మేల్కొల్పు రథయాత్రను తెలంగాణ జాతిపిత, తెలంగాణ సామాజిక ఉద్యమాల పితామహుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో వారి స్వగ్రామంలో ప్రారంభించడం జరిగిందని ఈ యాత్ర అలంపూర్ లో ముగుస్తుందని తెలిపారు. ఈ యాత్రకు స్థానిక బీసీ సీనియర్ నాయకులు అప్పా గజేందర్ యాదవ్, సుంకట పోషెట్టి తదితరులు స్వాగతం పలికారు. వారు మాట్లాడుతూ బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న జక్కని సంజయ్ కుమార్, బీసీల పోరాటాన్ని ప్రతి పల్లెకు చేర్చేందుకు పోరాడుతున్నారని వారి పోరాటం ఫలించాలని ఆకాంక్షించారు,

ప్రతి పల్లెలో బీసీలు ఐక్యంగా ఉండాలని తద్వారా బీసీల హక్కులను సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం జక్కని సంజయ్ కు ఘనంగా శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే, బీసీ ఆజాది ఫెడరేషన్ నాయకులు మాచర్ల శ్రీనివాస్, నామని అర్జున్, స్థానిక కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. బీసీ సంఘాల నాయకులు పరికిపండ్ల అశోక్,వడ్డేపల్లి మనోహర్,గుమ్మల శ్రీనివాస్,విద్యార్థి నాయకులు చేరాల వంశీ,హరీష్ గౌడ్, బీసీ జిల్లా నాయకులు గజ్జలి వెంకన్న, బీసీ యువజన నాయకులు లతీఫ్, ఎర్రోళ్ల రాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కుడికాల భాస్కర్, కార్యదర్శి జినుకల లక్ష్మన్ రావు, నామాని అర్జున్, స్థానిక కుల సంఘాల నాయకులు సుంకట పోశెట్టి, దళిత సంఘం మండల అధ్యక్షులు భారత్ కుమార్, పోడేటి సతీష్, కుంట మహేష్, ఒడ్డపల్లి మనోహర్, గుమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి హైదరాబాద్లో కఠిన ఆంక్షలు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్ నగరంలో బాణాసంచా కాల్చడంపై పోలీసులు నిషేధం విధిం చారు. పెళ్లిళ్లు, పండుగలు, షావుల ప్రారంభోత్సవాలు వంటి ఏ సందర్భంలోనైనా సరే బాణాసంచా కాల్చడం పై నిషేధం ఉంటుందని తెలిపారు. బాణాసంచా అమ్మేవారికి కూడా హెచ్చరికలు జారీ చేశారు. బాణాసంచా కాల్చి తే జైలుకు పంవుతామని పోలీసులు స్పష్టం చేశారు. ఈ నిషేధానికి ప్రధాన కారణం దేశంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులే. హైదరా బాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపిన వివరాల ప్రకారం. దేశంలో యుద్ధ వాతా వరణం నెలకొనడం, నగరంలో భద్రతా చర్యలు కొనసాగుతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. బాణాసంచా శబ్దాలు పేలుళ్లుగా అన్వయించు కునే ప్రమాదం ఉండటంతో ప్రజల్లో భయాందోళనలు నెలకొనే అవకాశం ఉంది. ఇది శాంతి భద్రతలకు విఘాతం కలిగించవచ్చు. అంతేకాకుండా, బాణాసం చా శబ్దాలు భద్రతా దళాలపై అనవసరమైన ఒత్తిడిని కలిగిస్తాయి. దేశ వ్యాప్తంగా కొనసాగుతున్న ఉగ్రవాద కార్యకలాపాల నేపథ్యంలో, బాణాసంచా కాల్చడం వల్ల ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే స్పందించడం కష్టమవుతుందన్నారు. మరోవైపు నగరవ్యాప్తంగా పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో భారీగా పోలీసు బలగాలు మొహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు.

సిపి సివీ ఆనంద్,భద్రతను ఎప్పటి కప్పుడు పర్యవే క్షిస్తున్నారు. బందోబస్తు పై పోలీసులకు సూచనలు ఇస్తున్నారు. ప్రజలు ఎలాంటి బయభ్రాంతులకు గురి కావద్దని ప్రజలకు ఆయన భరోసా కనిపిస్తు న్నారు. అలాగే నగరంలో అనుమానాస్పద వ్యక్తులపై కూడా పోలీసులు ఫోకస్ పెట్టారు. ఈ ఆదేశాలను ఉల్లంఘిం చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ నిషేధా జ్ఞలు తదుపరి ఆదేశాల వరకు కొనసాగుతాయని తెలిపారు.

## విద్యలో మార్పుల సంస్కరణలు చేపట్టిన ప్రభుత్వం




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: విద్యలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ప్రజా ప్రభుత్వానికి అభినందనలు ఎస్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు అన్నారు. జీవో 317 బాధితుల సమస్యలను క్యాబినెట్ సబ్ కమిటీలోచర్చించేందుకు ప్రభుత్వం అంగీకారం కుదిరింది. మింట్ కాంపౌండ్ లోని బిసి విద్యుత్ భవన్ లో ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలపై ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం విద్యలో విప్లవాత్మక సంస్కరణలు తెస్తుందని, జీవో 317 డిస్ లొకేటెడ్ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పై ప్రాతినిధ్యాన్ని ఉప ముఖ్యమంత్రి క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క క్యాబినెట్ సబ్ కమిటీలో చర్చించుటకు అంగీకరించారని, తగు చర్యలు తీసుకొనుటకై సాధారణ పరిపాలన శాఖ ఉన్నత అధికారులను ఆదేశించారని ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు టీజీ ఈ జేఏసీ వైస్ చైర్మన్ దేవరకొండ సైదులు తెలియజేశారు. దశాబ్దాలుగా విద్యావంతులు కోరుతున్న సంస్కరణలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని అందులో ముఖ్యంగా అంతర్జాతీయ స్థాయిలో విద్యను మన పిల్లలకు అందించుటకు ఏర్పాటు చేసే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ లు , ఫ్రీ ప్రైమరీ విద్యను ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేయడం, 22 వేల మంది ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించడం, 15000 ల నూతన ఉపాధ్యాయుల నియామకం , పాఠశాలల పారిశుద్యానికి అమ్మ ఆదర్శ కమిటీల ఏర్పాటు ,ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించడం హాస్టల్ విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించుటకు 70% పైగా మెస్ మరియు కాస్మోటిక్ చార్జీల పెంపుదల ఇవి అన్ని చర్యలు ప్రజా ప్రభుత్వ అధినేత రేవంత్ రెడ్డి గారిని అభినందించ తగినవని ఆయన కొనియాడారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 411 మంది ఒకేషనల్ కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్ లు వివిధ కారణాలతో క్రమబద్ధీకరించ బడలేదని వారికి మినిమం టైం స్కేల్ ఇచ్చి వారికి న్యాయం చేయాలని కోరారు.

## నేడు తెలంగాణ ఈఏపీసెట్ పలితాలు

- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఫలితాలు విడుదల
- ఏప్రిల్ 29 నుంచి మే 4 వరకు జరిగిన ఈఏపీ సెట్ పరీక్షలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః నేడు తెలంగాణ ఈఏపీసెట్ పలితాలు విడుదల కానున్నాయి. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్లోని తన నివాసంలో ఫలితాలను రిలీజ్ చేస్తారు. జేఎన్టీయూ, ఉన్నత విద్యాశాఖ అధికారులు ఈఏపీసెట్ ఫలితాల విడుదల కార్యక్రమంలో పాల్గొననున్నారు. విద్యార్థులు సాధించిన ర్యాంకులు, మార్కుల జాబితాను విడుదల అధికారులు వెల్లడిస్తారు. ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మా కోర్సుల్లో అడ్మిషన్లకు ఈఏపీసెట్ ఎంట్రన్స్ ర్యాంకుల ఆధారంగా కౌన్సిలింగ్ నిర్వహిస్తారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 29 నుంచి మే 4 వరకు ఈఏపీసెట్ పరీక్షలు జరిగాయి. ఏప్రిల్ 29, 30వ తేదీల్లో అగ్రికల్చర్–ఫార్మసీ విభాగం పరీక్షలు జరగగా.. మే 2, 3, 4 తేదీలో ఇంజినీరింగ్ విభాగం పరీక్షలు జరిగాయి. ఇంజనీరింగ్కు 2,20,327 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా.. 2,07,190 మంది పరీక్షకు హాజరయ్యారు. అగ్రికల్చర్ విభాగంలో 86,762 మంది దరఖాస్తు చేసుకోగా.. 81,198 మంది హాజరయ్యారు. ఇప్పటికే ప్రాథమిక కీ విడుదల అయింది. ఈ ఏడాది కూడా జేఎన్టీయూ హైదరాబాద్ ఆధ్వర్యంలోనే ఈఏపీసెట్ పరీక్షలు జరిగాయి.

## తెలంగాణలో 3 రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

### వెల్లడించిన హైదరాబాద్ వాతావరణ శాఖ



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలోని పలు జిల్లాల్లో మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. ఇవాళ పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. రానున్న రెండు రోజులు కూడా గంటకు 40 నుంచి 50 కి.మీ. వేగంతో ఈదురుగాలుతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది.

## పాకిస్తాన్కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: అమాయకులను, చిన్నపిల్లలను చంపే పాకిస్తాన్కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదు అని హైదరాబాద్ ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. అమాయకులను, చిన్న పిల్లలను చంపమని ఇస్లాం చెప్పలేదు అని ఆయన గుర్తు చేశారు. జవానులకు మద్దతుగా మనమందరం ఉండాలి. పాకిస్తాన్ మాటిమాటికి మజాక్ చేస్తుంది.. పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ వెనక్కి తగ్గదు. అమ్మ కడుపులో నుండి ఈ భూమిపై పడినప్పుడు.. చచ్చే వరకు ఈ భూమి కోసమే బ్రతకాలి అని అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. యుద్ధం జరిగితే.. భారతదేశంలోని ముస్లింలు దేశం కోసం పోరాడటానికి సిద్ధంగా ఉంటారని ఇటీవల ఓవైసీ కామెంట్స్ చేశారు. మా దేశాన్ని రక్షించడానికి ఏదైనా చేస్తామన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం మానుకోవాలని.. ఉగ్రవాదం ఏ దేశానికి మంచిది కాదని హితవు పలికారు.

## ఆపరేషన్ కాగార్కు బ్రేక్

- బార్డర్కు తరలిన బలగాలు
- వెంటనే వెళ్లాల్సిందిగా సీఆర్పీఎఫ్ బలగాలకు కేంద్రం ఆదేశాలు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్కు తాత్కాలిక బ్రేక్ పడింది. ఆపరేషన్ కగార్పై ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్ పడింది. భారత్ – పాకిస్థాన్ వార్ నేపథ్యంలో కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. మావోయిస్టులను ఏరివేసేందుకు కర్రెగుట్టలను జల్లెడ పడుతున్న సీఆర్పీఎఫ్ బలగాలు వెనక్కి రావాల్సిందిగా కేంద్రం ఆదేశించింది. దీంతో కర్రెగుట్టల్లో మావోయిస్టుల వేటకు విరామం పడింది. దాదాపు ఐదు వేల మందికి పైగా బలగాలను కేంద్రం వెనక్కి రిప్పిస్తోంది. కర్రెగుట్టల నుంచి బలగాలు వెనక్కి వెళ్తున్నాయి. తెలంగాణ – ఛత్తీస్గఢ్ సరిహద్దులోని సీఆర్పీఎఫ్ కోబ్రా జవాన్లను తమ హెడ్ క్వార్టర్స్లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో కేంద్ర బలగాలు హుటాహుటిన వెనుతిరుగుతున్నాయి. ములుగు జిల్లాలోని వెంకటాపురం, ఆలూబాక, వీరభద్రవరం పెద్దగుట్ట పరిసరాల్లో మోహరించిన బలగాలకు రిలీవ్ ఇచ్చారు. కేంద్రం ఆదేశాల మేరకు ఆదివారం ఉదయంలోగా భారత్– పాక్ బార్డర్కు బలగాలు వెళ్లనున్నాయి. కాగా.. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్ కగార్ దూకుడుగా సాగుతోంది. ఆపరేషన్ కగార్లో జరిగిన భారీ ఎన్కౌంటర్లో భారీగా మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. వారిలో పలువురు అగ్రనేతలు కూడా ఉన్నారు. గత కొద్దిరోజులుగా ఆపరేషన్ కర్రెగుట్టలు పేరుతో మావోయిస్టులను ఏరివేసేందుకు భద్రతా బలగాలు కర్రెగుట్టలపై సెర్చ్ కొనసాగిస్తున్నాయి. మావోయిస్టు అగ్రనేతలే టార్గెట్గా ఆపరేషన్ కర్రెగుట్టల్లో పెద్ద ఎత్తున కూబింగ్ కొనసాగిస్తున్నారు. 145 ఎకరాల విస్తీర్ణం ఉన్న కర్రెగుట్టల చుట్టూ దాదావు పదివేల మంది భద్రతా బలగాలు మోహరించి ఉన్నాయి. అలాగే కర్రెగుట్టల్లో బంకర్లను ఏర్పాటు చేసుకుని మావోయిస్టులు ఉన్నట్లు గుర్తించిన భద్రతా బలగాలు కర్రెగుట్టలను జల్లడపడుతున్నాయి. గత కొద్దిరోజులుగా జరుగుతున్న కూంబింగ్లో పలువురు మావోయిస్టులు తారసపడటంతో ఎన్కౌంటర్లు జరిగాయి. చాలా మంది మావోయిస్టులు మరణించారు కూడా. అలాగే మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి నలుగురు గ్రౌహౌండ్స్ కానిస్టేబుళ్లు ప్రాణాలు కోల్పోయారు. మావోయిస్టుల కోసం మరింతగా కూంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో బలగాలను వెంటనే వెనక్కి రావాల్సిందిగా కేంద్రం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. భారత్–పాక్ యుద్ధం నేపథ్యంలో సీఆర్పీఎఫ్ బలగాను కేంద్రం వెనక్కి రప్పిస్తోంది. దీంతో బార్డర్కు వెళ్లేందుకు భద్రతా బలగాలు కర్రెగుట్టలను వీడుతున్నారు.



## ఓపికకు హద్దు ఉంటుంది.. ఇక సహించం : మాజీ మంత్రి హరీష్ రావు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సరిహద్దులు అంటే భౌగోళికంగానే కాదు ఈ దేశ ప్రజల భద్రత, దేశ భవిష్యత్తు కూడా అని... దానిని నిలబెట్టడానికి సైనికులు పోరాడుతున్నారని హరీష్ రావు తెలిపారు. పాకిస్థాన్..భారత దేశం నుంచి విడిపోయినప్పటికీ మన దేశాన్ని ఇబ్బంది పెట్టాలని ఉగ్రవాదులను పెంచి పోషిస్తోందని మండిపడ్డారు. భారత్ – పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులపై మాజీ మంత్రి హరీష్ రావు స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. సహనానికి, ఓపికకు హద్దు ఉంటుందని.. చాలా సంవత్సరాలు ఓపికగా చూశామని... ఇప్పుడు భరించేది లేదని దేశ ప్రజల భద్రతే ముఖ్యమని స్పష్టం చేశారు. మతం పేరు అడిగి టూరిస్టులను చంపడం దేశ ప్రజల మనసులను కలచి వేసిందన్నారు. ఇలాంటి సమయంలో దేశంలోని ప్రతీ యువతీ యువకుడు త్యాగానికి సిద్ధంగా ఉండాలని పిలువునిచ్చారు. సైనికుల కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత ఈ దేశ ప్రజలపై ఉందన్నారు. మీ ధైర్యమే మాకు శక్తి, మీ నిబద్ధత మాకు గర్వకారణం, మీ పోరాటం మాకు స్ఫూర్తి, భారత దేశ సైనికులను చూసి గర్వపడుతున్నాం అని అన్నారు.సరిహద్దులు అంటే భౌగోళికంగానే కాదు ఈ దేశ ప్రజల భద్రత, దేశ భవిష్యత్తు కూడా అని... దానిని నిలబెట్టడానికి సైనికులు పోరాడుతున్నారని తెలిపారు. పాకిస్థాన్.. భారత దేశం నుంచి విడిపోయినప్పటికీ మన దేశాన్ని ఇబ్బంది పెట్టాలని ఉగ్రవాదులను పెంచి పోషిస్తోందని మండిపడ్డారు. ముంబైలో తాజ్ హోటల్పై పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు దాడి చేశారన్నారు. వారు పాకిస్థాన్ పంపిన ఉగ్రవాదులు అని ప్రపంచం ముందు ఆ దేశాన్ని దోషిగా నిలబెట్టింది భారతదేశం అని తెలిపారు. అమెరికా లాంటి దేశాలపై కూడా బిన్ లాడెన్ లాంటి ఉగ్రవాదులు పాకిస్థాన్ నుంచి దాడులకు తెగబడ్డారన్నారు. భారతదేశం మీద జరుగుతున్న దాడికి పరిష్కారం చూపిస్తూ ఉగ్రవాదులపై దాడి చేయడం సరైన చర్య అని వెల్లడించారు.యుద్ధానికి అవసరం పడితే అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు మల్లారెడ్డి హెల్త్ యూనివర్సిటీ కూడా ముందుకు రావాలన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన

# మిస్ వరల్డ్ పోటీలు

● 110 దేశాల సుందరీమణుల హాజరు ● 11 మంది అందగత్తెల క్యాట్ వాక్ ● 22 రోజులపాటు జరగనున్న అందాల పోటీలు
● ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన క్రిష్టినా పిస్కోవా ● సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి





తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్ వేదికగా 72వ మిస్ వరల్డ్ పోటీలు శనివారం సాయంత్రం 6 గంటలకు అట్టహాసంగా ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ పాటతో ప్రపంచ సుందరి పోటీలు ప్రారంభమైనాయి. గచ్చిబౌలి వేదికగా కన్నుల పండుగ ఓపెనింగ్ కార్యక్రమం జరిగింది. 110 దేశాల కంటెస్టెంట్ల పరిచయ కార్యక్రమం జరిగింది. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఇక మిస్ వరల్డ్ వేదికపై ప్రత్యేక ఆకర్షణగా మిస్ వరల్డ్ 2024 క్రిష్టినా పిస్కోవా నిలిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఎం రేవంత్ రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, బీజేపీ జితేందర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఇతరులు హాజరైనారు. కాగా భారత్ పాకిస్తాన్ మధ్య యుద్ధం కొనసాగుతున్న వేళ మిస్ వరల్డ్ పోటీలు జరుగుతాయా లేదా అన్న ఉత్కంఠలో ప్రారంభమయ్యాయి. ఇక మిస్ వరల్డ్ పోటీలు మే 10 నుంచి మే 31 వరకు దాదావు 22 రోజుల పాటు జరగనున్నాయి. హైదరాబాద్ మహానగరం తొలిసారి మిస్ వరల్డ్ పోటీలకు అతిథ్యమిస్తోంది. దాదావు 120 దేశాలకు చెందిన సుందరీమణులు ఈ పోటీల్లో పాల్గొనవల్సి ఉండగా.. ఇప్పటి వరకు 111 మంది అందగత్తెలు మాత్రమే మహా నగరానికి చేరుకున్నారు. కాగా వరుసగా రెండోసారి ఈ పోటీలు భారత్లోనే జరుగుతుండటం విశేషం. గతేడాది మిస్ వరల్డ్ 71వ ఎడిషన్ పోటీలు ముంబైలో జరిగాయి. భారత్ పాకిస్తాన్ మధ్య యుద్ధం కొనసాగుతున్న వేళ మిస్ వరల్డ్ పోటీలు వాయిదా పడతాయని సర్వత్రా భావించారు. అయితే ఈ వుకారులను కొట్టివేస్తూ షెడ్యూల్ ప్రకారంగానే శనివారం సాయంత్రం నుంచి మిస్ వరల్డ్ పోటీలు అట్టహాసంగా ప్రారంభంకానున్నాయి. అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య హైదరాబాద్లో ఈ రోజు సాయంత్రం 72వ మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవం రంగం సిద్ధం చేసింది. తాజాగా విడుదలైన షెడ్యూల్ మేరకు ఈ రోజు నుంచి మే 31 వరకు దాదావు 22 రోజుల పాటు అందాల పోటీలు జరగనున్నాయి.

ప్రారంభ వేడుకను గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తరవున మిస్ వరల్డ్ సుందరీమనులకు చౌమహల్ల ప్యాలెస్ లో ఇవ్వాలనుకున్న డిన్నర్ సైతం క్యాన్సిల్ చేసినట్లు రాష్ట్ర సెక్రటేరియట్ నుంచి ప్రకటన విడుదలైంది. కాగా హైదరాబాద్ మహానగరం తొలిసారి మిస్ వరల్డ్ పోటీలకు అతిథ్యమిస్తోంది. దాదావు 120 దేశాలకు చెందిన సుందరీమణులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. ఇప్పటివరకు 111 మంది మన నగరానికి చేరుకోగా వారికి తెలంగాణ సంప్రదాయలతో ఎయిర్పోర్టులో ఘనంగా స్వాగతం పలికారు. జూన్ 1వ తేదీన హైటెక్స్లో గ్రాండ్ ఫినాలే జరగనుంది. మొదటి 3, 4 స్థానాల్లో నిలిచిన సుందరీమణులు జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాల్లో



పాల్గొంటారు. కాగా మిస్ వరల్డ్ 71వ ఎడిషన్ (2024) ఫైనల్ పోటీలు ముంబైలో జరిగాయి. వరుసగా రెండోసారి పోటీలు ఇండియాలోనే జరుగుతుండటం విశేషం..

## భారత సైనికులకు మద్దతుగా కిషన్‌రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: దేశ భద్రత కోసం పోరాటం చేస్తున్న భారత సైనికులకు మద్దతుగా దేవాలయాల్లో ప్రత్యేక వూజలు, సామూహిక ర్యాలీలు నిర్వహించాలని తెలుగు రాష్ట్రాల ప్రజలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలువునిచ్చారు. పాకిస్తాన్ చేసిన అరాచకాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ గట్టిగా సమాధానం చెబుతున్నారని కేంద్రమంత్రి కిష్రనెడ్డి తెలిపారు. నరేంద్రమోదీ నాయకత్వంలో పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి గట్టిగా భారత ఆర్మీ జవాబు చెప్పారని అన్నారు. భారత సైనికులు ధైర్యంతో, సాహసంతో వీరోచితంగా పాకిస్తాన్లోని 9 ప్రాంతాల్లో ఉగ్రవాదుల శిక్షణా కేంద్రాలు, ఉగ్రవాదుల ఇండ్లను మట్టుబెట్టారని చెప్పారు. పాకిస్తాన్ దుశ్చర్యలకు వ్యతిరేకంగా భారత సైన్యం వీరోచితంగా పోరాటం చేస్తోందని అన్నారు. భారతదేశం మీద జరిగిన ఉగ్రవాదుల దాడికి గానూ పాకిస్తాన్ క్షమాపణ చెప్పాల్సింది పోయి.. మన దేశంలోని చాలా ప్రాంతాల్లో, పౌర నివాసాలపై, సైనికులకు సంబంధించిన కేంద్రాలపై దాడులు చేస్తోందని కేంద్రమంత్రి కిష్రనెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల నిర్మూలన లక్ష్యంగా పోరాటం చేస్తున్న భారత సైనికులకు ఆత్మస్థైర్యం, శక్తి, విజయం కలగాలని ఇవాళ(శనివారం) బషీర్బాగ్ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో కేంద్రమంత్రి కిష్రనెడ్డి ప్రత్యేక వూజలు చేశారు. ఆలయంలో భారతదేశానికి మద్దతుగా భక్తులు నినాదలు చేశారు. జై శ్రీ రామ్.. జై రామ్ లక్ష్మణ్ జానకి.. జై బోలో హనుమాన్కి.. జై భవానీ.. జై శివాజీ నినాదాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. దేశ భద్రత కోసం పోరాడుతున్న యోధుల రక్షణకు అమ్మవారి ఆశీర్వాదం కలగాలని కిష్రనెడ్డి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక వూజలు నిర్వహించిన అనంతరం కేంద్రమంత్రి కిష్రనెడ్డి మీడియాతో మాట్లాడారు. పహల్గామ్లో అమాయకులైన 26 మంది భారత పౌరులను పాకిస్తాన్ ఉగ్రవాదులు అత్యంత కిరాతకంగా కాల్చిచంపారని కేంద్రమంత్రి కిష్రనెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చాలా సంవత్సరాలుగా భారతదేశ ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేయాలని పాకిస్తాన్ కుయుక్తులు పన్నుతోందని ధ్వజమెత్తారు. మన దేశ సమగ్రత, సమైక్యతను దెబ్బతీయాలని, దేశ అభివృద్ధిని అడ్డుకోవాలని పాకిస్తాన్ చాలా ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. గతంలో భారత సైనికులు, పౌరులను కిరాతకంగా పాకిస్తాన్ ఉగ్రవాదులు హత్యచేశారని మండిపడ్డారు. హైదరాబాద్లో కూడా లుంబినీ పార్కు, కోఠిలోని గోకుల్ చాట్, దిల్సుఖ్నగర్లోని సాయిబాబా ఆలయ పరిసరాల్లో పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడులు జరిపి చాలామందిని పొట్టనబెట్టుకున్నారని కేంద్రమంత్రి కిష్రనెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

మన దేశ అమాయకులైన ప్రజలపై పాకిస్తాన్ ఉగ్రవాదులు కాల్పులు జరువుతున్నారని కేంద్రమంత్రి కిష్రనెడ్డి మండిపడ్డారు. మన దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు కులాలు, మతాలు, ప్రాంతాలు, భాషలకు అతీతంగా అందరూ ఏకమై ముక్తకంఠంతో పాకిస్తాన్ దుశ్చర్యలను ఖండిస్తున్నారని చెప్పారు. భారత సైనికులకు అండగా నిలబడ్డారని తెలిపారు. దేశ భద్రత కోసం పోరాటం చేస్తున్న భారత సైనికులకు మద్దతుగా కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ప్రతి గ్రామం, మండలం, జిల్లాలోని దేవాలయాల్లో ప్రత్యేక వూజలు, సామూహిక ర్యాలీలు నిర్వహించాలని తెలుగు రాష్ట్రాల ప్రజలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలువునిచ్చారు. భారత సైనికులకు మరింత ఆత్మస్థైర్యం కల్పించేలా ప్రజలు సంఘీభావాన్ని తెలియజేయాలని కేంద్రమంత్రి కిష్రనెడ్డి పేర్కొన్నారు.

## ఆపరేషన్ సిందూర్..

### కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి తెలుగు విద్యార్థుల లేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: పాకిస్తాన్, భారతదేశాల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో జమ్మూ కశ్మీర్లో చదువుకుంటున్న విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి బండి సంజయ్కు తెలుగు విద్యార్థులు లేఖ రాశారు. దీంతో వెంటనే కేంద్రమంత్రి బండి సంజయ్ రంగంలోకి దిగి చర్యలు చేపట్టారు.

యుద్ధ ప్రాంతంలో చిక్కుకుపోయామని.. తమను ఆదుకోవాలని, కశ్మీర్ నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్కుమార్కు యూనివర్సిటీకి చెందిన ఏపీ, తెలంగాణ విద్యార్థులు ఇవాళ శనివారం లేఖ రాశారు.వెంటనే కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. జిల్లా కలెక్టర్, వర్సిటీ డీన్తో బండి సంజయ్ మాట్లాడారు. తక్షణమే సురక్షిత ప్రాంతానికి తరలించాలని బండి సంజయ్ కోరారు. ఏపీ, తెలంగాణకు చెందిన 23 మంది విద్యార్థులను జమ్మూకశ్మీర్ యంత్రాంగం తరలిస్తున్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో జమ్మూ కశ్మీర్ లోని యుద్ధ ప్రాంతంలో చిక్కుకుపోయి ఆందోళనకు గురవుతున్న తెలుగు విద్యార్థులను జమ్మకశ్మీర్ అధికార యంత్రాంగం సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధమైంది. తెలంగాణ, ఏపీకి చెందిన మొత్తం 23 మంది విద్యార్థులు కశ్మీర్ యుద్ధ ప్రాంతం నుంచి సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జమ్మూ కశ్మీర్ లోని షేర్–ఇ–కాశ్మీరీ వ్యవసాయ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్కు చెందిన 23 మంది తెలుగు విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. గత కొద్దిరోజులుగా పాకిస్తాన్ డ్రోన్ల సాయంతో, క్షిపణులతో కశ్మీర్లోని ప్రజలు నివసిస్తున్న ఇళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆర్మీ శిబిరాలపై దాడి చేస్తుండటంతో ఆ ప్రాంత ప్రజలంతా తీవ్రమైన భయాందోళనల్లో ఉన్నారు. ఎప్పుడు ఏమవుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. దీనికితోడు అక్కడి ఎయిర్ పోర్టులు మూసివేయడంతో అక్కడ చదువుకుంటున్న తెలుగు విద్యార్థులు బయటకు రాలేక ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో తమ దుస్థితిని వివరిస్తూ 23 మంది తెలుగు విద్యార్థులు కేంద్ర మంత్రి బండి సంజయ్కు లేఖ రాశారు.

పరిస్థితి భయానకంగా ఉంది.. సాయం చేయండి...

మేము యుద్ధ ప్రాంతంలో చిక్కుకుని ఉన్నాం. మేం చదువుకునే విశ్వవిద్యాలయాల్లోనే ఉన్నప్పటికీ ఇక్కడి పరిస్థితి వేగంగా దిగజారిపోతోంది. పరిస్థితి భయానకంగా ఉంది. విమాన సేవలు నిలిపివేయడంతో మేము జమ్మూ కశ్మీర్ నుంచి బయటకు వెళ్లలేకపోతున్నాం. ఈ ప్రమాదకర ప్రాంతం నుంచి మమ్మల్ని తక్షణమే తరలించి ఆదుకోండి అని విద్యార్థులు అభ్యర్థించారు. ఆ లేఖను పరిగణనలోకి తీసుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ విద్యార్థులతో నేరుగా మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత జిల్లా కలెక్టర్, వర్సిటీ డీన్లతో మాట్లాడి తెలుగు విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచనతో జమ్మూకశ్మీర్ అధికార యంత్రాంగం 23 మంది విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టింది.

## జన గణన చారిత్రాత్మక అవసరం

# కుల గణనతోనే దేశ అభివృద్ధి

● బీసీలకు న్యాయం జరగాలంటే జనగణలలో కుల గణన జరగాల్సిందే ● తూతూ మంత్రంగా కాకుండా శాస్త్రీయంగా జరపాలి
● తద్వారా దేశంలో ఓబీసీలకు న్యాయం జరుగుతుంది ● రాజ్యసభ సభ్యులు బిజెపి ఓబీసీ సెల్ కన్వీనర్ డాక్టర్ కే లక్ష్మణ్
● ఎన్డీఏ ప్రభుత్వం జన గణనలో కుల గణన చేపట్టి బీసీలకు న్యాయం చేస్తుంది ● యూపీ బీసీ సంక్షేమ శాఖ సహాయ మంత్రి కశ్యప్
● బీసీలకు న్యాయం జరిగేందుకే కేంద్ర ప్రభుత్వం జన గణనలో కుల గణన చేస్తుంది ● బీసీ సాధికారత సంస్థ డైరెక్టర్ తుళ్ల వీరేందర్ గౌడ్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: వెనుకబడిన తరగతుల సాధికార సంస్థ ఆధ్వర్యంలో బిసిసిఈ డైరెక్టర్, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్ అధ్యక్షతన శనివారం సోమాజిగూడ లోని కత్రియ హోటల్ లో కుల గణన; ఓబీసీల భవిష్యత్ నిర్మాణం ; సామాజిక న్యాయంఅనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రారంభించే ముందు ఉగ్రవాదుల దాడిలో అమరులైన వారికి నివాళులు అర్పిస్తూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా రాజ్యసభ సభ్యులు, బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్, విశిష్ట అతిథిగా ఉత్తరప్రదేశ్ రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ సహాయ మంత్రి నరేంద్ర కాశ్యప్, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, మధ్యప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఐఎఎస్ పరికిపండ్ల నరహరి, రాష్ట్ర బిసి కమిషన్ మాజీ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్, నరగౌని గౌడ్, బిసి ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ మాజీ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జాతీయ జనగణన లో భాగంగా కుల గణన చేపట్టే విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పలు సూచనలు చేశారు. వివిధ రంగాలలో నిష్ణాతులు, రాజ్యాంగ నివుణులు, విద్యావేత్తలు, సామాజిక వేత్తలు మరియు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బ్యాక్వర్డ్ క్లాసెస్ సెంటర్ ఫర్ ఎంపవర్మెంట్ డైరెక్టర్ తు వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ కులగణనను సమర్థవంతంగా నరేంద్రమోదీ ప్రభుత్వం నిర్వహిస్తామని చెప్పడంతో దేశ ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. భారతీయ జనతా ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఈ దేశాన్ని సుదీర్ఘకాలంపాటు పరిపాలించినప్పటికీ కులగణనను నిర్వహించలేకపోయిందని ఆయన విమర్శించారు. దేశంలో బీసీలు అత్యధిక సంఖ్యలో ఉన్నారని, వారి సంక్షేమాన్ని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయన వివరించారు. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బీసీలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని వ్యాఖ్యానించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ సహాయ మంత్రి నరేంద్ర కశ్యప్ మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో బీసీల సంక్షేమం కోసం యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం పాటుబడుతుందని ఆయన తెలిపారు. కేంద్రంలో మరియు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో భాజపా ప్రభుత్వం ఉన్నందుకే బీసీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని పేర్కొన్నారు. బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా రాణించి సమాజ అభివృద్ధిలో కీలకపాత్రను పోషించాలని ఆయన సూచించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ చాలా దశాబ్దాలుగా కుల గణన జరగాలని పోరాటం చేస్తుంటే గత ప్రభుత్వం దాన్ని పట్టించుకోలేదు, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేయటం కోసం దాని ప్రస్తావన చేస్తున్నారు. బీసీ ప్రధాన మంత్రి అయిన నరేంద్ర మోదీ మన గొంతుకను గౌరవించి కుల గణన చేపడుతున్నారు. దీనికి అందరూ మద్దతు తెలుపాలని, ప్రజలందరికీ అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఓబీసీ సెల్ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, మాజీ అధ్యక్షులు ఆలే భాస్కర్, జన అధికార సమితి నాయకులు చేరాల నారాయణ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, సిఎల్ ఎం గాంధీ, బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్, రాపోలు జ్ఞానేశ్వర్, బిజెపి నాయకులు తాడూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

### సామాజిక అధికారంతోనే బీసీలకు అధికారం సాధ్యం
### సీనియర్ ఐఏఎస్ పరికిపండ్ల నరహరి

సామాజిక అధికారంతోనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యమని సీనియర్ ఐఎఎస్ అధికారి (మధ్యప్రదేశ్ కేడర్) పరికిపండ్ల నరహరి అన్నారు. బీసీ సాధికారత సంస్థ ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరై తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. కుల గణన లో జన గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ పరిణామం అని అన్నారు. మండల్ కమిషన్ సూచనతో 1995లో ఐఏఎస్ అధికారిగా బిసి అయిన బుర్ర వెంకటేశం కు అవకాశం దక్కితే 2000 సంవత్సరంలో తనకు రిజర్వేషన్లలో భాగంగా ఐఏఎస్ గా ఎంపిక కావడానికి అవకాశం దక్కిందన్నారు. బీసీ జాతుల మార్పుకు కుల గణన ఎంతగానో తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. కుల గణన చేపట్టే సమయంలో ప్రతి ఒక్కరు పాల్గొనాల్సిన అవసరం ఉందని దీనికోసం రాజకీయ పార్టీలు ఎన్నికల సందర్భంగా ప్రజలను చైతన్యపరిచి ఓట్లు వేయించుకునే విధంగా అన్ని సంస్థలు వ్యక్తులు ముందు వరుసలో ఉండి జనగణనలో పాల్గొంటే తప్పకుండా బీసీ కులాలకు న్యాయం జరుగుతుందన్నారు. కుల గణన చేపడితే అగ్రకులాలు తమకు అన్యాయం జరుగుతుందని అపోహతో ఆవేదన లో ఉన్నారని వారికి అన్యాయం జరగకుండానే బీసీలకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటాయని అన్నారు.




**HARIOM** **HARIOM PIPE INDUSTRIES LIMITED**
CIN: L27100TG2007PLC054564
రిజిస్టర్డ్ ఆఫీస్: 3-4-174/12/2, సమర్పన్, 1వ అంతస్తు, స్పెన్సర్స్ పక్కన లేన్, పిల్లర్ నెం. 125, అత్తాపూర్, హైదరాబాద్ - 500048, తెలంగాణ, ఇండియా.
Website: www.hariompipes.com; Email: cs@hariompipes.com; Phone: 040-24016101
**మార్చి 31, 2025తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్ చేయబడిన స్వతంత్ర మరియు ఏకీకృత ఆర్థిక ఫలితాల సారాంశం.**

EPS మినహా లక్షల్లో గణాంకాలు

| Sr. నెం. | వివరములు | స్టాండలోన్ | | | | | కన్సాలిడేటెడ్ | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | మూడు నెలల అంతానికి (ఆడిట్ అయిన) 31.03.2025 | మూడు నెలల అంతానికి (ఆడిట్ అయిన) 31.12.2024 | మూడు నెలల అంతానికి (ఆడిట్ అయిన) 31.03.2024 | సంవత్సర అంతానికి (ఆడిట్ అయిన) 31.03.2025 | సంవత్సర అంతానికి (ఆడిట్ అయిన) 31.03.2024 | మూడు నెలల అంతానికి (ఆడిట్ అయిన) 31.03.2025 | సంవత్స రాంతానికి (ఆడిట్ అయిన) 31.03.2025 |
| 1. | మొత్తం ఆదాయం | 40,014.81 | 30,036.58 | 33,206.88 | 1,35,994.35 | 1,15,838.47 | 40,014.81 | 1,35,994.35 |
| 2. | EBITDA | 4,885.11 | 3,962.51 | 4,203.87 | 17,542.61 | 13,859.43 | 4,885.11 | 17,542.61 |
| 3. | పన్నుకు ముందు నికర లాభం/ (నష్టం). | 2,345.43 | 1,539.44 | 2,359.20 | 8,310.22 | 7,736.25 | 2,345.43 | 8,310.22 |
| 4. | పన్ను తర్వాత నికర లాభం/ (నష్టం). | 1,724.02 | 1,122.96 | 1,676.93 | 6,172.60 | 5,679.95 | 1,724.02 | 6,172.60 |
| 5. | కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం | 1,720.03 | 1,123.98 | 1,672.86 | 6,171.66 | 5,684.02 | 1,720.03 | 6,171.66 |
| 6. | ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 3,096.73 | 3,096.73 | 2,886.51 | 3,096.73 | 2,886.51 | 3,096.73 | 3,096.73 |
| 7. | ఇతర ఈక్విటీ | | | | 54,170.69 | 43,525.24 | | 54,170.69 |
| 8. | ఒక్కో షేరుకు ఆదాయాలు (ఒక్కొక్కటి ముఖ విలువ రూ.10/-) (కొనసాగింపు మరియు నిలిపివేత కార్యకలాపాలకు బేసిక్ )రూ.) డైలూటెడ్ (రూ.) | 5.66<br>5.57 | 3.68<br>3.63 | 6.01<br>5.42 | 20.25<br>19.93 | 20.34<br>18.34 | 5.66<br>5.57 | 20.25<br>19.93 |

గమనికలు:
1. **మార్చి 31, 2025, మార్చి 31, 2024 మరియు డిసెంబర్ 31, 2024**తో ముగిసిన త్రైమాసికానికి EPS వార్షికంగా లెక్కించబడదు.
2. ఆడిట్ చేయబడిన స్వతంత్ర మరియు ఏకీకృత ఆర్థిక ఫలితాలు కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 కింద నోటిపై చేయబడిన వర్తించే ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (Ind AS) కింద సూచించబడిన గుర్తింపు మరియు కొలత సూత్రాలకు అనుగుణంగా తయారు చేయబడ్డాయి. ఈ ఫలితాలను ఆడిట్ కమిటీ సమీక్షించింది మరియు తరువాత **మే 09, 2025**న జరిగిన సమావేశంలో డైరెక్టర్ల బోర్డు ఆమోదించింది. చట్టబద్ధమైన ఆడిటర్లు పేర్కొన్న ఆర్థిక ఫలితాలను ఆడిట్ చేసి, మార్పులేని అభిప్రాయంతో వారి నివేదికను విడుదల చేశారు.
3. పైన పేర్కొన్నది SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 లోని రెగ్యులేషన్స్ 33 ప్రకారం స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు దాఖలు చేసిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం. ఆడిట్ చేయబడిన ఆర్థిక ఫలితాల పూర్తి ఫార్మాట్‌లు స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల వెబ్‌సైట్‌లలో అంటే www.bseindia.com/www.nseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్ www.hariompipes.com లో అందుబాటులో ఉన్నాయి.

తేదీ: మే 10, 2025
స్థలం: హైదరాబాద్

డైరెక్టర్ల బోర్డు తరపున మరియు తరపున
హరిఓమ్ పైప్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
సం/- రూపేష్ కుమార్ గుప్తా
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00540787

సూర్య
హైదరాబాద్
ఆదివారం
11 మే 2025



సంపాదకీయం
editpage@suryaa.com

# త్రిదళాల మహిళల సాహస సంతకం!

మన దేశ త్రిదళాల గురించి మాట్లాడితే మనకి ధైర్యం, త్యాగం, సేవ అనే పదాలు గుర్తుకువస్తాయి. ఈ నేపథ్యంలో పురుషులే కాదు, మహిళ లూ కూడా సాహసంలో, బలంలో ఎవరికీ తీసిపోరు అనే నిజాన్ని నిరూ పించిన సంఘటన ఇటీవల మన దేశంలో చోటుచేసుకుంది. ఆ ఘట్టం – ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్కి చెందిన 11 మంది మహిళా సైనికులు ప్రపంచాన్ని చుట్టి వచ్చారు. వారిది ప్రపంచ యాత్ర మాత్రమే కాదు , వారి ఆత్మవిశ్వా సం, ధైర్యం, మరియు దేశభక్తికి నిదర్శనంగా నిలిచే గాథ ఇది.ఈ 11 మంది భారతీయ మహిళల సైనికులు తమ పటిష్టత, సామర్థ్యం, పట్టుదల ద్వారా ప్రపంచంలోని ప్రతీ ఒక్కరికి మహిళలు సైన్యాల్లో విప్లవాత్మక మార్పు లను తీసుకువచ్చే శక్తి కలిగి ఉన్నారని చాటిచెప్పారు. ఈ మహిళలు అనేక కఠినమైన శిక్షణలు, పోరాటాలు, మరియు ఆపదల ను అధిగమించి ఈ అద్భుతమైన యాత్రను పూర్తి చేశారు.లెఫ్టినెంట్ కల్నల్ అనూజ, మేజర్ కరంజీత్, మేజర్ తాన్యా, కెప్టెన్ ఓమితా, కెప్టెన్ డౌలీ, కెప్టెన్ ప్రజక్తాబీ స్క్వాడ్రన్ లీడర్ విభా, స్క్వాడ్రన్ లీడర్ శ్రద్ధా, స్క్వాడ్రన్ లీడర్ అరవి, . స్క్వాడ్రన్ లీడర్ వైశాలి, మరియు లెఫ్టినెంట్ కమాండర్ ప్రియాంకా అనే ఈ 11 మంది త్రిదళ వీర మహిళలు ఈ ఘనతను సాధించారు. వారు దేశాన్ని వీడినప్పటి నుంచి ప్రపంచ యాత్ర ప్రారంభం కావడం వరకు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ వచ్చారు. ఆఫ్రికా తీరాన్ని దాటి లాటిన్ అమెరికా దిశగా ప్రయాణించడంలో వీరు ఎన్నో వాతావరణ సంబంధిత సవాళ్లను ఎదుర్కొన్నారు. అట్లాం టిక్ మహాసముద్రంలో తీవ్రమైన తుఫానులు వారి నౌకను ఎన్నిసార్లు దెబ్బతీయగా, లెఫ్టినెంట్ కమాండర్ ప్రియాంకా ఆ మార్గాల్లో నావికా శాస్త్రాన్ని సమర్థంగా ఉపయోగించడమే కాదు, సముద్రపు అలల మధ్య ఆపదల్లో ఉన్న మరో పడవకు సహాయం అందించిన ఘనత కూడా సాధించారు.సాహసయాత్రలో అత్యంత క్లిష్టమైన భాగం అంటార్కిటికా సమీప గమనం. ఈ ప్రాంతంలో వాతావరణం ప్రతికూలంగా మారటం, నావిగేషన్ వ్యవస్థల పని నిలిచిపోవటం వంటి సమస్యలు చాలానే వచ్చా యి. కానీ స్క్వాడ్రన్ లీడర్ వైశాలి , స్క్వాడ్రన్ లీడర్ విభా తమ నిపుణ్యంతో సంబంధిత పరికరాల పనితీరు పునరుద్ధరించారు.మేజర్ కరంజీత్ ఈ సమయంలో టీం మోటివేషన్ను చక్కగా నిర్వహించారు. క్లిష్ట పరిస్థితుల్లో, కెప్టెన్ ఓమితా ప్రత్యేక రేషన్ పథకాన్ని అమలు చేసి, అందరికీ సరిపడా ఆహార సరఫరా నిర్వహించారు.అక్కడి నుండి పసిఫిక్ ద్వీపాలను చేరుకునే దారి అత్యంత కష్టతరమైనది. ఇక్కడ ఎప్పటికప్పుడు మారే వాతావరణ పరిస్థి తులకు అనుగుణంగా నావిగేషన్ మార్గాలను మార్చడం వీరికి సవాలుగానే మారింది.లెఫ్టినెంట్ కమాండర్ ప్రియాంకా చేపట్టిన మాం దర్శకత్వం బృం దాన్ని ఫిజీ దీవుల దిశగా ముందుకు నడిపించింది. ఈ ప్రాంతాల్లో సాం కేతిక వైఫల్యాలు మరింత తీవ్రమయ్యాయి. స్క్వాడ్రన్ లీడర్ శ్రద్ధా తీసుకున్న చర్యల వల్ల నావిగేషన్ వ్యవస్థల తిరిగి పునరుద్ధరణ జరిగింది. కెప్టెన్ ప్రజక్తా టిమ్ క్రమశిక్షణను కాపాడుతూ మానవ సంబం ధాలను బలపరిచారు. ప్రపంచ యాత్ర చివరి దశ –ఆసియా ఖండంలోకి తిరిగి ప్రవేశం. ఇండో నేషియా, థాయ్లాండ్, మలేషియా దీవులు వరుసగా అధిగమించి వారు చివరగా భారత తీరానికి చేరారు. ఈ సమయంలో భారత రాయబార కార్యా లయాల ద్వారా ప్రత్యేక మానవ సహా యం అందించబడింది.ఈ 11 మంది మహిళలు సాధించిన విజయానికి మరింత ప్రాముఖ్యం ఇచ్చే అంశ –వారి శిక్షణ, కుటుంబాల మద్దతు, మహిళలకు ప్రేరణ. ఈసాధనానికి వెనక ఉ న్న శిక్షణ పద్ధతులు, వారి ప్రత్యేక సైనిక విధానాలు, ప్రతి క్షణంలో మానసిక, శారీరక ఉత్సాహాన్ని ఎలా నిలబెట్టారు అనే విషయాలు ప్రశంసనీయాలు. వారి ధైర్యం మరియు జీవిత గమనాలు భారతీయ మహిళలకు ఒక రేఖా చిత్రంగా నిలిచిపోతాయి. ఈ 11 మంది మహిళలు ప్రపంచ యాత్రను పూర్తి చేసి, శానికి తిరిగి వచ్చినప్పుడు, దేశభక్తి, సాధన మరియు నైపుణ్యానికి అంకిత మైన సైనిక మహిళలుగా అవార్డులు, గౌరవాలు లభించాయి. వారు ప్రద ర్శించిన ధైర్యం, ప్రపంచంలోనే అత్యున్నత స్థాయిలో ఉన్న ప్రేరణగా మా రింది.ఈ మహిళలు సాధించిన విజయం నిశ్చయంగా భారతదేశమే కాకుండా ప్రపంచంలోని మహిళలకు ఒక పెద్ద ప్రేరణగా మారింది. ఈ సంఘటన ప్రపంచంలోని ప్రతి మహిళను ఆమె శక్తిని అంగీకరించడంలో, దాని కంటే ముందుగా ప్రతిదశలో ఈజీవితాన్ని విజయవంతంగా గడి పేం దుకు దైనా సాహసానికి అడ్డుకోకుండా ముందుకువెళ్లాలని గుర్తు చేస్తుం ది.ఈ కథ, భారత మహిళల శక్తి, ధైర్యం, ఆత్మవిశ్వాసం, మరియు దేశభక్తికి నిలువెత్తు గుర్తు. ఇది ఎప్పటికీ మహిళలకు స్ఫూర్తిగా నిలిచిపోతుంది. సైన్యం, నేవీ, మరియు వాయుసేనలలో సేవలందిస్తున్న మహిళలు, కేవలం తమ పాత్రను నిర్వర్తించడమే కాకుండా, దేశ సమగ్రతను కాపాడడంలో, అత్యున్నత ధైర్యాన్ని ప్రదర్శించడంలో మరియు యువతకుస్ఫూర్తిగా నిలబడ డంలో అపూర్వ ఉదాహరణలు కల్పిస్తున్నారు. ఈ 11మంది మహిళలు చేసి న ప్రపంచ యాత్ర దేశంలో మహిళా శక్తి గురించి ఎంతో బలమైన సం దేశాన్ని ఇచ్చింది.మహిళలు దేశ రక్షణ రంగాలలో ఉన్నత స్థానాలలో పని చేయగలవని, ప్రాణాపాయ పరిస్థితుల్లోనూ చిత్తశుద్ధితో, స్థిరమైన నిర్ణయా లతో దేశానికి సేవలందించగలవని వీరి జీవితం స్పష్టంగా చూపించింది. భారతదేశం లాంటి వైవిధ్యభరితమైన దేశంలో మహిళలు సమానమైన అవకాశాలను పొందుతూ, దేశ అభివృద్ధికి ప్రతి రంగంలో తోడ్పడుతున్నారు. ప్రత్యేకించి ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్వంటి అత్యంత కఠిన రంగాలలో మహి ళలు తమ ప్రతిభను నిరూపిస్తూ, పురుషులతో సమానంగా ఎకొన్నిసార్లు ఇంకా మెరుగ్గా తమ సామర్థ్యాన్ని చూపుతున్నారు.భవిష్యత్తులో భారతదేశం మరింత బలమైన రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలంటే, మహిళలకు మరిన్ని అవకాశాలు కల్పించాలి. వారి శిక్షణ, ధైర్యం, అంకితభావం దేశ రక్షణను మరింత పటిష్టంగా మార్చుతుంది. దేశానికి సేవ చేయాలనుకునే యువతీ యువకులకు ఈ సాహసికుల కథలు ప్రేరణగా మారతాయి.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H.
NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# జయహో మురళినాయక్!

- దేశ భద్రత కోసం ప్రాణాలను అర్పించిన అమరుడు
- 'ఆపరేషన్ సిందూర్'లో పాల్గొని ప్రాణత్యాగం
- యువసైనికుడిగా, దేశభక్తుడిగా అందరికీ ఆదర్శం
- చిన్న నాటి నుంచి త్యాగం, శ్రమ, క్రమశిక్షణ తో విలువలతో కూడిన జీవన విధానం
- కష్టాలన్నింటినీ ఓర్పుతో తట్టుకుని అత్యుత్తమ శిక్షణ పొందిన తీరు ప్రశంసనీయం






తేజస్వి
హైదరాబాద్

భారత దేశ భద్రత కోసం తన ప్రాణాలను అర్పించిన వారిని మన దేశం ఎప్పటికీ మరిచిపోదు. అలాంటి వీరులు చేసిన త్యాగాల ద్వారానే మనం ఈ రోజు ఓ పక్క యుద్ధం జరుగుతున్నా ప్రశాంతంగా ఉండగలు గుతున్నాము. అలాంటి త్యాగమూర్తుల్లో తెలంగాణ మట్టికి చెందిన మురళినాయక్ కూడా ఒకరు. 'ఆపరేషన్ సిందూర్'లో పాల్గొన్న సమ యంలో ప్రాణత్యాగం చేసిన ఆయన కథ దేశం మొత్తాన్ని గర్వించేలా చేసింది. యువసైనికుడిగా, దేశభక్తుడిగా ఆయన జీవితం ఒక ఆదర్శం గా నిలుస్తోంది. ఆయన గురించి తెలుసుకోవడం, అర్థం చేసుకోవడం ద్వారా మనం దేశానికి సేవ చేయాలనే ఆత్మస్ఫూర్తిని పొందవచ్చు.

మురళినాయక్ జన్మించిన గ్రామం తెలంగాణ రాష్ట్రంలోని ఒక చిన్న పల్లె. చిన్న వయసులోనే తనలో దేశభక్తి ముద్రపడింది. చిన్ననాటి నుండే భారత సైన్యంలో చేరాలని కలలు కన్నాడు. గ్రామ పాఠశాలలో చదువు కుంటూనే స్వాతంత్ర్య సమర యోధుల గురించి వినడం, వారి కథలు చదవడం వల్ల దేశానికి సేవ చేయాలనే తపన పెరిగింది. తల్లిదండ్రులు రైతులు అయినా, కుమారుడి కలను గౌరవించారు. బాల్యంలోనే అతనిలో త్యాగం, శ్రమ, క్రమశిక్షణ వంటి విలువలు బలపడాయి.

తరువాత మురళినాయక్ సైన్యంలో చేరేందుకు ఎంతో కృషి చేశారు. ఫిజికల్ టెస్టులు, మెడికల్ టెస్టులు, రాతపరీక్షలన్నింటిలో అద్భుత ప్రతిభ కనబరిచాడు. ఇండియన్ ఆర్మీలో చేరిన తర్వాత ఆయన శిక్షణా కాలం అత్యంత కఠినమైనదిగా సాగింది. అయితే, ఆ కష్టాలన్నింటినీ ఓర్పుతో తట్టుకుని అత్యుత్తమ శిక్షణ పొందిన సైనికుడిగా ఎదిగాడు. ఆయుధ వినియోగం, యుద్ధ వ్యూహాలు, పరస్పర సహకారం వంటి అంశాల్లో మురళినాయక్ అసాధారణ నైపుణ్యాన్ని ప్రదర్శించాడు.

శిక్షణ అనంతరం పంజాబ్ సరిహద్దు ప్రాంతంలో తొలి పోస్టింగ్ను పొందిన మురళినాయక్ అక్కడే తన ధైర్యం, విధిపరమైన నిజాయితీతో పై అధికారుల దృష్టిలో పడ్డాడు. తరచూ పత్రికల్లో ఆయన విధి నిర్వహ ణ గురించి కథనాలు వచ్చేవి. యుద్ధ ఆపరేషన్ల సమయంలో ఎప్పుడు ముందు వరుసలో ఉండేవాడు. సహచర సైనికులకు స్ఫూర్తిదాయకుడిగా ఉండే మురళినాయక్, తన దూకుడు, సమయస్ఫూర్తితో అన్ని స్థాయిల వారిని ప్రభావితం చేశాడు.

'ఆపరేషన్ సిందూర్' సమయంలో మురళినాయక్ ఉన్న యూనిట్ కాశ్మీర్ లోయ ప్రాంతంలో అత్యంత ప్రమాదకరమైన ప్రాంతంలో మోహరించ బడి ఉంది. శత్రువులు పక్కాగా స్థావరాలు ఏర్పరచుకుని, పౌరులపై దాడులు చేస్తున్న పరిస్థితిలో, భారత సైన్యం ఈ ఆపరేషన్కు శ్రీకారం చుట్టింది. మురళినాయక్ పటిష్టంగా ముందంజ వేసి తన ధైర్యాన్ని ప్రదర్శించాడు. శత్రు స్థావరాన్ని ధ్వంసం చేసే సమయంలో ఆయన చూపిన ధైర్యం భారత సైన్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. శత్రువు విరుచుకుపడిన సమయంలో కూడా వెనక్కి తగ్గకుండా పోరాడి చివరికి తన ప్రాణాలను అర్పించాడు.

ఆపరేషన్ సిందూర్లో మొత్తం తొమ్మిది టార్గెట్లను భారత సైన్యం గుర్తించి, వ్యూహాత్మకంగా దాడులు చేపట్టింది. ప్రతి టార్గెట్ ఒక ప్రత్యేకతను కలిగి ఉండగా, మురళినాయక్ ఎక్కువగా కీలకమైన మూడు స్థావరాలపై దా డుల్లో పాల్గొన్నాడు. మొదటి టార్గెట్ ముజఫరాబాద్ ప్రాంతంలో ఉన్న ఒక శిక్షణా స్థావరం. ఈ స్థావరాన్ని ధ్వంసం చేయడం వల్ల పాకిస్థాన్ ఆధ్వర్యంలోని ఉగ్రవాదులు భారీ నష్టాన్ని ఎదుర్కొన్నారు. మురళినాయక్ తన స్నైపర్ నైపుణ్యంతో అక్కడ ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టాడు. రెండవ టార్గెట్ పోఫ్ ప్రాంతంలో ఉన్న కమ్యూనికేషన్ బేస్. ఇది పాకి స్తాన్ ఉగ్రవాదుల సంబంధాలను సమన్వయం చేసే కేంద్రంగా ఉండేది. మురళినాయక్ దళం ముందుగా వెళ్లి టవర్ను నాశనం చేశారు. శత్రువులు ఎదురుదాడి చేసినా, మురళినాయక్ ధైర్యంగా ఎదుర్కొని, తన సహచరులకు కవరింగ్ ఫైర్ ఇచ్చి వారి ప్రాణాలు కాపాడాడు. మూడవ స్థావరం శోపియన్ వద్ద ఉన్న ఆర్మ్ డిపో. ఇది అత్యంత భద్రత గల ప్రాంతం. ఆర్మ్ డిపోలో భారీ సంఖ్యలో ఆయుధాలు ఉండటం వల్ల ఇది కీలక లక్ష్యం. మురళినాయక్ తన దళంతో కలిసి దాడి చేసి భారీ పేలుడు కలిగించాడు. ఆ సమయంలో ఆయన తీవ్రంగా గాయపడ్డా, తను చివరి వరకు ఫైర్ ఇవ్వడం ఆపలేదు. అతడిని బయటకు తీసుకు వచ్చే ప్రయత్నంలో ఇతర సైనికులు కూడా గాయపడ్డారు. చివరకు అతని ప్రాణాలు పోయినప్పటికీ, ఆ స్థావరాన్ని పూర్తిగా ధ్వంసం చేయడం విజయంగా నిలిచింది.

ఆయన వీర మరణ వార్త దేశవ్యాప్తంగా తీవ్ర శోకాన్ని కలిగించింది. ఆయ న తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు గర్వంతోపాటు బాధను అను భవించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ శాఖ మంత్రి, తెలం గాణ ముఖ్యమంత్రి తదితరులు ఆయనకు నివాళులు అర్పించారు. ఆయన గ్రామంలో శ్రద్ధాంజలి సభలు జరిగాయి. ఆయన్ను స్మరించుకుం టూ పాఠశాలలు, కాలేజీలు, చౌరస్తాలలో పేర్లు పెట్టారు. గ్రామంలో ఆయన బొమ్మకు శిలాఫలకం ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం ఆయన జయంతిని జాతీయ స్థాయిలో జరుపుకొబోతున్నామన్న ప్రకటన కూడా వెలువడింది.

మురళినాయక్ వ్యక్తిగత జీవితం ఎంతో సాధారణమైనదైనా, విలువలతో నిండినది. ఆయన వినయం, క్రమశిక్షణ, కుటుంబానికి ఇచ్చిన ప్రాధాన్యత – ఇవన్నీ ఆయన్ని ఒక ఆదర్శ సైనికుడిగా నిలబెట్టాయి. సెలవుల సమయంలో గ్రామంలో ఉండే సమయంలో ఆయన పిల్లలతో దేశభక్తి పాటలు పాడడం, యువతకు సైన్యంలో చేరేందుకు స్ఫూర్తినివ్వడం వంటి పనులు చేసేవాడు. ఆయన్ను చూసి గ్రామంలో ఉన్న యువకులు పలువురు సైన్యంలో చేరాలని ప్రయత్నించారు.

ఆయన కుటుంబం ఈ విషాదాన్ని ఎంతో గర్వంతో స్వీకరించింది. మురళినాయక్ గారి తల్లి మాట్లాడుతూ, "నా కుమారుడు భారతమాత కోసం ప్రాణం ఇచ్చాడు. కన్నబిడ్డను కోల్పోయినా దేశం గర్వపడే పని చేశాడు" అని చెప్పడం, ప్రతి ఒక్క భారతీయుడిని కదిలించింది. ఆయన తండ్రి, ఒక మాన్యువల్ కార్మికుడిగా జీవనాన్ని కొనసాగించినప్పటికీ, తన కుమారుడు దేశరక్షణ కోసం ఆ స్థాయికి ఎదిగినందుకు గర్వం వ్యక్తం చేశారు. కుటుంబానికి ప్రభుత్వం రూ. 50 లక్షల సహాయం, మృతునికి శౌర్య చక్ర అవార్డు, మరియు కుటుంబ సభ్యుల కోసం ప్రభుత్వ ఉద్యోగ హామీ అందించింది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మురళినాయక్ నివాస గ్రామంలో ఆయన పేరుతో ఒక ప్రాథమిక పాఠశాల ఏర్పాటుకు ఆదేశాలు ఇచ్చింది. ఆయన్ను స్మరించుకుంటూ ప్రతి ఏడాది జూలై 26న గ్రామంలో "మురళినాయక్ అమరవీరుల ఉత్సవం" జరుపుతున్నారు. ప్రతి గ్రామ–స్తుడు ఆ రోజున తెల్ల దుస్తులు ధరించి, దేశభక్తి గీతాల మధ్య మౌనంగా నివాళులు అర్పించటం ఒక సంప్రదాయంగా మారింది.

మురళినాయక్ గారి త్యాగం న్యూస్ చానెళ్లలో, డాక్యుమెంటరీల్లో విస్తృతంగా ప్రసారం అయ్యింది. "ది బ్రేవ్ సన్ ఆఫ్ తెలంగాణ" అనే డాక్యుమెంటరీ దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందింది. ఆ డాక్యుమెంటరీలో ఆయన బాల్యం, సైనిక జీవితం, ఆపరేషన్ సిందూర్లో చేసిన పోరాటం, కుటుంబ సభ్యుల భావోద్వేగాలు అన్నీ చక్కగా ప్రదర్శించబడ్డాయి. ఈ డాక్యుమెంటరీ స్కూళ్ళు, కళాశాలల్లో ప్రదర్శించబడుతుంది.

ఈరోజు భారత దేశం మురళినాయక్ వంటి వీరుల కారణంగానే శాంతిగా ఉంది. ఆయన త్యాగానికి భారత దేశంలోని 146 కోట్ల జనాభా నివాళి అర్పిస్తుంది. దేశం మొత్తం ఆయనకు నివాళులు అర్పిస్తూ, ఆయన త్యాగాన్ని గుర్తిస్తూ, వచ్చే తరం తరాలకు ఆయన కథను వినిపించాల్సిన బాధ్యత మన అందరిది. మురళినాయక్ తన జీవితాన్ని దేశానికి అంకితం చేసి, అమరుడయ్యారు. ఆయన జీవితం, మరణం భారత దేశ యువతకు మార్గదర్శకంగా నిలుస్తుంది. ఇటువంటి వీరుల త్యాగ చరిత్ర ఎప్పటికి నిలిచిపోతుంది.

# యుద్ధం.. ప్రపంచానికి భారమే!

- ఇప్పటికే విశ్వం పలు యుద్ధాలతో సతమతం
- ప్రపంచ వాణిజ్యంపైనా తీవ్ర ప్రభావం
- పాక్-భారత్ యుద్ధం ఆరంభమైతే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అస్థిరత ఖాయం
- ఎరువుల ధరలు సైతం 30% పెరిగి వ్యవసాయ ఖర్చులు మరింత భారం
- నిరుపేదలు, సామాన్య, మధ్య తరగతి ప్రజల బతుకు భారం




-ఫిరోజ్ ఖాన్,
9640466464

'యుద్ధాన్ని ప్రపంచం భరించలేదు' భారత్– పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ డిప్యూటీ ప్రతినిధి ఫర్హాన్ హక్ ప్రకటన ఇది. ఆయన ప్రకటన వెనక ఎంతో అంతరార్థం దాగి ఉంది. ఇప్పటికే గాజా–ఇజ్రాయెల్, ఉక్రెయిన్–రష్యా మధ్య నెలలు, సంవత్సరాలుగా యుద్ధ పరిస్థితులు కొనసాగుతున్నాయి. తీవ్ర ఆస్తి, ప్రాణనష్టం సంభవిస్తున్నది. ఈ నేపథ్యంలో ప్రపంచ వాణిజ్యంపైనా తీవ్ర ప్రభావం పడింది. అనేక వస్తువుల ధరలు తీవ్రంగా పెరిగాయి. ఇది నిరుపేదలు, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు భారంగా మారాయి. లక్షలాది కుటుంబాల ఆర్థిక పరిస్థితులు తలకిందులయ్యాయి. ఈ నేపథ్యంలో భారత్–పాకిస్తాన్ యుద్ధం మొదలైతే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కూడా అస్థిరత ఎదుర్కొనే ప్రమాదముంది. ప్రపంచ అనేక దేశాల ప్రజలపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ నేపథ్యంలోనే అనేక దేశాల అధినేతలు యుద్ధ పరిస్థితులపై తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

**ప్రపంచ దేశాల్లో ఆందోళన :** రష్యా–ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభ మైనప్పుడు ప్రపంచవ్యాప్తంగా అనేక అంశాలపై ప్రభావం పడింది. రెండు దేశాల్లో ఉత్పత్తి అయ్యే వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయి. యుద్ధం వల్ల గ్లోబల్ ద్రవ్యోల్బణం 2–3% పెరిగింది. రష్యా, ఉక్రెయిన్ గోధుమల సరఫరాలో 25 శాతం వాటాను కలిగి ఉన్నాయి. అయితే యుద్ధం వల్ల 40–50 శాతం ధరలు పెరిగి ఆఫ్రికాలోని కొన్ని దేశాల్లో ఆహార సంక్షోభం సైతం ఏర్పడింది. పామాయిల్ ధరలు 40–50% పెరిగాయి, ఎరువుల ధరలు సైతం 30% పెరిగి వ్యవసాయ ఖర్చులు భారమయ్యాయి. అయితే ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవడంతో కొన్ని నెలల తర్వాత పరిస్థితి అదుపులోకి వచ్చింది. కానీ అప్పటికే ప్రజలపై తీవ్ర ప్రభావం పడింది. ఇండియా–పాకిస్తాన్ యుద్ధం కొన్ని వారాలపాటు కొనసాగినా దాని ప్రభావం వివిధ అంశాలపై పడుతుందని ప్రపంచదేశాలు ఆందోళన చెందుతున్నాయి.

**ఎగుమతులు, దిగుమతులపై..** భారతదేశం ప్రస్తుతం 4.27 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. ఇండియా ఐటీ, ఫార్మా, వ్యవసాయం, టెక్స్ టైల్స్, ఆటోమొబైల్ రంగాల్లో ప్రధాన ఎగుమతిదారు. ప్రపంచంలో 40 శాతం బియ్యం సరఫరాలో ఇండియా ప్రపంచంలోనే అతిపెద్ద ఎగుమతి దారు. 10 శాతం సరఫరాతో పాకిస్తాన్ నాలుగో స్థానంలో ఉంది. అయితే ఒక వేళ యుద్ధం వల్ల ఓడరేవులు, రవాణా మార్గాలకు అంతరాయం కలిగితే మలేషియా, సింగపూర్, సౌదీ అరేబియా, యూఏఈ, బంగ్లాదేశ్, ఇండోనేషియా తోపాటు మరికొన్ని దేశాల్లో 20 నుంచి 30 శాతం బియ్యం ధరలు పెరగవచ్చు. ఆహార ద్రవ్యోల్బణం 5–10% పెరగవచ్చు. ఆసియాలోని దేశాల్లో చమురు ధరల్లో కూడా అస్థిరత ఉండవచ్చు. ఉల్లిపాయలు, ఔషధాల సరఫరా, టెక్స్ టైల్స్, ఐటీ సేవలపైనా ప్రభావం పడుతుంది. ఇండియా నుండి జెనెరిక్ ఔషధాలు దిగుమతి చేసుకునే నైజీరియా, కెన్యా, దక్షిణాఫ్రికా వంటి ఆఫ్రికా దేశాల్లో ఔషధ ధరలు 20–30% పెరగడం వల్ల ఆరోగ్య సంక్షోభాన్ని ఎదుర్కొనే ప్రమాదముంది. బియ్యం కొరత ఆహార సంక్షోభాన్ని తీవ్రతరం చేస్తుంది. ఇండియా నుంచి ఐటీ సేవలు, టెక్స్ టైల్స్, ఫార్మా ఎగుమతులు ఆగిపోతే అమెరికా, యూరప్ దేశాల్లో సాఫ్ట్ వేర్ డెవలప్మెంట్ ఖర్చులు, దుస్తులు, ఔషధ ధరలు 5–15% పెరగవచ్చు. చైనా ఇండియా నుండి రసాయనాలు, ఫార్మా మూలవస్తువులను దిగుమతి చేసుకుంటుంది. యుద్ధం వల్ల ఈ సరఫరా ఆగిపోతే చైనా ఔషధ ఉత్పత్తి ఖర్చులు పెరగవచ్చు.

**స్టాక్ మార్కెట్లపైనా తీవ్ర ప్రభావం :** భారత్ పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు పూర్తిస్థాయి యుద్ధంగా మారితే వివిధ దేశాల్లో స్టాక్ మార్కెట్లపైన తీవ్ర ప్రభావం పడి మదుపరుల సంపద ఆవిరి అయ్యే ప్రమాదమున్నది. పహెల్గాం దాడి తర్వాత జరిగిన పరిణామాలతో పాకి స్తాన్ కు చెందిన కరాజీ స్టాక్ ఎక్స్ చేంజ్ 13 శాతానికి పైగా పడిపో యింది. ఆ దేశంలో కొన్ని రోజుల్లోనే 80 వేల కోట్లకుపైగా నష్టం వాటిల్లింది. భారత స్టాక్ మార్కెట్లు స్థిరంగానే ఉన్నా.. శుక్రవారం నిఫ్టి 250 పాయింట్లకు పైగా, సెన్సెక్ 800 పాయింట్లకు పైగా నష్టపోయాయి. అయితే ప్రస్తుతం భారత్ దగ్గర ఆర్థిక బలం ఎక్కువ. ఈ క్షీణత తాత్కాలికమేనని గతంలో ఎన్నో ఉదాహరణలు రుజువు చేశాయి. చైనా–పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్ లో చైనా ఇప్పటికే భారీ పెట్టుబడులు పెట్టింది. యుద్ధం జరిగితే, ఈ పెట్టుబడులపై రిస్క్ పెరుగుతుంది, ఇది చైనా స్టాక్ మార్కెట్లో స్వల్పకాలిక అస్థిరతను కలిగించే అవకాశముంది. ఐటీ, ఫార్మా రంగాల్లో అమెరికాకు భారత్ కీలక సరఫరాదారు. యుద్ధం వల్ల ఈ సరఫరాలకు ఆటంకం ఏర్పడితే, అమెరికన్ టెక్, హెల్త్ కేర్ స్టాక్లపై స్వల్ప ప్రభావం పడవచ్చు. యూరప్ లోనూ దీని ప్రభావం ఉండొచ్చు. బంగ్లాదేశ్ టెక్స్ టైల్ ఎగుమతులు ఇండియాపై ఆధారపడతాయి. వాణిజ్యానికి అంతరాయం ఏర్పడితే ఆ దేశ టెక్స్ టైల్ స్టాక్లు దెబ్బ తినొచ్చు.

**పాకిస్తాన్ అత్యుత్సాహంతో..** పహెల్గాం దాడి తర్వాత ఆపరేషన్ సిందూర్ పేరుతో భారతదేశం సర్జికల్ స్ట్రైక్ చేపట్టింది. ఉగ్రవాద కేంద్రాలను టార్గెట్ గా చేసుకొని దాడి చేసింది. సంయమనం పాటించాల్సిన పాకిస్తా న్ అత్యుత్సాహం చూపింది. రెచ్చగొట్టేలా ఇండియాలోని పలు చోట్ల డ్రోన్లతో దాడులు చేయడానికి ప్రయత్నించడంతో మళ్లీ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఇప్పటికే పాకిస్తాన్ ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయి ఉ న్నది. కేవలం 348 బిలియన్ డాలర్లతో అత్యంత బలహీనంగా ఉంది. 130 బిలియన్ డాలర్ల రుణంలో కూరుకుపోయి ఉంది. ఫారెక్స్ రిజర్వు నిల్వలు సైతం అతి తక్కువగా ఉన్నాయి. ఐఎంఎఫ్ బెయిలౌట్లపై ఆధార పడుతున్నది. భారత్ తీసుకున్న చర్యలకు ప్రతిగా ఇండియా నుంచి దిగుమతులను నిషేధించింది. ఇది ఆ దేశ వైద్యరంగంపై తీవ్ర ప్రభా వాన్ని చూపింది. ప్రస్తుతం అక్కడ అత్యవసర మందులు దొరకని పరిస్థితి నెలకొన్నది. యుద్ధ భయాల నేపథ్యంలో పాకిస్తాన్ ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లే ప్రయత్నాలు చేస్తున్నారు. యుద్ధం వస్తే ఆ దేశ పరిస్థితి మరింత దిగజారుతుంది. పాకిస్తాన్ రూపాయి మరింత పడిపోతుంది. నీటి కొరతతోపాటు గోధుమలు, బియ్యం, కూరగాయల ధరలు పెరుగుతాయి. పెట్రోల్, డీజిల్, గ్యాస్, విద్యుత్ ధరలు ఆకాశాన్నంటు తాయి. ఇప్పటికే చాలా ఎక్కువగా ఉన్న ధరలను భరించడం అక్కడి ప్రజలకు కష్టతరంగా మారింది. కొన్ని నివేదికల ప్రకారం ఆ దేశం వద్ద సైనిక వనరులు కూడా కొన్ని రోజులకు సరిపడా మాత్రమే ఉన్నాయి. అంతేకాకుండా ప్రపంచదేశాలు సైతం పాకిస్తాన్ ను దోషిగానే చూస్తున్నాయి. అక్కడి ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఐఎంఎఫ్ సహాయం, అంతర్జాతీయ సహకారం మరింత సంక్లిష్టంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో పాకిస్తాన్ అక్కడి దేశ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉ ంచుకొని మౌనంగా ఉండడమే మంచిది. అత్యుత్సాహానికి వెళ్లి భారత్ ను రెచ్చగొడితే ఆ దేశం తీవ్ర నష్టం ఎదుర్కోక తప్పదు. ఈ విషయం అక్కడి ప్రభుత్వానికి, ఆర్మీకీ తెలుసు. అయినా అలాగే వ్యవహరిస్తున్నారంటే ఆ దేశ పాలకులకు అక్కడి ప్రజల పట్ల ఏ మాత్రం చింత, పట్టింపు లేదని అర్థమవుతున్నది.

# సిగ్గు, ఎగ్గు, బుద్ధి లేని పాక్ ప్రధాని

పాక్ ప్రధాని షేహాబాజ్ షరీఫ్ ఏం మాట్లాడుతున్నారో అయనకే తెలియాలి. భారత్ చేసిన దాడులకు క్రుంగి దానికి ప్రతీకారం తీర్చుకుంటామని చెప్పడం అతని నియంత విధానాన్ని తేట పరుస్తోంది. భారత్ తప్పు చేసింది అని పాక్ ప్రధాని మాట్లాడటం నీచాతి నీచం.ఉగ్రదాడుల్లో ప్రత్యక్షంగా పాక్ హస్తం ఉండటం, భారత్ ప్రతీకార చర్యలు తీసుకుని పాక్ ను కోలుకోలేని దెబ్బ తీసింది. అయినా పాక్ ప్రధానికి బుద్ధి రాలేదు. పైగా క్షిపణి దాడులకు వెరవం అని మేకపోతు గాంబీర్యం ప్రదర్శిస్తున్నాడు. మేము భారత్ తో పోరాడుతాం అని చెప్పడం, మా సా ర్వభౌమాధికారం ను కాపాడు కుంటామని, పోరాటం మాకు తెలుసని చెప్పడం ఆయన అజ్ఞానానికి నిదర్శనం. ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత్ సైనికులు పాక్ పౌరులకు నష్టం కలుగకుండా ఉగ్ర స్టావరాలు కూల్చి వేయడం అందరిని సంతోష పరచింది. మా టార్గెట్ ఉగ్రవాదులే కాని పాక్ పౌరులు కాదు అని భారత్ ప్రకటించడం పలువురి ప్రశంసలు అందుకుంది. పాక్ రక్షణ మంత్రి ఖవాజా అసిఫ్ మాట్లాడుతూ భారత్ తన ఆపరేషన్ ను నిలిపితే చర్చలకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కనీసం పాక్ రక్షణ మంత్రికి ఉన్న జ్ఞానం కూడ షరీఫ్ కు లేకపోవడం గమనార్హం. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ చేపట్టిన ఈ కార్యక్రమమునకు అనేక భారత పౌరులు స్పందించారు. పాక్ ను నలిపేయాల్సిందే అని ముక్త కంఠం తో నిన 0దించారు. ఆ స్ఫూర్తితోనే భారత్ రెట్టించ్చిన ఉత్సహం తో పాక్ లోని ఉగ్ర స్టావరాలను పసి గట్టి నిముషాల వ్యవధిలోనే వాటిని నేల మట్టం చేసింది. ఈ దాడిలో జై షే మహమ్మద్ చీఫ్ మౌలానా మసూద్ అజర్ కు కోలుకోలేని దెబ్బ. అతని కుటుంబం లో దాదాపు 14 మంది మరణించడం తో అతనికి పిచ్చి పట్టినట్లు అయింది. అనవసరంగా భారత్ పర్యాటకులను పొట్టన బెట్టుకున్నానని మదన పడి ఉండొచ్చు.పర్యాటకులలోని మహిళలను వారి భర్తల ముందే చంపటం హేయం. కుటుంబం లోని తన వారిని కోల్పోయిన అతనిలో ఏ మాత్రం కనికరం కనపడలేదు. నేను కూడా చనిపోయి ఉంటే మేలు అనే అతను అన్నాడు. అంటే భారత్ తనను వదలదు అని అతను తెలుసుకున్నట్లు ఉన్నాడు. భారత్ లో మసూద్ అజర్ 2001 లో భారత పార్లమెంట్ పై దాడి, 2006లో ముంబై దాడులు, 2016 లో పఠాన్ కోట్ దాడులు మరియు 2019 లో పు ల్వామా దాడులు లలో ప్రధాన సూత్ర దారి. అతనిని ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి కూడా అంతర్జాతీయ ఉగ్రవాది గా ప్రకటించింది. అతని ఆగడాలను పాక్ వెనకేసుకుని రావటం పెద్ద తప్పు. ఉగ్ర వాద చర్యలు అతనికి వెన్నతో పెట్టిన విద్య. భారత్ పలు మార్లు పాక్ లో అతను ఉన్నాడు అని చెప్పినా పాక్ ప్రభుత్వం పట్టించుకోలేదు. అందుకే భారత్, పాక్ లోని అతని కుటుంబ సభ్యులపై దాడి చేసి హతం చేసింది. పాక్ లోనే అతను ఉన్నాడు అనే దానికి నిదర్శనం తన కుటుంబ సభ్యులు కోల్పోయినప్పుడు అతను అన్న మాటలే. అంటే అతను పాక్ లోనే తల దాచుకున్నాడు అని తేట తెల్ల మవుతోంది. ఉ గ్ర చర్యలతో నష్టపోయిన ఇజ్రాయెల్, పూర్తిగా భారత్ పక్షనా నిలబడింది. ఎందుకంటే హమాస్ ఒక ఉగ్ర సంస్థ. హమాస్ దాడిలో ఇజ్రాయెల్ ఎంతో నష్టపోయింది. ఇప్పటికీ హమాస్, ఇజ్రాయెల్ యుద్ధం జరుగుతూనే ఉంది. హమాస్ ను పూర్తిగా నిర్మూలనే మా లక్ష్యం అని ఇజ్రాయెల్ ప్రకటించింది. ఉగ్ర దాడులు చూసి ఇజ్రాయెల్, భారత్ కు మద్దతు ఇచ్చింది. మిగతా దేశాలు సంయమనం పాటించాలి అని కోరుతున్న ఇజ్రాయెల్ మాత్రం భారత్ వెన్నంటి ఉంది. మేము ఉగ్ర వాద దాడులు సహించం అని ఇజ్రాయెల్ ప్రధాని నేత న్యాహు చెప్పడం గమనార్హం. సంయమనం పాటించడానికి ఒక హద్దు ఉ ంటుంది. కాని పహాల్గం దాడి మాత్రం ఎవ్వరూ సహించిలేనిది. పాక్ పై దాడి చేయాలి, దానిని నిర్వీర్యం చేయాలి, కోలుకోలేని దెబ్బ తీయాలి. భారత్ అంటే ఏమిటో పాక్ కు తగిన శాస్తి చేయాలి అని భారత పౌరులు, వివిధ రాజకీయ పక్షాలు సామాన్య పౌరులు పూర్తిగా భారత్ కు మద్దతు ఇవ్వడం తో ఆపరేషన్ సింధూర్ భారత ప్రభుత్వం ప్రకటించి, పాక్ ను అతలా కుతలం చేసింది. జరిగిన దానికి క్షమాపణ చెప్పక పాక్ ప్రధాని ప్రతీ కారం తీర్చుకుంటామని చెప్పడం అతని అవివేకం. భారత్ దాడిలో పాక్ పౌరులు చనిపోలేదు. కాని పాక్ విచక్షణ కోల్పోయి కాశ్మీర్ సరిహద్దు గ్రామాలలో ఫిరంగి గుళ్ళు కురిపించి భారత్ పౌరులపై దాడి చేసింది. ఈ దాడిలో 14 మంది మృతి చెందడం, పలువురికి గాయాలు కావటం తో ఐక్యరాజ్య సమితి అక్షేపించింది. భారత్ ఉగ్ర శిబిరా ల పై దాడి చెస్తే, బుద్ధి, జ్ఞానం లోపించిన పాక్ భారత పౌరుల మీద దాడి చేయడం ఆదేశ స్థాయి ని తెలుపుతోంది. భారత్ ప్రశంసలు అందుకుంటే, పాక్ అపప్రద మూటగట్టుకుంది. కనీసం పాక్ పాలకులకు కూడా ఇంగితజ్ఞానం లోపించడం వారి నియంత చర్యలకు అద్దం పడుతోంది.

– కనుమ ఎల్లారెడ్డి,93915 23027.

# బిజినెస్

## కోల్కతాలో టాటా మోటార్స్ వాహన స్క్రాపింగ్ కేంద్రం

కోల్కతా : భారతదేశ అతిపెద్ద వాణిజ్య వాహన తయారీదారు టాటా మోటార్స్ ఈరోజు కోల్కతాలో తమ రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాపింగ్ కేంద్రాన్ని ప్రారంభించింది. ఇది దేశవ్యాప్తంగా కంపెనీ ఎనిమిదవ ఆర్వీఎస్ఎఫ్ ప్రారంభాన్ని సూచిస్తుం ది. – రీసైకిల్ విత్ రెస్పెక్ట్' అని పేరు పెట్టబడిన ఈ అత్యాధునిక కేంద్రం ఏటా 21,000 వరకు కాలం చెల్లింన వాహనా లను సుస్థిరంగా మరియు సురక్షితంగా తొలగించేలా రూపొందించబడింది. ఆర్వీఎస్ఎఫ్ను టాటా మోటార్స్ భాగస్వామి సెల్లాడేల్ సినర్జీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహిస్తుంది. అన్ని బ్రాండ్ల ద్విచక్ర, త్రిచక్ర వాహనాలతో పాటు ప్యాసింజర్, వాణిజ్య వాహనాల స్క్రాపింగ్ను నిర్వహించడానికి సన్నద్ధమైంది.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ రవాణా మంత్రి స్నేహాశిష్ చక్రవర్తి, కోల్కతా మేయర్ ఫిర్హాద్ హకీ మ్, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ పట్టణాభివృద్ధి, మున్సిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ ఫిర్హాద్ హకీమ్ వర్చువల్గా పాల్గొన్నారు, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ రవాణా శాఖ కార్యదర్శి డాక్టర్ సౌమిత్ర మోహన్, టాటా మోటార్స్ కమర్షియల్ వెహికిల్స్ – ట్రక్స్ వైస్ ప్రెసిడెంట్ %ఒ% బిజినెస్ హెడ్ శ్రీ రాజేష్ కౌల్, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం, టాటా మోటార్స్ నుండి ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. కంపెనీ ఇప్పుడు జైపుర్, భువనేశ్వర్, సూరత్, చండీగఢ్, ఢిల్లీ ఎన్సీఆర్, పుణె, గువాహటిలలో రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాపేజ్ కేంద్రాలను నిర్వహిస్తోంది. కోల్ కతా కేంద్రం తూర్పు భారతదేశంలో మూడవ %=వ.ఔఆ.=వ%. ఇది ఈ ప్రాంతంలోని వినియోగదారులకు మెరుగైన ప్రాప్యతను అందిస్తుంది.



## అక్రిడిటేషను పొందిన కెఎల్ఈఎఫ్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ



ప్రగతిశీల విద్యా దృక్పథం మరియు పరిశ్రమ-సమలేఖన విద్యపై ప్రాధాన్యతకు ప్రసిద్ధి చెందిన కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ( కెఎల్ఈఎఫ్) డీమ్డ్ టు బి యూనివర్సిటీ, గ్లోబల్ స్కిల్ డెవలప్మెంట్ కౌన్సిల్ (జిఎస్డిసి) నుండి అక్రిడిటేషన్ను పొందడం ద్వారా ప్రతిష్ఠాత్మకమైన రీతిలో ప్రపంచ మైలురాయిని సాధించింది. యుఎస్ఏ , స్విట్జర్లాండ్ మరియు సింగపూర్లలో ప్రధాన కార్యాలయం కలిగిన జిఎస్డిసి, ప్రపంచవ్యాప్తంగా గౌరవనీయమైన సర్టిఫికేషన్ మరియు అక్రిడిటేషన్ అథారిటీ గా గుర్తింపు పొందింది, ఇది నైపుణ్య శ్రేష్ఠతను పెంపొందించడానికి మరియు భవిష్యత్ శ్రామిక శక్తి డిమాండ్లకు అభ్యాసకులను సిద్ధం చేయడానికి అంకితం చేయబడింది. ద్వంద్వ గుర్తింపులో భాగంగా, కెఎల్ఈఎఫ్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ అధికారికంగా జిఎస్డిసి యొక్క అధీకృత విద్యా భాగస్వామి (ఏఏపి)గా కూడా నియమించబడింది. ఈ ప్రతిష్టాత్మక భాగస్వామ్యం విశ్వవిద్యాలయం విస్తృత శ్రేణిలో అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలలో అంతర్జాతీయంగా ధృవీకరించబడిన నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను అందించడానికి అనుమతిస్తుంది, దాని విద్యార్థులు మరియు అధ్యాపకులు ప్రపంచ వేదికపై పోటీ పడటానికి మరింత శక్తినిస్తుంది.

ఈ మైలురాయి పట్ల సంతోషాన్ని వ్యక్తం చేసిన కెఎల్ఈఎఫ్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ కోనేరు లక్ష్మణ్ హవిష్ మాట్లాడుతూ "ఉన్నత విద్యను ప్రపంచ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా మార్చాలనే మా దీర్ఘకాల దృక్పథాన్ని ఈ అంతర్జాతీయ గుర్తింపు ప్రతిబింబిస్తుంది. విద్యా సిద్ధాంతానికి మించి వాస్తవ ప్రపంచ వినియోగాల్లోకి విస్తరించే ప్రపంచ స్థాయి నైపుణ్యాలతో విద్యార్థులను సన్నద్ధం చేయాలనే మా సంకల్పాన్ని ఇది బలపరుస్తుంది" అని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ %ఒ% మెషిన్ లెర్నింగ్, బ్లాక్చెయిన్, డెవ్ఆప్స్ %ఒ% డెవ్సెకాప్స్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సైన్స్, ఎజైల్ %ఒ% స్క్రమ్, ఐఎస్ఓ స్టాండర్డ్స్, లెర్నింగ్ %ఒ% డెవలప్మెంట్ (ఎల్%ఒ%డి), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి) మరియు సైబర్ సెక్యూరిటీ వంటి అత్యున్నత డిమాండ్ ఉన్న డొమైన్లలో సర్టిఫికేషన్లను గ్లోబల్ స్కిల్ డెవలప్మెంట్ కౌన్సిల్ అందిస్తుంది. ఈ ప్రోగ్రామ్లను ప్రముఖ ప్రపంచ నిపుణులు అభివృద్ధి చేస్తారు మరియు హార్వర్డ్, యేల్, ఎంఐటి, స్టాన్ఫోర్డ్ మరియు వార్టన్ స్కూల్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల నుండి విద్యా అనుబంధ సంస్థలచే ఆమోదించబడ్డాయి. ఈ భాగస్వామ్యం గురించి కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ స్కిల్ డెవలప్మెంట్ డీన్ డాక్టర్ ఎ. శ్రీనాథ్ మాట్లాడుతూ , "ఇది కేవలం గుర్తింపు మాత్రమే కాదు. ఇది ఒక వ్యూహాత్మక ముందడుగు. జిఎస్డిసి యొక్క ప్రపంచవ్యాప్తంగా చెల్లుబాటు అయ్యే సర్టిఫికేషన్లతో, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మా విద్యార్థులు మరియు అధ్యాపకులకు అత్యాధునిక శిక్షణను అందించడానికి మేము ఇప్పుడు మెరుగైన స్థితిలో ఉన్నాము, రేపటి శ్రామిక శక్తిలో వారు ప్రపంచవ్యాప్తంగా సమర్థులైన నిపుణులుగా మారడానికి వీలు కల్పిస్తుంది" అని అన్నారు.

## 10,000ం పిల్లలను శక్తివంతం చేసిన గ్లూకాన్ డి 'ఎనర్జీ కా గోలా'




హైదరాబాద్ : హైదరాబాద్ అధిక తేమ, భారీ వర్షాలు, వేడిగాలుల మధ్య ఊగిసలాడుతున్న తరుణంలో, భారతదేశ అత్యంత విశ్వసనీయమైన గ్లూకోజ్ ఆధారిత ఎనర్జీ డ్రింక్ అయిన గ్లూకాన్-డి, లక్నో, హైదరాబాద్, కోల్కతా, ముంబైలలో 10,000 మందికి పైగా పిల్లలకు అలసటను ఎదుర్కోవడానికి మరియు చురుకైన దినచర్యలు, వేగంగా హెచ్చుతగ్గులతో మారుతున్న వాతావరణం మధ్య రోగనిరోధక శక్తిని పెంచడానికి 'ఎనర్జీ కా గోలా' కార్యక్రమాన్ని ప్రారంభించింది.

ఈ కార్యక్రమం సంప్రదాయ భారతీయ గోలాను ఒక ఉద్దేశపూర్వక ఇంటర్వెన్షన్గా చేస్తుంది. నారింజ, మామిడి, నింబు పానీ వంటి ప్రసిద్ధ రుచులలో గ్లూకాన్-డితో నింపబడిన 700 కిలోలకు పైగా చిల్డ్ గోలాలను 100 కి పైగా ఆట స్థలాలు మరియు స్టేడియంలలో అందిస్తున్నారు, ఇది ఆటలలో నిమగ్నమైన పిల్లలలో శక్తిని నింపడంలో సహాయపడుతుంది.

వేసవిలో పిల్లల సంరక్షణలో ఉన్న లోపాన్ని పూడ్చడమే ఎనర్జీ కా గోలా లక్ష్యం. వేడి మరియు తేమతో కూడిన పరిస్థితులలో శారీరక శ్రమ గ్లూకోజ్ వేగంగా కోల్పోవడానికి దారితీస్తుంది. నీళ్లు తాగడం అనేది హైడ్రేషన్కు మద్దతు ఇచ్చినప్పటికీ, ముఖ్యంగా యువ, చురుకైన వ్యక్తులలో శక్తి స్థాయిలను పూర్తిగా పున రుద్ధరించడానికి ఇది సరిపోకపోవచ్చు. గ్లూకోజ్, విటమిన్ సితో నిండిన గ్లూకాన్ డి రక్తప్రవాహంలోకి వేగంగా శోషించబడుతుంది, ఇది తక్షణ శక్తిని అందిస్తుంది. రోగనిరోధక శక్తికి ప్రభావవంతమైన వనరుగా మారు తుంది. వేడి మరియు తేమతో కూడిన తడి పరిస్థితులలో దీని పాత్ర మరింత ముఖ్యమైనది. ఇలాంటి చోట చెమట మరియు శక్తి నష్టం కొనసాగుతాయి మరియు పిల్లలలో ఇన్ఫెక్షన్ల ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

హైదరాబాద్లో, ఈ క్యాంపెయిన్ ప్రస్తుతం ఇందిరా పార్క్ స్టేడియం, చింతల్ బస్తీ ప్లే గ్రౌండ్, తిరుమలగేరి ఫుట్బాల్ గ్రౌండ్, భువన విజయం గ్రౌండ్స్ మైదానాలు వంటి కీలకమైన ప్రదేశాలలో చురుగ్గా జరుగుతోంది. ఈ క్యాంపెయిన్ జరిగే ఇతర నగరాల్లో కూడా ఇలాంటి కార్యకలాపాలు జరుగుతున్నాయి.

"వేసవి వాతావరణం తీవ్ర పరిస్థితుల మధ్య మారుతున్నందున, పిల్లల శ్రేయస్సు పట్ల మన విధానం కూడా అంతే వేగంగా మారాలి" అని జైడస్ వెల్నెస్ సిఇఒ తరుణ్ అరోరా అన్నారు. దశాబ్దాలుగా ఇంటింటికి విశ్వసనీయమైన పేరుగా ఉన్న గ్లూకాన్-డి, అవసరమైనప్పుడు తక్షణ శక్తి, రోగనిరోధక శక్తిని అందిస్తూనే ఉంది. ఎనర్జీ కా గోలాతో, మేము సైన్స్తో నోస్టాల్జియాను మిళితం చేసి సకాలంలో అందుబాటులో ఉండే ఉత్పత్తిని అందిస్తున్నాం. ఇది వారసత్వంగా పాతుకుపోయినప్పటికీ నేటి వేసవి సవాళ్ల కోసం తిరిగి ప్రత్యేకంగా రూపొం దించబడింది. ఇది భారతదేశ పిల్లల శక్తి మరియు స్థితిస్థాపకతకు ఇంధనం నింపడానికి మాకు గల శాశ్వత నిబద్ధతకు ప్రతిబింబం" అని అన్నారు.

తక్షణ శక్తి ప్రాముఖ్యతను చాటిచెప్పడానికి, ప్రజల్లో ఈ క్యాంపెయిన్ పరిధిని విస్తరించడానికి %ష్ట్రవటశీశీసఆవ తీఆసవతీబిష్ట్రఎసవతీఝఝ్ఝస, ఎతీంబిమఝ్తీఆ, టశీశీస ఝఎష్ట్రఝఝఝ% వంటి స్థానిక ఇన్ఫ్లుయెన్సర్లు కూడా ఈ ప్రయ త్నంలో చేరారు.

## విజన్ ఐఏఎస్ సెమినార్లో స్ఫూర్తినిచ్చిన యుపిఎస్ సి టాపర్ ఎన్ చేతన రెడ్డి

హైదరాబాద్ : విజన్ ఐఏఎస్ హైదరాబాద్ మే 9, 2025న ఒక స్ఫూర్తిదాయకమైన సెమినార్ను నిర్వహించింది, విజయవంతమైన యుపిఎస్సి ఆశావహులను వారి ప్రయాణాలు మరియు వ్యూహాలను పంచుకోవడానికి ఒకచోట చేర్చింది. యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ పరీక్ష 2024లో ఆకట్టుకునే రీతిలో ఆల్ ఇండియా ర్యాంక్ 110ని సాధించిన ఎన్ చేతన రెడ్డి తెలంగాణలోని హైదరాబాద్కు చెందిన చేతన రెడ్డి, బిట్స్ పిలాని, హైదరాబాద్ క్యాంపస్ (2018) నుండి ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్లో బి టెక్ గ్రాడ్యుయేట్ చేశారు. ఆమె యుపిఎస్ సి ప్రయాణ ప్రారంభానికి ముందు, ఆమె ప్రముఖ టెక్ సంస్థలు క్వాల్కామ్ మరియు ఎన్విదియ లో 2.5 సంవత్సరాల వృత్తిపరమైన




అనుభవాన్ని పొందారు. చేతన తన ఐచ్ఛిక అంశంగా సోషియాలజీని ఎంచుకున్నారు. విజన్ ఐఏఎస్ లో తరగతి గది విద్యార్థిని. ఆమె విజయం ఆమె అచంచలమైన అంకితభావం, వ్యూహాత్మక సంసిద్ధత మరియు ప్రజా సేవ పట్ల లోతైన నిబద్ధతకు నిదర్శనం. ఈ సెమినార్లో ఆమె మాట్లాడుతూ, తన నాలుగు ప్రయత్నాల ప్రయాణంలో స్థిరత్వం, స్వీయ-క్రమశిక్షణ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమానికి విజన్ ఐఏఎస్ సౌత్ రీజియన్ బ్రాంచ్ హెడ్ కృష్ణ సింగ్ అధ్యక్షత వహించారు, "చేతన రెడ్డి సాధించిన విజయానికి మేము గర్వపడుతున్నాము. తమ విద్యార్థులలో పెంపొందించాలని లక్ష్యంగా పెట్టుకున్న శ్రేష్ఠత మరియు సంకల్పాన్ని ఆమె సూచిస్తుంది. ఆమె ప్రయాణం ఆశావహ సివిల్ సర్వెంట్లకు ప్రేరణగా నిలుస్తుంది " అని సింగ్ అన్నారు. ఈ సెమినార్లో ప్రభావవంతమైన సంసిద్ధత వ్యూహాలు, సమాధానాల రాసే పద్ధతులు మరియు మానసిక ఆరోగ్యం గురించి పరిజ్ఞానం గురించి వెల్లడించారు. "జిఎస్ ఫౌండేషన్ కోర్సు" మరియు అంతకు మించిన అంశాలలో చేరిన విద్యార్థులకు విలువైన మార్గదర్శకత్వాన్ని అందించారు

## టాటా కెమికల్స్ ఏకీకృత ఆదాయం 3,509 కోట్లు

టాటా కెమికల్స్ లిమిటెడ్ మార్చి 31, 2025తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి తన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ఫలితాలపై వ్యాఖ్యానిస్తూ, టాటా కెమికల్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్. ముకుం దన్ మాట్లాడుతూ, "భారతదేశంలో ఫ్లాట్ మరియు కంటైనర్ గ్లాస్కు డిమాండ్ తగ్గడం వల్ల చైనా, యుఎస్ మరియు పశ్చిమ యూరప్ స్వల్పంగా తగ్గుతుండగా, మార్కెట్ పరిస్థితులు సవాలుగా ఉన్నాయి. ఇతర ప్రాంతాలలో, ఆసియా (చైనా మరియు భారతదేశం మినహా) మరియు అమెరికాలు (యుఎస్ఎ మినహా) డిమాండ్ బలంగా ఉంది, ఆఫ్రికా డిమాండ్లో స్వల్పంగా తగ్గుదల గమనించబడింది. డిమాండ్ – సరఫరా సమతుల్యత




తగ్గినప్పటికీ, సుంకాల అనిశ్చితులు మార్కెట్పై ప్రభావం చూపుతూనే ఉంటాయి, స్థిరత్వం ద్వారా మధ్యస్థ మరియు దీర్ఘకాలిక దృక్పథం సానుకూలంగా ఉంది. ధోరణులు.

కంపెనీ మొత్తం పనితీరు Q4FY24తో పోలిస్తే తక్కువగా ఉంది, ప్రధానంగా అన్ని భౌగోళిక ప్రాంతాలలో ధరల ఒత్తిడి కారణంగా. FY25 సమయంలో, కంపెనీ భారతదేశంలోని మిథాపూర్లో 230 సోడా యాష్ మరియు 140%ఎ% బైకార్బ్ సామర్థ్యాన్ని ప్రారంభించింది. UKకార్యకలాపాలను హై-గ్రేడ్ విలువ ఆధారిత ఉత్పత్తులపై కేంద్రీ కరించే ప్రయత్నంలో భాగంగా 70kT ఫార్మా గ్రేడ్ ఉప్పు సామర్థ్యాన్ని మిడిల్విచ్లో ప్రారంభించారు. ఆవిష్కరణ, డిజిటలైజేషన్ మరియు కస్టమర్ ఆనందం ద్వారా కార్యకలాపాలలో రాణించడమే మా ప్రయత్నం. ప్రాజెక్ట్ ఆలింగన మార్గనిర్దేశం చేయబడిన ఎంబెడ్ సస్టైనబిలిటీకి మేము మా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాము. క్రమాంకనం చేస్తున్నప్పుడు కోర్సు విస్తరించాలనే మా దృష్టి పోర్ట్ఫోలియోను విస్తృతం చేయడం కూడా ఉంటుంది.

## సొల్యూషన్ సెంటరు ప్రారంభించిన ఎజిలెంట్ ఇండియా

హర్యానాలోని మనేసర్లోని లెడ్ ప్లాటినం-సర్టిఫైడ్ కార్యాలయంలో ఎజిలెంట్ తన మొట్టమొదటి ఇండియా సొల్యూషన్ సెంటర్ను ప్రారంభించినట్లు ఎజిలెంట్ ఈరోజు ప్రకటించింది. ఇంటిగ్రేటెడ్ సొల్యూషన్లను అందించడానికి రూపొందించబడిన ఈ వ్యూహాత్మక పెట్టుబడి, భారతదేశం అధిక-వృద్ధి, ఆవిష్కరణ-ఆధారిత మార్కెట్గా బలమైన దృష్టిని హైలైట్ చేస్తుంది. భారతదేశం అంతటా ఎజిలెంట్ సేవలందిస్తున్న విభిన్న రంగాలు మరియు మార్కెట్ల నుండి కీలక అభిప్రాయ నాయకులు మరియు నిర్ణయాధికారుల గౌరవనీయ సమక్షంలో ఈ సౌకర్యం ప్రారంభించ బడింది, వారు కేంద్రాన్ని ప్రత్యక్షంగా



అనుభవించడానికి వేడుకలో పాల్గొన్నారు. "భారతదేశం ఎజిలెంట్కు వ్యూహాత్మక మార్కెట్, మరియు మా అత్యాధునిక సొల్యూషన్ సెంటర్ను మనేసర్లో ప్రారంభించడం మాకు సంతోషంగా ఉంది" అని ఎజిలెంట్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ జోనా కిర్విడ్ అన్నారు. "ఈ సౌకర్యం మా భారత దేశ కస్టమర్లకు క్లిష్టమైన శాస్త్రీయ మరియు ఆరోగ్య సవాళ్లను పరిష్కరించడానికి అవసరమైన వనరులు మరియు సహకారాన్ని అందించడానికి రూపొందించబడింది. నమూనా తయారీ నుండి స్మార్ట్ మరియు వేగవంతమైన ఫలితాల రిపోర్టింగ్ వరకు సమగ్రమైన మరియు ప్రత్యేకమైన వర్క్ఫ్లోలను అందించడం ద్వారా మేము ల్యాబ్ సామర్థ్యాన్ని పెంచడం, ఆటోమేషన్కు మద్దతు ఇవ్వడం మరియు స్థిరమైన పద్ధతులను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నాము. మా లక్ష్యం ప్రయోగశాలలు వాటి ఆర్థిక, శాస్త్రీయ మరియు స్థిరత్వ లక్ష్యాలను చేరుకోవడంలో సహాయపడటం". అన్నారు.

## గెలాక్సీ ఎఫ్56 ను విడుదల చేసిన సామ్సంగ్

గురుగ్రామ్ :ారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్సంగ్ , తమ ఎఫ్ -సిరీస్ పోర్ట్ఫోలియోలో అత్యంత సన్నని స్మార్ట్ఫోన్ గెలాక్సీ ఎఫ్56 5జి ని ఈరోజు విడుదల చేసినట్లు వెల్లడించింది. ఈ స్మార్ట్ఫోన్ కేవలం 7.2ఎంఎం మందం మరియు ఫ్లాగ్షిప్ గ్రేడ్ కెమెరా, 6 తరాల ఆండ్రాయిడ్ అప్గ్రేడ్ సైకిల్, ముందు మరియు వెనుక రెండింటిలోనూ గొరిల్లా గ్లాస్ విక్టస్ం రక్షణ మరియు అధునాతన ఏఐ ఎడిటింగ్ సాధనాలు వంటి అనేక విభాగపు -అత్యున్నత ఫీచర్లతో ప్రత్యేకంగా నిలుస్తుంది.

" శక్తివంతమైన, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న సాంకేతికత ద్వారా కస్టమర్ల జీవితాలను శక్తివంతం చేయడంతో పాటుగా అర్థవంతమైన ఆవిష్కరణలను తీసుకురావాలనే సామ్సంగ్ యొక్క నిబద్ధతను గెలాక్సీ ఎఫ్56 5జి విడుదల పునరుద్ఘాటిస్తోంది.

తమ జీవనశైలిని సంపూర్ణం చేసే స్మార్ట్ఫోన్




కోసం చూస్తున్న యువ వినియోగదారులకు అత్యున్నత అనుభవాలను అందించడానికి, డిజైన్ మరియు కార్యాచరణ యొక్క పరిపూర్ణ సమ్మేళనాన్ని గెలాక్సీ ఎఫ్56 5జి తెస్తుంది" అని సామ్సంగ్ ఇండియా ఎంఎక్స్ బిజినెస్ డైరెక్టర్ అక్షయ్ ఎస్ రావు అన్నారు.

గెలాక్సీ ఎఫ్56 5జి అధిక-రిజల్యూషన్ మరియు షేక్-ఫ్రీ వీడియోలు మరియు ఫోటోలను షూట్ చేయడానికి ఫ్లాగ్షిప్-గ్రేడ్ 50ఎంపి ఓఐఎస్ ట్రిపుల్ కెమెరాతో వస్తుంది. మహోన్నత మరియు వైబ్రెంట్ సెల్ఫీల కోసం స్మార్ట్ఫోన్ అద్భుతమైన 12ఎంపి HDR ఫ్రంట్ కెమెరాను కూడా కలిగి ఉంది. తక్కువ కాంతిలో కూడా, గెలాక్సీ ఎఫ్56 5జి లోని కెమెరాలు స్పష్టమైన ఫోటోలు మరియు వీడియోల కోసం రూపొందిం చబడ్డాయి. దీనిలోని బిగ్ పిక్సెల్ టెక్నాలజీ, తక్కువ నాయిస్ మోడ్ మరియు ఏఐ %×ూా% తో ఇది సాధ్యమవుతుంది, దాని నైటోగ్రఫీని వేరే స్థాయికి తీసుకువెళుతుంది. ఇది వెనుక కెమెరాలో 2%శ% జూమ్తో పోర్ట్రెయిట్ 2.0ని కూడా కలిగి ఉంది, ఇది స్ఫుటమైన మరియు సహజమైన బోకె ప్రభావాన్ని అనుమతిస్తుంది. వినియోగదారులు 10-బిట్ లో 30 వీడియోలను రికార్డ్ చేయగలరు, నిజమైన అవుట్పుట్ కోసం విస్తృత శ్రేణి రంగులను సంగ్రహించగలరు. గెలాక్సీ ఎఫ్56 5జి లో ఆబ్జెక్ట్ ఎరేజర్, ప్రతి షాట్ను సామాజికంగా సిద్ధంగా ఉంచే ఎడిట్ సూచనలు వంటి అధునాతన ఏఐ -ఆధారిత ఎడిటింగ్ సాధనాలు కూడా ఉంటాయి.

## చేతులు కలిపిన స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, రీ సస్టైనబిలిటీ రెల్డాన్

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్లో పటిష్టమైన ఈ-వ్యర్థాల సేకరణ, ప్రాసెసింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసే దిశగా, పర్యావరణహితమైన విధంగా వ్యర్థాల నిర్వహణ మరియు ఈ-వ్యర్థాల రీసైక్లింగ్ సేవలందించే దిగ్గజ సంస్థ రీ సస్టైనబిలిటీ రెల్డాన్ రిఫైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్ తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ %ఒ% అర్బన్ డెవలప్మెంట్ విభాగంలో భాగమైన స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ (ఎస్ఏసీ) వ్యూహాత్మక అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ప్రజల్లో అవగాహన, స్థానిక కమ్యూనిటీలకు సాధికారత కల్పిస్తూ ఎలక్ట్రానిక్ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో సేకరించి, వేరు చేసి, పర్యావరణహితమైన విధంగా వినియోగించేందుకు ఈ ఒప్పందం ఉపకరించనుంది. ఆంధ్రప్రదేశ్ను బాధ్యతాయుత ఈ-వ్యర్థాల నిర్వహణలో మోడల్ రాష్ట్రంగా నిలపాలన్న ప్రభుత్వ విజన్కి అనుగుణంగా ఇది ఉంటుంది.

ఈ భాగస్వామ్యం కింద ఎస్ఏసీ, 5,000 చ.అ. గిడ్డంగి సహా కీలకమైన మౌలిక సదు-పాయాలు, ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డుతో (ఏపీపీసీబీ) సమన్వయానికి వీలు కల్పించడం, సేకరణ కోసం స్వయం సహాయక బృందాలను ఎంగేజ్ చేయడం వంటి సహాయ సహకారాలను అందిస్తుంది. తన సాంకేతిక నైపుణ్యాలను ఉపయోగించి, అత్యంత సమర్ధవంతమైన వనరుల రికవరీ టెక్నాలజీల ద్వారా ఈ-వ్యర్థాలను నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా, సమ-ర్థవంతంగా హ్యాండిల్ చేస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభావం చూపేలా ఈ కార్యక్రమం దశలవారీగా ఆంధ్రప్రదేశ్లోని మిగతా జిల్లాలకు కూడా విస్తరించబడుతుంది. మున్సిపాలిటీలు, ప్రభుత్వ ఏజెన్సీలతో కలిసి నిర్మాణాత్మకమైన దశలవారీ ప్రణాళిక ద్వారా ఈ-వ్యర్థాలను సేకరించేందుకు ఇది ఉపయోగపడనుంది. ఎస్ఏసీకి చెందిన సీనియర్ నాయకత్వ బృందం సమక్షంలో ఎంవోయూ కుదుర్చుకోబడింది. ఇందులో పాల్గొన్నవారు: కొమ్మారెడ్డి పట్టాభిరామ్, చైర్మన్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ లిమిటెడ్ (ఎస్ఏసీఎల్), Dr. పి. సంపత్ కుమార్, ఐ.ఏ.ఎస్., కమిషనర్ డైరెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్స్ శ్రీ బి. అనిల్ కుమార్ రెడ్డి, ఐ.ఏ.ఎస్., మేనేజింగ్ డైరెక్టర్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ లిమిటెడ్ (ఎస్ఏసీఎల్)ఆంధ్రప్రదేశ్ జిల్లాల కమిషనర్లు అందరూ ఈ సంతకాల కార్యక్రమానికి హాజరు కావడమ నేది, ఈ అంశంపై ప్రభుత్వానికి గల చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలుస్తుంది. "సర్క్యులర్ ఎకానమీ మరియు పర్యావరణ హితమైన విధంగా వ్యర్థాల నిర్వహణ రంగంలో ఆంధ్రప్రదేశ్ను దేశానికే మార్గదర్శిగా తీర్చి దిద్దే దిశగా ఈ ఎంవోయూ ఒక కీలక ముం దడుగు. ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడమేము కేవలం మౌలిక సదుపాయాలను కల్పించడమే కాకుండా పర్యావరణంపై బాధ్యత మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించే సంస్కృతిని పెంపొం దిస్తున్నాం" అని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ గౌరవనీయ పట్టాభి రామ్ తెలిపారు. "పారవేసిన ఎలక్ట్రానిక్స్ను వ్యర్థాలుగా కాకుండా వనరులుగా పరిగణించే పర్యావరణ హిత భవిష్యత్ దిశగా ఈ భాగస్వామ్యం ముందడుగు కాగలదు. బాధ్యతాయుతమైన ఈ-వేస్ట్ రీసైక్లింగ్, అత్యంత సమర్ధవంతమైన విధంగా వనరుల రికవరీ ఒత్తిళ్లను తగ్గించేందుకు, వనరులను పునర్వినియోగంలోకి తెచ్చేందుకు ఎస్ఏసీతో కలిసివిషయం"

# మారని పాక్ వక్రబుద్ధి

### మళ్లీ మొదలైన యుద్ధం!
### జమ్మూకశ్మీర్ సరిహద్దుల్లో కాల్పుల మోత
### కాల్పుల విరమించుకున్నట్లు ప్రకటించి పట్టుమని మూడు గంటలు కాకముందే ఉల్లంఘనలు



న్యూఢిల్లీ, మే 10: కాల్పుల విరమించుకున్నట్లు భారత్-పాక్ ప్రకటించి పట్టుమని ఐదు గంటలు గడిచాయో..లేదో.. సరిహద్దుల్లో మళ్లీ కాల్పుల మోత ప్రారంభమైంది. కాల్పుల విరమణ ఉల్లంఘనకు పాల్పడిన పాక్.. భారత్పై దాడులకు తెగబడింది. ఎల్వోసీలో మళ్లీ కాల్పుల మోత వినిపించింది. జమ్మూకశ్మీర్ సరిహద్దుల్లో కాల్పుల మోత మళ్లీ ప్రారంభమైంది. బుద్ధి మార్చుకోని పాకిస్థాన్ కాల్పుల విరమణకు నీళ్లు వదిలేసింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన పాక్ కయ్యానికి కాలు దువ్వుతుంది. అఖ్నూర్, రాజౌరి, ఆర్ఎస్ పురా సెక్టార్లలో కాల్పులు మళ్లీ ప్రారంభమైనాయి. దీంతో జమ్మూకశ్మీర్లో బ్లాక్అవుట్ కొనసాగుతుంది. ఉదంపూర్, నౌషెరా, పూంఛ్, సుందర్బని, ఆర్నియా, రాజస్థాన్లోనూ.. బ్లాక్అవుట్ కొనసాగుతుంది.

భారత సైనిక పోస్టులే లక్ష్యంగా శనివారం రాత్రి 9 గంటల సమయంలో పాక్ ఉగ్రమూక కాల్పులకు తెగబడింది. దీంతో వెంటనే అప్రమత్తమైన భారత్ ఆర్మీ దాడులను తిప్పికొట్టే పనిలో పడ్డాయి. ఉధంపూర్లో బ్లాక్అవుట్ మధ్య భారత వైమానిక రక్షణ దళాలు పాకిస్తాన్ డ్రోన్లను అడ్డగించాయి. దీంతో గగనతనంలో పేలుళ్ల శబ్దాలు మిన్నంటాయి. ఉత్తర కశ్మీర్లోని బారాముల్లాలో పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. అప్రమత్తమైన భారత భద్రతా దళాలు ఒక డ్రోన్ను కూల్చివేశాయి. జమ్మూలోని పలన్వాలా సెక్టార్లోని నియంత్రణ రేఖ (ఎల్ఓసి) వెంబడి పాకిస్థాన్ కాల్పుల విరమణను ఉల్లంఘించింది. శ్రీనగర్లో కాల్పుల శబ్దాలు వినిపిస్తునట్లు జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ట్వీట్ చేశారు. శ్రీనగర్లో 4-5 చోట్ల పేలుళ్ల శబ్దాలు వినిపించాయన్నారు.. శ్రీనగర్, పఠాన్ కోట్లో మళ్లీ బ్లాకౌట్స్ ప్రకటించారు. మరోవైపు.. రాజస్థాన్ దారిహద్దుల్లో బర్మేయర్, జైసల్మేర్లో బ్లాకౌట్ ప్రకటించారు.. రెండు నగరాల్లోనూ విద్యుత్ సరఫరా నిలిపివేశారు. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు బ్లాకౌట్ పాటించాలని ఆదేశాలు జారీ చేశారు. కానీ.. ఈ దాడులపై భారత ప్రభుత్వం, భద్రతా దళాల నుంచి ఎలాంటి అధికారిక సమాచారం అందలేదు.

కొన్ని రోజులుగా భారత్, పాక్ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలకు తెరపడిందనుకునే లోపే ఈ వార్త వచ్చింది. కాల్పుల విరమణకు అంగీకరించినట్లు ఇరుదేశాల విదేశాంగ శాఖలు ప్రకటించాయి. అయితే, ఈ ప్రకటన అనంతరం పాక్ మళ్లీ దుశ్చర్య ప్రారంభించింది. భారత సైన్యం సైతం ధీటుగా స్పందిస్తోంది. భారత సైన్యం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని.. ఇప్పటికే ఇండియన్ ఆర్మీ స్పష్టం చేసింది.

## సెబీకి డీఆర్హెచ్పీ సమర్పించిన రవి ఇన్ఫ్రాబిల్డ్ ప్రాజెక్ట్స్ లి

ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో) ద్వారా రూ. 1,100 కోట్లు సమీకరించేందుకు మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి సమగ్ర సివిల్ కన్స్ట్రక్షన్ సేవల కంపెనీ రవి ఇన్ఫ్రాబిల్డ్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ తమ ముసాయిదా ప్రాస్పెక్టస్ను (డీఆర్హెచ్పీ) సమర్పించింది. ఐపీవో కింద రూ. 10 ముఖ విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయడం ద్వారా కంపెనీ రూ. 1,100 కోట్ల వరకు సమీకరించనుంది. ఇందులో ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) విధానం కింద షేర్ల విక్రయం ఉండదు. సమీకరించిన నిధులను కొత్త పరికరాల కొనుగోలు, అనుబంధ సంస్థలు తీసుకున్న రుణాల చెల్లింపునకు వాటిలో ఇన్వెస్ట్ చేయడం, ఇతరత్రా కార్పొరేట్ అవసరాల కోసం కంపెనీ వినియోగించుకోనుంది. 2024 డిసెంబర్ 31 నాటికి కంపెనీ ఆర్డర్ బుక్ రూ. 3,092 కోట్లుగా ఉంది. ప్రభుత్వ రంగ క్లయింట్ల కోసం కంపెనీ రహదారులు, హైవేలు, వంతెనలు, ఫ్లైఓవర్లు, టన్నల్స్ మొదలైన వాటి నిర్మాణ సేవలు అందిస్తోంది. రాజస్థాన్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో రెండు దశాబ్దాల పైగా కార్యకలాపాలు సాగిస్తోంది. డీఅండ్బీ నివేదిక ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఆర్డర్ బుక్ మరియు లాభంపరంగా అత్యంత వేగంగా ఎదుగుతున్న ఈపీసీ (ఇంజినీరింగ్, ప్రొక్యూర్మెంట్, కన్స్ట్రక్షన్) సంస్థల్లో ఒకటిగా కంపెనీ నిల్చింది. మోతీలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్మెంట్ అడ్వైజర్స్ లిమిటెడ్, యాక్సిస్ క్యాపిటల్ లిమిటెడ్ సంస్థలు ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

## బ్యాంక్ ఆఫ్ ఇండియా నికర లాభం 2,626 కోట్లు

ముంబై: బ్యాంక్ ఆఫ్ ఇండియా 2024-25 నాలుగో త్రైమాసికం మరియు పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. వీటి ప్రకారం FY25లో నికర లాభం వార్షికంగా 46 శాతం పెరిగి రూ. 9,219 కోట్లకు చేరింది. Q4FY 25కి గాను నికర లాభం వార్షిక ప్రాతిపదికన 82% పెరిగి రూ. 2,626 కోట్లకు చేరగా, FY25కి గాను ROA మరియు OE వరుసగా 0.90% మరియు 15.27%గా నమోదైంది. FY25కి గాను నికర వడ్డీ ఆదాయం 6 శాతం పెరగ్గా, అంతర్జాతీయ మరియు దేశీయ నికర వడ్డీ మార్జిన్ వరుసగా 2.82% మరియు 3.10%గా నమోదయ్యాయి. Q4FY25కి గాను అంతర్జాతీయ, దేశీయ NIM వరుసగా 2.61% మరియు 2.91%గా నమోదైంది. YoY ప్రాతిపదికన అంతర్జాతీయంగా అడ్వాన్సు 13.74%, దేశీయంగా అడ్వాన్సు 14.45% వృద్ధి చెందాయి. రిటైల్ అడ్వాన్సు 19.93%, ఎంఎస్ఎంఈ అడ్వాన్సు 18.39%, వ్యవసాయ రుణాలు 16.30%, కార్పొరేట్ రుణాలు 9.59% మేర వృద్ధి చెందాయి. వార్షిక ప్రాతిపదికన డిపాజిట్లు 10.65% పెరిగాయి. దేశీయ డిపాజిట్లు 11.21%, CASA డిపాజిట్లు 3.86% వృద్ధి చెందాయి. 2025 మార్చి 31 నాటికి CASA నిష్పత్తి 40.28%గా ఉంది.

అసెట్ క్వాలిటీపరమైన అంశాలు చూస్తే నికర ఎన్పీఏ నిష్పత్తి 40 బేసిస్ పాయింట్లు (బీపీఎస్)మెరుగుపడి 0.82%గా, PCR 180 బీపీఎస్ మెరుగుపడి 92.39 శాతంగా ఉంది. FY 25కి సంబంధించి స్లిప్పేజ్ నిష్పత్తి 22 బీపీఎస్ మెరుగుపడి 1.36 శాతంగా ఉంది. FY25కి గాను రుణ వ్యయం 2 బీపీఎస్ మెరుగుపడి 0.76%కి చేరింది. FY25 ఆఖరు నాటికి క్యాపిటల్ అడెక్వసీ నిష్పత్తి (CAR) 17.77 శాతంగా ఉంది.

ప్రస్తుతం "BOI మొబైల్ ఆమ్ని నియో బ్యాంక్" మొబైల్ బ్యాంకింగ్ యాప్లో 440 పైగా సేవలు అందుబాటులో ఉన్నాయి.

సూర్య
హైదరాబాద్
ఆదివారం
11 మే 2025


# ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు మద్దతు

## మరోసారి తేల్చి చెప్పిన రష్యా



మాస్కో : ఉగ్రవాదంపై పోరాడుతున్న భారత్కు తమ మద్దతు ఉంటుందని రష్యా మరోసారి స్పష్టం చేసింది. మునుపటి ఒప్పందాల ప్రకారం ఇరు దేశాల మధ్య సహకారం కొనసాగుతుందని తెలిపింది. ఈ క్రమంలో సంప్రదింపుల ప్రక్రియలో ఉన్న మిలిటరీ ఆర్డర్లను వెంటనే అందజేస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొంది.
"భిన్న రూపాల్లో ఉన్న ఉగ్రవాదంపై పోరాడుతున్న మనకు పూర్తి మద్దతు ఇస్తామని రష్యా హామీ ఇచ్చింది. ఇప్పటికే అమల్లో ఉన్న ఒప్పందాల ప్రకారం ఇరు దేశాల మధ్య సహకారం కొనసాగుతుంది" అని రక్షణశాఖ సహాయమంత్రి సంజయ్ సేథ్ పేర్కొన్నారు. మాస్కో పర్యటన ముగించుకొని భారత్కు బయలుదేరిన ఆయన అక్కడ మీడియాతో మాట్లాడారు. మాస్కోలో నిర్వహించిన విక్టరీ డే పరేడ్లో భారత్ తరఫున రక్షణశాఖ సహాయమంత్రి సంజయ్ సేథ్ పాల్గొన్నారు. అనంతరం రష్యా రక్షణశాఖ సహాయ మంత్రి అలెగ్జాండర్ ఫోమిన్తో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. గతంలో రూపొందించుకున్న నిబంధనలు, వరుస సంప్రదింపుల ద్వారా సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు ఇరుపక్షాలు అంగీకరించాయి. సీమాంతర ఉగ్రవాదంపై చేస్తున్న పోరాటానికి మద్దతు ప్రకటించడంపై రష్యాకు భారత్ ధన్యవాదాలు తెలిపింది.

## భారత్ మట్టుబెట్టిన ఉగ్రవాదులు వీళ్లే

### ఆపరేషన్ సిందూర్లో మసూద్ అజర్ బామ్మర్దులు హతం



న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడికి మే 7న భారత్ ప్రతీకారం తీర్చుకుంది. పాకిస్థాన్, పీఓకేలోని 9 ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులు జరిపింది. ఈ దాడుల్లో పదుల సంఖ్యలో ఉగ్రవాదులు హతయ్యారు. అయితే అందులో జైషే మహ్మద్, లష్కరే తయిబా ఉగ్రసంస్థలకు చెందిన కరుడుగట్టిన ఉగ్రవాదులు ఉన్నట్లు కేంద్రం తెలిపింది. ఈ మేరకు భారత్ మట్టుబెట్టిన టెర్రరిస్టుల వివరాలను శనివారం వెల్లడించింది. కేంద్రం వెల్లడించిన ఉగ్రవాదుల్లో జమ్ముకశ్మీర్లో తీవ్రవాద బోధన చేయడం, ఆయుధ శిక్ష, ఉగ్రదాడుల సమన్వయంలో పాల్గొన్న కీలక వ్యక్తులు ఉన్నారని తెలుస్తోంది. వీరిలో కొందరి అంత్యక్రియలకు పాక్ సైన్యం, పోలీసులు, ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు కూడా హజరైనట్లు సమాచారం. ఇంత జరుగుతున్నా వక్రబుద్ధి పాకిస్థాన్ మాత్రం తాము ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడం లేదని నీతి సూత్రాలు వల్లెవేస్తోంది.

**ఉగ్రవాదుల లిస్ట్ ఇదే**

**1. మదస్సర్ ఖాదియాన్ ఖాన్** లక్షరే తయిబా ఉగ్రవాదులు మదస్సర్ ఖాదియాన్ ఖాన్, ఖలీద్ అలియాస్ అబు అకాషాను భారత్ మట్టుబెట్టింది. మదస్సర్ మురిద్కేలోని మర్కజ్ తైబా బాధ్యతలు నిర్వర్తించేవాడు. ఇతడి అంత్యక్రియలకు పాక్ సైన్యం గార్డ్ ఆఫ్ హానర్ ఇచ్చింది. పాక్ ఆర్మీ చీఫ్, పంజాబ్ ముఖ్యమంత్రి మరియం నవాజ్ తరఫున పుష్పగుచ్ఛాలు ఉంచారు. అంతేకాకుండా మదస్సర్ అంత్యక్రియల ప్రేయర్ జమాత్ ఉల్ దవాకు చెందిన గ్లోబర్ టెర్రరిస్ట్ హాఫీజ్ అబ్దుల్ నిర్వహిస్తున్న ప్రభుత్వం పాఠశాలలో జరిగింది. ఈ ప్రార్థనకు పాక్ ఆర్మీలో లెఫ్టినెంట్ జనరల్, పాక్ పంజాబ్ పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్ కూడా హాజరయ్యారు.

**2. ఖలీద్ అలియాస్** మరోవైపు, ఖలీద్– జమ్ముకశ్మీర్లో అనేక ఉగ్రవాద దాడులకు పాల్పడ్డాడు, అఫ్గానిస్థాన్ నుంచి ఆయుధాల అక్రమ రవాణాలో పాల్గొన్నాడు. పాకిస్థాన్లోని ఫైసలాబాద్లో జరిగిన అతని అంత్యక్రియలకు పాక్ ఆర్మీ సీనియర్, అధికారులు. ఫైసలాబాద్ డిప్యూటీ కమిషనర్ హాజరయ్యారు.

**3. మహమ్మద్ యూసఫ్ అజార్ (జైషే మహమ్మద్ )** జైషే మహమ్మద్ వ్యవస్థాపకుడు మౌలానా మసూద్ అజార్ పెద్ద బావమరిది హాఫీజ్ మహమ్మద్ జమీల్, అజార్ మరో బావమరిది మహమ్మద్ యూసఫ్ అజార్ భారత్ దాడుల్లో హతమయ్యారు. %×జ%–814 కాందహార్ హైజాక్ కేసులో మహ్మద్ యూసుఫ్ అజార్ను వాంటెడ్గా ఉన్నాడు. ఇతడు జైషే మహ్మద్ ఉగ్రవాదులకు ఆయుధ శిక్షణ ఇచ్చేవాడు. అంతేకాకుండా జమ్ముకశ్మీర్లో అనేక ఉగ్రదాడులకు పాల్పడ్డాడు.

**3. హాఫీజ్ మహమ్మద్ (జైషే మహమ్మద్ )** ఇక, మసూద్ అజార్ పెద్ద బావమరిది హాఫీజ్ ముహమ్మద్ జమీల్, పాకిస్థాన్లోని బహవల్పుర్లోని మర్కజ్ సుభాన్ అల్లా ఇంఛార్జ్. అతను యువతను తీవ్రంగా ప్రేరేపించడంలో, జెఇఎం కోసం నిధుల సేకరణలో చురుకుగా పాల్గొన్నాడు.

**5. మొహమ్మద్ హసన్ ఖాన్ (జైషే మహ్మద్)** వీరితో పాటు ముఫ్తీ అస్గర్ ఖాన్ కశ్మీరీ కుమారుడు మొహమ్మద్ హసన్ ఖాన్– జమ్ముకశ్మీర్లో ఉగ్రవాద దాడులను సమన్వయం చేయడంలో కీలక పాత్ర పోషించిన జేఈఎం (పీఓకే) ఆపరేషనల్ కమాండర్.

## తక్షణమే కాల్పుల విరమణకు అంగీకరించాం

### పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్



ఇస్తామా బాద్ : భారత్, పాక్ తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శనివారం ఈ సమాచారాన్ని ఇచ్చారు. ఈ అంశంపై పాక్ మంత్రి స్పందించారు. పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ తక్షణ కాల్పుల విరమణను ధృవీకరించారు. భారతదేశం–పాకిస్థాన్ మధ్య కాల్పులు, సైనిక చర్యలను నిలిపివేయాలనే నిర్ణయంపై ఇరు దేశాలు అంగీకరించాయి. "పాకిస్థాన్–భారత్ తక్షణమే కాల్పుల విరమణకు అంగీకరించాయి. పాకిస్థాన్ తన సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతను రాజీ పడలేదు. దేశంలో శాంతి, భద్రత కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాం!" అని సోషల్ మీడియా ప్లాట్ఫాం ఎక్స్లో ట్వీట్ చేశారు.

## ఉగ్రవాదంపై కఠినంగా ఉంటాం

### విదేశాంగ మంత్రి జై శంకర్



న్యూఢిల్లీ: భారత్%–%పాకిస్తాన్ మధ్య గత కొన్ని రోజులుగా కొనసాగిన ఉద్రిక్తతల తరువాత, ఈరోజు భారత్ పూర్తి, తక్షణ కాల్పుల విరమణ ప్రకటించింది. అయితే, ఈ ప్రకటన అనంతరం దేశ విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారికి సోషల్ మీడియా వేదికగా గట్టి హెచ్చరికలు జారీ చేశారు. జైశంకర్ తన ట్వీట్లో.. "భారత్ ఉగ్రవాదం ఏ రూపంలో వచ్చినా నిర్దాక్షిణ్యంగా వ్యతిరేకిస్తుంది. భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఈరోజు ఒక అవగాహనకు వచ్చాయి. రెండు దేశాలూ ఇకపై కాల్పులు, సైనిక చర్యలను నిలిపివేయాలని నిర్ణయించుకున్నాయి. ఈ చర్య భూమి, వాయు, సముద్ర మార్గాలన్నింటికి వర్తించనుంది. ఇది ఒక శాంతియుత చర్యగా భావించవచ్చు. అయితే, ఉగ్రవాదంపై భారత్ వైఖరి మాత్రం స్పష్టమైనదిగా ఉంది. ఉగ్రవాదం ఏ రూపంలో వచ్చినా, దాని వ్యక్తీకరణ ఏ విధంగా ఉన్నా భారతదేశం దానికి సమాధానం ఇస్తుందని" పేర్కొన్నారు.

## పార్లమెంట్ ప్రత్యేక సెషన్ నిర్వహించండి..

### సీజ్ఫైర్ పై కాంగ్రెస్

దిల్లీ: భారత్– పాక్ మధ్య కాల్పుల విరమణకు అంగీకారంపై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. ప్రధాని మోదీ నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించి రాజకీయ పార్టీలన్నింటికి జరిగిన పరిణామాలను వివరించాలని కోరింది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేసింది. పహల్గాం ఉగ్రదాడి ఘటన అనంతరం గడిచిన 18 రోజులుగా జరిగిన పరిణామాలు, కలికట్టుగా తీసుకున్న నిర్ణయాలను చర్చించేందుకు సమావేశం నిర్వహించాలని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

**స్వాగతిస్తున్నా: ఒమర్ అబ్దుల్లా**

భారత్– పాక్ మధ్య కాల్పుల విరమణను స్వాగతిస్తున్నట్లు జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. ఇదే ఒప్పందం రెండ్రోజుల ముందు జరిగి ఉంటే కొంత రక్తపాతాన్ని, కొన్ని జీవితాలను కాపాడిటనట్లయ్యేదని పేర్కొన్నారు. ఎట్టకేలకు ఇరు దేశాల మిలటరీ ఆపరేషన్ డైరెక్టర్ జనరల్స్ (%ణ+మీ%) సరిహద్దుల్లో కాల్పుల విరమణకు అంగీకరించడం స్వాగతించదగ్గ పరిణామమని పేర్కొన్నారు. దాడుల కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఉపశమనం చర్యలు చేపట్టాల్సిన బాధ్యత జమ్మూకశ్మీర్ అధికార యంత్రాంగం ఉందని ఒమర్ అబ్దుల్లా అన్నారు.

## ఉగ్రచర్యలను యుద్ధంగానే పరిగణిస్తాం!

■ పాక్కు భారత్ స్ట్రాంగ్ వార్నింగ్ ■ ఉగ్రవాద సంస్థలకు, వాటికి మద్దతు ఇస్తున్న దేశాలకు హెచ్చరికలు
■ మరోమారు ప్రధాని మోడీతో సమావేశమైన దోవల్ ■ ప్రతీకారం తీర్చుకుంటామంటున్న ప్రభుత్వ వర్గాలు
■ భారత్ గగనతల రక్షణ వ్యవస్థ ఆకాశంలో మనదే పైచేయి



న్యూఢిల్లీశ భారత్–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి. పాక్ కవ్వింపు చర్యలకు దిగుతూనే ఉంది. అయితే తాజాగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకున్నట్టుగా తెలుస్తోంది. పాక్ ఉగ్రదాడికి దిగితే దాన్ని యుద్ధంగా పరిగణిస్తామని అంటోంది. భారత్– పాకిస్తాన్ల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైన వేళ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కొన్ని గంటల ముందే జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ కూడా ప్రధాని మోదీతో భేటీ అయ్యారు..
రత్– పాక్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. గత రెండు రాత్రులు భారత్ పై డ్రోన్తో దాడి చేసేందుకు పాక్ ప్రయత్నించగా అది విఫలం అయింది. ఇదిలా ఉంటే కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు భారత్ పై ఉగ్రదాడి జరిగితే దాన్ని యుద్ధంగా పరిగణించి తదనుగుణంగా ప్రతీకారం తీర్చుకుంటామని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. సరిహద్దుల వద్ద నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. భవిష్యత్తులో ఉగ్రవాదులు ఎలాంటి దుస్సాహసానికి ఒడిగట్టినా.. అది నేరుగా భారత్పై చేసిన యుద్ధంగానే భావిస్తామని తేల్చి చెప్పింది. అలాంటి వారికి తగిన స్థాయిలో సైనిక చర్యలు తప్పవని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తేల్చి చెప్పాయి. ఈ సంచలన నిర్ణయం తీసుకోవడం ద్వారా ఉగ్రవాద సంస్థలకు, వాటికి మద్దతు ఇస్తున్న దేశాలకు భారత్ బలమైన సంకేతం పంపినట్లు అయింది. భారతదేశ సార్వభౌమత్వాన్ని, భద్రతను కాపాడేందుకు ప్రభుత్వం ఎంతటి కఠిన చర్యలు తీసుకోవడానికైనా సిద్ధంగా ఉందనే సందేశాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది. పాక్ ఉగ్రవాద దాడులను భారత్ ఇకపై సహించబోదని ప్రభుత్వ నిర్ణయం స్పష్టం చేసింది. ఇప్పటికైనా పాక్ ఉగ్రదాడులను విరమించుకోకపోతే భారత్ దాన్ని యుద్ధంగా భావించి కఠినంగా వ్యవహరిస్తుంది. ఏప్రిల్ 22న పాకిస్థాన్కు చెందిన లష్కరే తోయిబా అనుబంధ ఉగ్రవాద సంస్థ టీఆర్ఎఫ్ పహల్గామ్లో ఉగ్రదాడికి పాల్పడింది. ఇందులో 26 మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడ్డారు. భారత పర్యాటకులను తమ మతాన్ని అడిగి మరి కాల్చారు. దీని కారణంగా దేశవ్యాప్తంగా పాకిస్థాన్పై తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. అయితే ఆపరేషన్ సిందూర్తో షాక్కు గురైన పాకిస్తాన్.. సరిహద్దుల వెంబడి విరుచుకుపడుతోంది. ఒకవైపు నియంత్రణ రేఖ వద్ద.. పాకిస్తాన్ రేంజర్లు విచక్షణ రహితంగా కాల్పులు జరుపుతున్నారు. పౌరులు, ఆస్పత్రులు, స్కూళ్లు, కాలేజీలు అనే తేడా లేకుండా భీకర కాల్పులకు తెగబడుతున్నారు. మరోవైపు.. డ్రోన్లు, క్షిపణులతో గగనతలంలో భీకర దాడులకు దిగుతున్నారు. అయితే భూమి, ఆకాశంలో పాకిస్తాన్ చేస్తున్న దాడులను భారత్ అత్యంత సమర్ధవంతంగా తిప్పికొట్టి.. పాక్కే గట్టి బుద్ధి చెబుతోంది.
ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా భారత్ ఆపరేషన్ సిందూర్ను ప్రారంభించింది. పాకిస్థాన్, పీఓకేలోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై వైమానిక దాడులు చేసింది. ఇందులో 100 మందికి పైగా ఉగ్రవాదులను చనిపోయినట్టుగా సమాచారం. కానీ పాక్ నుంచి ఎలాంటి స్పందన లేదు.
కానీ పలువురు కీలక ఉగ్రవాదుల అంత్యక్రియల్లో మాత్రం పాక్ అధికారులు పాల్గొన్నారు. జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజహర్ కుటుంబానికి చెందిన 10 మంది కూడా ఈ దాడిలో హతమయ్యారు. భారత్ చర్యతో ఆగ్రహించిన పాకిస్థాన్ గురువారం రాత్రి జమ్మూ సహా పలు నగరాల్లో 400 టర్కీ డ్రోన్లతో దాడి చేసింది. అయితే భారత్ గగనతల రక్షణ వ్యవస్థ ఆకాశంలో ఈ దాడులను తిప్పికొట్టింది. ఆ తర్వాత శుక్రవారం రాత్రి మరోసారి భారత్లోని 26 నగరాలపై పాక్ డ్రోన్ దాడులకు పాల్పడింది. ఇది కూడా విఫలం అయింది. భారత్ సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకోవడానికి పాక్ ప్రయత్నించింది. గత రాత్రి పాకిస్థాన్కు చెందిన ఆరు వైమానిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత్ ప్రతీకారం తీర్చుకుంది.
భారత్లోని సరిహద్దు రాష్ట్రాలపై పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులతో వరుసగా దాడులకు పాల్పడుతోంది. విమానాశ్రయాలు, సామాన్య పౌరులే లక్ష్యంగా దాయాది ఈ చర్యలకు దిగుతోంది. ఈ నేపథ్యంలో తాజా పరిస్థితులపై ప్రధాని మోదీ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో రక్షణశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్, త్రివిధ దళాధిపతులతో శనివారం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు.



# యుద్ధం లేనట్టే

■ భారత్- పాక్ యుద్ధం ముగిసిందన్న పెద్దన్న ■ ఇరుదేశాలు కాల్పుల విరమణకు అంగీకారించాయన్న అమెరికా అధ్యక్షుడు ■ ట్విట్టర్ వేదికగా ట్రంప్ సంచలన ప్రకటన ■ ధృవీకరించిన పాక్ - భారత్ విదేశాంగ శాఖలు

వాషింగ్టన్ : మొత్తానికి రెండు దేశాల మధ్య యుద్ధ వాతావరణానికి పులిస్టాప్ పడింది. మిసైల్స్, డ్రోన్ల అటాక్ లు, కాల్పుల మోతలు ఆగిపోయాయి. దాయాది దేశం కోరిక మేరికు భారత ప్రభుత్వం కాల్పులు విరమణకు ఓకే చెప్పింది. ఈ క్రమంలోనే రెండు దేశాలు ఒక ఒప్పందానికి వచ్చాయి. భారత్– పాకిస్థాన్ మధ్య అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జరిపిన చర్యలు సఫలం అయ్యాయి. రెండు దేశాలు కాల్పుల విరమణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ క్రమంలోనే భారత్– పాక్ యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు సోషల్ మీడియాలో ట్విట్టర్ వేదికగా కీలక ప్రటనే ప్రకటన చేశారు. కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయని అన్నారు. తక్షణ సీజ్ ఫైర్ కు భారత్, పాకిస్థాన్ అంగీకరించినట్టు ఆయన పేర్కొన్నారు. రాత్రంతా భారత్–పాకిస్థాన్ దేశాలతో చర్చించామని అన్నారు. ఈ సందర్భంగా డొనాల్డ్ ట్రంప్ ఇరుదేశాలకు అభినందనలు తెలిపారు.
అలాగే, ట్రంప్ ప్రకటన వెలువడిన కొన్ని నిమిషాల్లోనే భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి ఈ విషయాన్ని ధృవీకరించారు. రెండు దేశాల సైనిక ఆపరేషన్ల డైరెక్టర్ల మధ్య మే 10వ తేదీ సాయంత్రం 3:35 గంటలకు మాట్లాడారు. భూమి, సముద్రం, గగన మార్గాల్లో అన్ని రకాల దాడులను ఆపేందుకు వారు అంగీకరించారని తెలిపారు. తదుపరి చర్చలు మే 12న జరగనున్నాయని ఆయన తెలిపారు. కాల్పుల విరమణను భారత ప్రభుత్వం ధృవీకరించినట్టు తెలిపారు. 'సాయంత్రం 5 గంటల నుంచి కాల్పుల విరమణ అమలులోకి వచ్చింది. ఇరుదేశాల డీజీఎంవోల మధ్య చర్చలు జరిగాయి. మధ్యాహ్నం 3:35 గంటలకు పాక్ డీజీఎంవో నుంచి భారత్ డీజీఎంవోకు ఫోన్ కాల్ వచ్చింది. ఇరుదేశాల మధ్య చర్చలు ఫలించినట్టు పాక్ మంత్రి ఇషాక్ దర్ ప్రకటించారు. ఈ క్రమంలోనే సాయంత్రం 5 గంటల నుంచి కాల్పుల విరమణ అమలులోకి వచ్చింది. ఈ నెల 12న ఇరు దేశాల మిలటరీ జనరల్ తదుపరి చర్చల గురించి మాట్లాడుకోనున్నారు' అని ఆయన వెల్లడించారు
ఇది ఇలా ఉండగా.. ఒక రోజు క్రితం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మీడియాతో మాట్లాడుతూ.. ఇండియా–పాకిస్తాన్ మధ్య యుద్ధం మనకు సంబంధం లేనిదని అన్నారు. మేము వారి మధ్య జరిగే విషయాలలో జోక్యం చేసుకోము అంటూ వ్యాఖ్యానించారు. అయితే, ట్రంప్ ప్రకటన వెలువడిన అనంతరం పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఈ సందర్భంగా మరోమారు వాన్స్ మాట్లాడుతూ.. మన బాధ్యత మైత్రి పూర్వకంగా చర్చలు జరిపేలా ప్రోత్సహించడం మాత్రమే. అమెరికా భారతదేశానికి దాడులు ఆపమని చెప్పాము. అలాగే పాకిస్తాన్కూ అదే చెప్పాము. మేము ఈ అంశాన్ని డిప్లొమాటిక్ మార్గాల ద్వారానే పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నాం అని ఆయన అన్నారు. ఈ పరిస్థితి చూస్తుంటే ముందు జరగబోయే మీటింగ్స్ లో ఎలాంటి మార్పులు జరుగుతాయో అని ప్రశ్నార్థకంగా మారింది.

# ఆంక్షలు కొనసాగుతాయి

■ కాల్పులు విరమించాలని పాకిస్తాన్ కాల్ చేసింది ■ మే 12న ఇరుదేశాల చర్చలు
■ చర్చల అనంతరమే ఆంక్షలపై చర్యలు ■ భారత విదేశాంగశాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రీ



న్యూఢిల్లీ : గత కొన్ని రోజులుగా భారత్–పాక్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరపడింది. కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించినట్లు భారత విదేశాంగశాఖ ప్రకటించింది. శనివారం సాయంత్రం 5గంటల నుంచి ఇవి అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. అంతకుముందు ఇదే అంశంపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత్– పాక్లు కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని ప్రకటించారు.
శనివారం సాయంత్రం 5 గంటల నుంచి భూ, గగన, సముద్ర తలాలపై కాల్పులు, సైనిక చర్యలను నిలిపివేస్తామని, ఇందుకు భారత్, పాకిస్తాన్ డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ అంగీకరించాయని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ప్రకటించారు. ఈ రోజు మధ్యాహ్నం 3.35 గంటలకు ఇరుదేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ స్థాయిలో చర్చలు జరిగాయన్నారు. పాకిస్థాన్ డీజీఎంఓ భారత్ డీజీఎంవోకు ఫోన్ చేశారు. కాల్పుల విరమణకు ఇరు దేశాల సైనికాధికారులు అంగీకరించాయన్నారు. నేటి సాయంత్రం 5గంటల నుంచి ఇది అమల్లోకి వచ్చిందని స్పష్టం చేశారు. వీటికి సంబంధించి ఇరుదేశాల సైన్యానికి ఆదేశాలు వెళ్లాయని, దీనిపై మే 12న మధ్యాహ్నం 12 గంటలకు మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్స్ (డీజీఎంవోలు) మళ్లీ చర్చలు జరుపుతాయని భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు.
"మధ్యాహ్నం 3.35 గంటలకు ఇరుదేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ స్థాయిలో ఇరుదేశాల మధ్య చర్చలు జరిగాయి. పాకిస్థాన్ డీజీఎంఓ భారత డీజీఎంవోకు ఫోన్ చేశారు. కాల్పుల విరమణకు ఇరు దేశాల సైనికాధికారులు అంగీకరించారు. సాయంత్రం 5గంటల నుంచి ఇది అమల్లోకి వచ్చింది. భూ, గగన, సముద్రతలాల నుంచి ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ కొనసాగుతుంది. వీటికి సంబంధించి ఇరుదేశాల సైన్యానికి తగిన ఆదేశాలు వెళ్లాయి. ఈ నెల 12న సాయంత్రం డీజీఎంవోలు మళ్లీ చర్చలు జరుపుతారు" అని విదేశాంగ మంత్రి విక్రమ్ మిస్రీ వెల్లడించారు.

## పాక్కు మద్దతు పలికిన దేశాలకు

# ఊహించని షాకిచ్చిన భారతీయ కంపెనీలు!




న్యూఢిల్లీః ప్రస్తుతం భారత్, పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఉద్రికత్తల గురించి తెలిసిందే. రెండు దేశాలు అనధికారిక యుద్ధం చేస్తున్నాయి. ఈ క్రమంలో ఓ రెండు దేశాలు పాకిస్థాన్కు మద్దతు ప్రకటించాయి. ఆ రెండు దేశాలకు భారతీయ ట్రావెలింగ్ కంపెనీలు ఊచించని షాకిచ్చాయి. టర్కీ, అజర్బైజాన్ దేశాలు భారత్కు వ్యతిరేకంగా, పాక్కు మద్దతు తెలపడంతో ఈజీమైట్రిప ె(%జుఖంవవీఎతీఅజూ%) తన కస్టమర్లకు ఒక ముఖ్యమైన ట్రావెల్ అడ్వైజరీని జారీ చేసింది. పర్యాటకులు అత్యవసరమైతేనే టర్కీ, అజర్బైజాన్లను సందర్శించాలని సూచించింది. అజర్బైజాన్, ఉజ్బెకిస్తాన్, టర్కీలకు అన్ని కొత్త ప్రయాణ ఆఫర్లను తాత్కాలికంగా నిలిపివేయాలని నిర్ణయించినట్లు కాక్స్ అండ్ కింగ్స్ తెలిపింది. పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా భారత సాయుధ దళాలు పాకిస్తాన్లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై దాడి చేసి, పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూకాశ్మీర్లోని ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసిన తర్వాత పాకిస్తాన్కు టర్కీ, అజర్బైజాన్ దేశాలు మద్దతు ఇచ్చాయి. భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తత మరింత పెరగడంపై అజర్బైజాన్ ఆందోళనను వ్యక్తం చేస్తోంది. ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ పాకిస్తాన్పై జరిగిన సైనిక దాడులను మేం ఖండిస్తున్నాం, ఇందులో అనేక మంది పౌరులు మరణించారు, గాయపడ్డారు అని అజర్బైజాన్ ఒక ప్రకటనలో పేర్కొంది. "పాకిస్తాన్ ప్రజలకు సంఘీభావం తెలుపుతూ, అమాయక బాధితుల కుటుంబాలకు మేం సంతాపం తెలియజేస్తున్నాం. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం. అన్ని పక్షాలు సంయమనం పాటించాలని, దౌత్య మార్గాల ద్వారా వివాదాన్ని పరిష్కరించుకోవాలని మేం కోరుతున్నాం" అని అజర్బైజాన్ తెలిపింది.
అలాగే టర్కీ స్పందిస్తూ.. నిన్న (మే 6) రాత్రి జరిపిన దాడి పూర్తి స్థాయి యుద్ధ ప్రమాదాన్ని పెంచుతుందని టర్కీ విదేశాంగ మంత్రిత్వ శాఖ మే 7న ఒక ప్రకటనలో పేర్కొంది. పౌరులు పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని దాడులతో పాటు ఇటువంటి రెచ్చగొట్టే చర్యలను మేం ఖండిస్తున్నాం" అని తెలిపింది. ఇలా ఈ రెండు దేశాలు పాకిస్థాన్కు మద్దతుగా మాట్లాడటంతో ఈ రెండు దేశాలకు ట్రావెల్ బుకింగ్లో ఆఫర్ను నిలిపివేశాయి భారతీయ ట్రావెలింగ్ కంపెనీలు.

## పాకిస్థాన్పై బలోచ్ లిబరేషన్ ఆర్మీ దాడులు

### 39 ప్రాంతాల్లో దాడులు చేసినట్లు ప్రకటన

### మంగోచర్ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడి



న్యూఢిల్లీ : దేశం నుంచి తాము విడిపోతామని, స్వాతంత్రం కావాలంటూ బలూచిస్థాన్ ప్రజలు పాకిస్థాన్తో పోరాడుతున్నారు. ఓవైపు భారత్తో ఉద్రిక్తతలు కొనసాగుతుండగానే.. బలూచిస్థాన్ వేర్పాటు వాద సంస్థలు పాక్ సైన్యంపై దాడులు చేస్తున్నాయి. ఇలా ఇరువైపుల నుంచి తమపై దాడి జరుగుతుండగా.. పాక్ అల్లాడిపోతుంది. అయితే ఇదే సరైన సమయం అని బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ భావిస్తోంది. బలూచిస్థాన్ ఇప్పటికే కీలక నగరం క్వెట్టా సహా చాలా ప్రాంతాలను స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అక్కడి నుంచి పాక్ ఆర్మీని తరిమికొట్టినట్లు ఇటీవల పేర్కొంది. తాజాగా మరో బలూచీ మరో కీలక ప్రకటన చేసింది. బలోచిస్థాన్ వ్యాప్తంగా 39 ప్రాంతాల్లో మెరుపు దాడులు చేశామని వెల్లడించింది. బలోచిస్థాన్ ప్రావిన్స్లో గల కాలత్ జిల్లా మంగోచర్ పట్టణాన్ని తాము స్వాధీనం చేసుకున్నట్లు బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) శనివారం ప్రకటించింది. ఈ ఆపరేషన్ ఇలాగే కొనసాగుతోందని స్పష్టం చేసింది. మిలిటరీ కాన్వాయ్లపై దాడులు చేస్తామని హెచ్చరించింది. స్థానికంగా ఉన్న పలువురు పోలీసులను బందీలుగా తీసుకున్నామని ప్రకటనలో పేర్కొంది. పోలీసు స్టేషన్ను తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు చెప్పుకొచ్చింది. రహదారులను సైతం దిగ్బంధించి పాకిస్థాన్కు కుంపటిలా మారింది. ఇటు భారత సైన్యం, అటు బలోచ్ లిబరేషన్ ఆర్మీ మధ్య శత్రుదేశం పాకిస్థాన్ నలిగిపోతోంది. ఏం చేయాలో అర్థం కాక తల్లడిల్లుతోంది. రాజీకి సిద్ధమంటూ ప్రభుత్వంలోని కీలక మంత్రులు ఇప్పటికే క్లారిటీ ఇస్తున్నారు.

సూర్య
హైదరాబాద్
ఆదివారం
11 మే 2025





# అమృత్ పథకంతో రైల్వే స్టేషన్లకు మహర్దశ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రయాణికులకు శుభవార్త! కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 73 రైల్వే స్టేషన్లను ఆధునీకరించడానికి భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. అమృత్ భారత్ పథకం కింద రూ.2,051 కోట్లతో స్టేషన్లలో అత్యాధునిక సౌకర్యాలు రానున్నాయి. కొత్త ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, ఎస్కలేటర్లు, షాపింగ్ కాంప్లెక్సులు, వైఫై వంటి అనేక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ మార్పులు ప్రయాణికులకు మరింత సౌకర్యాన్ని అందించనున్నాయి. మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి చదవండి! ఆంధ్రప్రదేశ్‌లో 73 రైల్వే స్టేషన్లను కేంద్రం అభివృద్ధి చేస్తోంది.. అమృత్ భారత్ పథకం ద్వారా ఈ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే కొన్ని స్టేషన్లలో పనులు మొదలయ్యాయి. రైలు ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ఈ పనులు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ లోని 73 రైల్వే స్టేషన్ల అభివృద్ధికి కేంద్రం రూ.2,051 కోట్లు కేటాయించింది. ఈ మేరకు కాకినాడ జిల్లా తుని రైల్వే స్టేషన్‌లో రూ.19.13 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. అమృత్ భారత్ పథకం కింద ఈ పనులు చేస్తున్నారు. స్టేషన్లో కొత్తగా ఫుట్ ఓవర్ బ్రిడ్జిని కూడా నిర్మిస్తున్నారు. ప్రయాణికుల సౌకర్యం కోసం ఈ పనులు వేగంగా చేస్తున్నారు. కొన్ని పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. మిగిలిన పనులు కొన్ని నెలల్లో పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. తుని రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనుల్లో వేగం పెంచారు.. స్టేషన్ ఆవరణలో చాలా పనులు పూర్తి చేశారు. మిగిలిన పనులను కూడా త్వరగా పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రయాణికుల కోసం స్టేషన్లోని 1, 2 ప్లాట్‌ఫామ్‌లను కలువుతూ కొత్త ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మిస్తున్నారు. దీనికోసం కావాల్సిన ఇనుప సామాగ్రిని సిద్ధం చేశారు. కొండవారిపేట తూము దారి నుంచి బంటా వరకు పునాదులు వేస్తున్నారు. ఈ వంతెనను స్టేషన్‌కు వచ్చే ప్రయాణికులు మాత్రమే ఉపయోగించేలా చూస్తున్నారు. బయటి వ్యక్తులు స్టేషన్‌లోకి రాకుండా ప్రహరీ గోడ కడుతున్నారు.

# నేషన్ ఫస్ట్ అందరి నినాదం కావాలి

● దేశంకోసం అంతా ఏకతాటిపైకి రావడం గొప్ప విశేషం ● ప్రపంచాన్ని పీడిస్తున్న అతిపెద్ద సమస్య ఉగ్రవాదం ● ఉగ్రవాదంపై పోరులో త్రివిధ దళాలకు మద్దతుగా ఉందాం ● భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ శుభపరిణామం ● దేశ సమగ్రతకు ప్రధాని, కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా తెలుగుజాతి అండగా ఉంటుంది ● రాజ్‌భవన్‌లో గవర్నర్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్‌ఫెయిత్ కార్యక్రమానికి హాజరైన సీఎం




ఏపీ స్టేట్ బ్యూరో సూర్య ప్రధాన ప్రతినిధి : మనం ఏ పరిస్థితుల్లో ఉన్నా నేషన్ ఫస్ట్ నినాదంతో దేశాన్ని కాపాడుకోవాల్సి ఉందని, ఏ సమస్య వచ్చినా భారత దేశంలో ఉండే ప్రతి ఒక్కరూ సంఘటితంగా ఉండాల్సిన బాధ్యత అందరిపై ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రపంచ శాంతిని ఉగ్రవాదం పట్టి పీడిస్తోందని, తీవ్రవాదం, ఉగ్రవాదం దేశంలో అనిశ్చిత పరిస్థితులకు, ఆర్థిక ఇబ్బందులకు కారణం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో రాజ్ భవన్‌లో శనివారం గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్ ఫెయిత్ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు.

**పహల్గాంలో మారణకాండ సృష్టించారు**

పహల్గాంలో ఉగ్రవాదులు మారణకాండ సృష్టించారు. ఉగ్రవాదుల కాల్పుల్లో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఇది పర్యాటకులపై జరిగిన దాడి కాదు... దేశ శాంతి సుస్థిరతను దెబ్బతీసే అంశం. మనందరం కులమతాలకు అతీతంగా ముక్తకంఠంతో ఉగ్రదాడిని ఖండించాం. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యుల బాధను ఎవరూ తీర్చలేరు. ఉగ్రవాదుల కాల్పుల్లో మన రాష్ట్రానికి చెందిన ఇద్దరు పర్యాటకులు చనిపోయారు. మన దేశం ఉగ్రవాదంపై పోరాడుతోంది. పహల్గాం కాల్పుల తర్వాత సరిహద్దుల్లో ఐదారు రోజులుగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ సమయంలో మన త్రివిధ దళాలు వీరోచితంగా పోరాడాయి. ఈ పోరాటంలో కొందరు సైనికులు, పౌరులు ప్రాణాలు కోల్పోయారు. యుద్ధంలో మన రాష్ట్రానికి చెందిన వీర సైనికుడు మురళీ నాయక్ ప్రాణాలు వదిలారు. 25 ఏళ్ల వయసులో దేశ రక్షణ కోసం ప్రాణాలు వదిలారు. తన దేహంపై జాతీయ జెండా కప్పుకుని చనిపోతానని చెప్పి వీరోచితంగా పాకిస్తాన్‌తో పోరాడి మురళీనాయక్ చనిపోయారు.

**ప్రజల్ని బాధపెట్టే ఉగ్రవాదాన్ని ఉపేక్షించం**

ఇతర దేశాలను దెబ్బతీసే ఆలోచన భారతదేశం చేయదు. మనదేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటూనే ఎవరైనా మనమీదకు వస్తే గట్టిగా సమాధానమిస్తాం. ప్రజల్ని బాధపెట్టే తీవ్రవాదం, ఉగ్రవాదాన్ని ఎప్పటికీ ఉపేక్షించం. దేశంలోని ప్రతి కులం, ప్రాంతం, మతం దేశంకోసం పని చేస్తామని చెప్పాయి. ప్రజాస్వామ్యంలో విభేధాలు ఉండొచ్చు, అభిప్రాయలు, సిద్ధాంతాలను ఏకీభవించకపోవచ్చు. కానీ రాష్ట్ర, దేశ భవిష్యత్ కోసం ఎప్పుడూ వెనకడుగు వేసిన సందర్భాలు లేవు. మత విద్వేషాలు లేని రాష్ట్రం ఏపీ. అందుకే ఇక్కడ అన్ని మతాల ప్రతినిధులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసుకున్నాం. దేశ రక్షణలో ప్రాణాలు పోగొట్టుకున్న సైనికుల త్యాగాన్ని మనం గుర్తు చేసుకుని సంఘీభావంగా ఉండాలి. భారతదేశం చేసే పోరాటానికి సంఘీభావాన్ని తెలియజేయాలి. సరిహద్దు రాష్ట్రాల్లోని ప్రజలు ఐదారు రోజుల బాంబుల మోతతో ఇబ్బందులు పడ్డారు. చదువుకునే విద్యార్థులు స్వరాష్ట్రాలకు తిరిగొచ్చారు.

**కాల్పుల విరమణ శుభపరిణామం**

శనివారం మధ్యాహ్నం 3.30 గంటలకు భారత్-పాక్ దేశాల ఆర్మీ చీఫ్‌లు మాట్లాడుకుని కాల్పుల విరమణ చేయాలని నిర్ణయించారు. ఈ పిలుపు కూడా ముందు పాకిస్తాన్ నుంచి రావడంతోనే భారత్ అంగీకరించింది. మన దేశానికి యుద్ధం చేయాలనే ఆలోచన లేదు. కానీ ఉగ్రవాదం, తీవ్రవాదంపై రాజీలేని పోరాటం చేస్తామని కేంద్రం తెలిపింది. రెండు దేశాల ప్రతినిధులు 12వ తేదీన సమీక్ష చేసుకుంటామని ప్రకటించాయి. యుద్ధంలో నష్టపోయిన వారందరికీ సంతాపం తెలుపుతూ తీర్మానం చేద్దాం. దేశ సమగ్రతకు ప్రధాని, కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా తెలుగుజాతి, ఏపీ ప్రజలు అండగా ఉంటారు అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

# చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు చర్యలు భేష్

● చిన్నారులను పోషకాహార లోపం నుండి సంపూర్ణ పోషణ వైపుకి నడిపిస్తున్న ఏపీ ● చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో తూర్పుగోదావరి జిల్లాను అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్న కలెక్టర్ పి. ప్రశాంతిని అభినంధించిన మంరతి ● గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు కృషి చేస్తున్నఅంగన్ వాడీల పనితీరు భేష్ ● పోషకాహార లోపం ఉన్న చిన్నారులకు క్రమం తప్పకుండా ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పోషకాహార లోపం, ఆర్థికపరమైన ఇబ్బందులు, తల్లిదండ్రుల్లో సరైన అవగాహన లేమి, బలవర్ధకమైన ఆహారం అందకపోవడం తదితర కారణాలతో సరైన రీతిలో ఎదగని చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యం కోసం చిన్నారి ఆరోగ్యం కార్యక్రమం రూపొందించడం శుభ పరిణామం అని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.. శనివారం రాజమహేంద్రవరంలోని శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో గెయిల్ లిమిటెడ్ కంపెనీ వారి కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)నిధులతో ఏర్పాటు చేసిన చిన్నారి ఆరోగ్యం కార్యక్రమ ప్రారంభోత్సవంలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం లో భాగంగా చిన్నారి ఆరోగ్యంపోస్టర్ ను ఆవిష్కరించారు. అంగన్వాడీ ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్ల ను సందర్శించి, అక్కడి పదార్థాలను రుచి చూశారు. అనంతరం ఈనెలాఖరున పదవీ విరమణ చేయనున్న జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి కె విజయ కుమారి ని సన్మానించారు. కార్యక్రమం చివర్లో బాలింతలకి శ్రీమంతం, చిన్నారులకు గ్రాడ్యుయేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే తొలిసారిగా తూర్పుగోదావరి జిల్లాలో ఏర్పాటు చేసిన ఈ తరహా కార్యక్రమం ద్వారా రాష్ట్రానికి ఆదర్శం గా (రోల్ మోడల్) గా నిలవాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు రాష్ట్రంలో అన్ని చోట్లా జరగాలని ఆకాంక్షించారు. ఆరోగ్య సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. తూర్పుగోదావరి జిల్లాలో 6 నెలల వయస్సు నుండి ఆరేళ్ల వయసు గల దాదావు 74,238 మంది చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యానికి కృషి చేయడం సంతోషకరమని మంత్రి దుర్గేష్ అన్నారు. అందులో 1438 మంది చిన్నారులు ఇతత్రతా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని వారి కోసం చిన్నారి ఆరోగ్యం పేరుతో ఒక కార్యక్రమం ఏర్పాటు చేసి, తద్వారా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి,సామాజిక బాధ్యతతో ఆయా చిన్నారులను పోషకాహార లోపం నుండి సంపూర్ణ పోషణ వైపుకి నడిపించేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసిన ప్రతి ఒక్కరి కృషిని మంత్రి కందుల దుర్గేష్ కొనియాడారు. ప్రత్యేకించి విభిన్న కారణాలతో బలవర్థక బాలలుగా ఎదగలేకపోయిన చిన్నారులను పోషకాహార లోపం నుండి సంపూర్ణ పోషణ వైపుకి నడిపిస్తూ రాష్ట్రంలోనే తూర్పుగోదావరిని ఆదర్శ జిల్లాగా నిలబెట్టేందుకు ప్రయత్నం చేస్తున్న కలెక్టర్ పి. ప్రశాంతిని మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. సామాజిక బాధ్యతతో ఇంతటి మహత్తర కార్యక్రమం చేపట్టేందుకు ఆర్థిక సహకారం అందించిన గెయిల్ యాజమాన్యాన్ని ప్రశంసించారు. ప్రత్యేక పోషకాహార విలువలున్న ఆహార కిట్ ను ప్రతి నెలా చిన్నారులకు అందజేయాలన్న గెయిల్ యాజమాన్యం ఉద్దేశం మంచిదన్నారు. బాలమిత్రల ద్వారా చిన్నారుల డేటాను రూపొందించడం తద్వారా సమగ్ర కార్యక్రమంగా రూపొందించడం అభినందనీయమన్నారు. తమ ఇబ్బందులను అధిగమించి క్షేత్రస్థాయిలో చిన్నారుల ఆరోగ్యమే ముఖ్యంగా, అంగన్ వాడీకి వచ్చే బాలలను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో నిరంతరం కృషి చేస్తున్న అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్లను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ శిశువు శారీరక, మానసిక అభివృద్ధి కి కీలకమైన తొలిదశలో వారి భద్రత, ఆరోగ్య సంరక్షణకు ప్రాముఖ్యతనివ్వాలని సూచించారు.మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణలో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి దుర్గేష్ వివరించారు. గర్భవతులు, బాలింతలకు పోషక విలువలున్న ఆహారాన్ని అందిస్తున్నామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.పిల్లల ఆరోగ్యంలో సమస్యలు, వయస్సుకు తగ్గ బరువు లేకపోవడం, పోషకాహారలోపంతో బాధపడుతున్న చిన్నారులను గుర్తించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో కృషి చేయాలని సూచించారు. ప్రమాదకరమైన హెచ్ఐవి బారిన పడిన పిల్లలకి సరైన పోషక ఆహారం అందజేస్తే వారి జీవిత కాలం పొడిగించడం సాధ్యం అవుతుందని తెలిపారు.. క్రమం తప్పకుండా పోషకాహార లోపం ఉన్న చిన్నారులకు ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇది ఒక ప్రభుత్వ కార్యక్రమంగా మాత్రమే కాకుండా సామాజిక బాధ్యత తో కూడినదిగా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యత తీసుకోవాల్సిన ఆవశ్యకత ను వివరించారు. ఉద్యోగులు ఒక బాధ్యతతో విధి నిర్వహణలో భాగస్వాములు కావాలని పిలుపు ఇచ్చారు.. ఇందులో ప్రజలని, స్వచ్ఛంద సంస్థలను కూడా భాగస్వామ్యం చెయ్యాలని మంత్రి సూచించారు. సమాజంలో ఆరోగ్య వంతమైన పిల్లలు తయారైతేనే ఆరోగ్యవంతమైన సమాజం ఉంటుందన్నారు. స్త్రీ,శిశు సంక్షేమం, వైద్య శాఖలకు చెందిన అధికారులు అంతా కలిసి చేస్తున్న కార్యక్రమం సత్ఫలితాలిస్తోందన్నారు. ఈ క్రమంలో ప్రతి ఒక్కరూ ఉద్యోగానికి, జీతానికి సంబంధం లేకుండా కష్టపడుతున్నారని కొనియాడారు. జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ.. సమాజంలో ఎవరైతే ఆరోగ్య ప్రయోజనాలు పొందలేక పోతున్నారో, సరైన పోషక విలువలు కలిగిన ఆహారం పొందలేక పోతున్నారో అటువంటి వారిని గుర్తించి అందుకు అనుగుణంగా తగిన అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. పిల్లల ఆరోగ్యం, పోషక విలువలు పెంచే దిశగా తల్లితండ్రులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ను ఇందులో భాగస్వామ్యం చెయ్యాలనే లక్ష్యం దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు.. గతంలో జిల్లాలో విజయవంతంగా చేపట్టిన బంగారు కొండ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలనే ఉద్దేశం తో చిన్నారి ఆరోగ్యం కార్యక్రమం రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. పోషక విలువలతో కూడిన ఆహారం అందించడం, తల్లితండ్రులు తీసుకోవలసిన జాగ్రత్త ల పై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.అతితీవ్ర పోషకాహార లోపం ఉన్న 6 నెలల నుండి 6 సంవత్సరముల వరకు ఉన్న పిల్లల తో పాటుగా క్షయ, హెచ్ ఐ వి పాజిటివ్, సికిల్ సెల్ అనీమియా, తలసీమియా, తదితర వ్యాదులతో బాధపడుతున్న పిల్లలకు కూడా చిన్నారి ఆరోగ్యం కిట్లు అందిస్తూ వారి ఆరోగ్య పర్యవేక్షణ కోసం ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో 1448 అతితీవ్ర పోష కాహారం లోపం ఉన్న పిల్లలు, 95 మంది తీవ్ర అనారోగ్యము తో బాధపడుతున్న పిల్లలు అందరికి బాలమిత్ర లను గుర్తించి చిన్నారి ఆరోగ్యం పిల్లలతో వారిని మ్యాపింగ్ చేయడం జరిగిందన్నారు. బాలమిత్రలు ప్రతి బుధవారం చిన్నారి ఆరోగ్యం పిల్లలను సందర్శించి వారి ఎత్తు, బరువు, ఆరోగ్యస్థితిని పరీక్షించి ఆ వివరాలు చిన్నారి ఆరోగ్య యాప్ లో అప్లోడ్ చేస్తారు. నెలకు ఒకసారి పోషాహారం కిట్స్ పంపిణి చెయ్యడం, వారి ఆరోగ్య వివరాలు అప్లోడ్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# అన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల్లో జన ఔషధి మందుల షాపులు

● నాణ్యమైన జనరిక్ మందులను అతి తక్కువ రేట్లకు అందించడం లక్ష్యం ● లాభాపేక్ష లేని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా నిర్వహణ ● ఏరియా, జిల్లా ఆసుపత్రుల్లోనూ ప్రవేశం పెట్టాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పెద్ద సంఖ్యలో ప్రభుత్వ ఆసుపత్రులకొచ్చే రోగుల ప్రయోజనార్ధం నాణ్యమైన జనరిక్ మందులను అతి తక్కువ ధరలకు అందించడానికి అన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల్లో జన ఔషధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయంపై సమీక్షానంతరం ఆరోగ్య మంత్రి సత్య కుమార్ యాదవ్ అ విషయాలను వెల్లడించారు. జిజిహెచ్ లలో ప్రస్తుతం జనరిక్ మెడికల్ షాపుల నిర్వాహకులు కొన్ని సందర్భాల్లో 50 నుండి 600 శాతం మేరకు లాభాలతో ఈ మందుల్ని విక్రయిస్తున్నారు. ప్రస్తుతం 16 జిజిహెచ్ లలో 23 ప్రైవేట్ జనరిక్ మెడిసిన్ స్టోర్లు ఉన్నాయి. నంద్యాల జిజిహెచ్ లో మాత్రం ఇలాంటి స్టోర్ లేదు. ప్రభుత్వాసుపత్రుల్లో జనరిక్ మందుల షావుల్ని నిర్వహించడానికి లాభాపేక్షలేని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతిపాదనకు మంత్రి ఆమోదం తెలిపారు

**ప్రస్తుత వ్యవస్థలో లోపాలు**

జనరిక్ మందుల తయారీ మరియు వాటి ధరలను నిర్ణయించడంలోని లోపాల్ని ఉపయోగించుకుని ప్రస్తుతం అమ్మకందారులు భారీ లాభాలతో రోగులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ప్రస్తుతం 16 జిజిహెచ్ లలో పనిచేస్తున్న జనరిక్ మెడిసిన్ రిటైలర్లు జనరిక్ ఔషధాల తయారీ, ధరల నిర్ణాయక విధానంలోని లొసుగులను ఉపయోగించుకుంటూ రోగులను దోపిడీ చేస్తున్నారు. దీనికి తోడు ఈ వ్యవస్థపై తగిన నియంత్రణ లేకపోవటం వారికి అనుకూలంగా మారింది. జనరిక్ ఔషధాల తయారీదారులు తమ ఉత్పత్తులపై అధిక ఎంఆర్ పి (గరిష్ట రిటైల్ ధర)ని ముద్రించి సరఫరా చేయడాన్ని అమ్మకందారులు స్వంత ప్రయోజనాలకు వాడుకుంటున్నారు. దీంతో రిటైలర్లు వివిధ మందులపై వివిధ ప్రదేశాలలో తమ ఇష్టానుసారం డిస్కౌంట్లను అందిస్తున్నారు. ఈ ప్రక్రియలో వారు 50% నుండి 600% వరకు భారీ లాభాలను ఆర్జిస్తున్నారు. అంతేకాక వారు అవసరమైన జనరిక్ ఔషధాలలో కేవలం 30% నుండి 40% వరకు మాత్రమే అందుబాటులో ఉంచుతున్నారు. అధిక లాభార్జనను నిరోధించడంతో పాటు ప్రిస్క్రిప్షన్ లేకుండా మందుల అమ్మకాలను నిరోధించే తప్పనిసరి బిల్లింగ్ వ్యవస్థ అమలులో లేదు. అటువంటి జనరిక్ ఔషధాల నాణ్యత విషయంలో నియంత్రణ లేకపోవటం కూడా ఆందోళన కలిగించే మరో అంశం. ప్రస్తుతం ఉన్న 23 జనరిక్ దుకాణాలను స్వయం సహాయక బృందాలు మరియు ఇతర సంఘాలకు కేటాయించినప్పటికీ, ప్రైవేట్ వ్యక్తులు వాటిని భారీ లాభాలతో నడుపుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత వ్యవస్థలోని లోపాలను పరిష్కరించి, దేశవ్యాప్తంగా రోగులకు సరసమైన ధరలకు నాణ్యమైన జనరిక్ ఔషధాలను సరఫరా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం 'ప్రధాన మంత్రి-భారతీయ జన ఔషధి పరియోజన' (పిఎం-బిజెపి)ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద, భారత ప్రభుత్వ ఔషధాల శాఖ జన ఔషధి దుకాణాలకు సరఫరా చేయడానికి



ముద్రించిన ప్రామాణిక గరిష్ట విక్రయ ధరతో జనరిక్ ఔషధాలను కొనుగోలు చేస్తుంది. వీటిని 15% లాభ మార్జిన్తో మాత్రమే జన ఔషధి కేంద్రాలు విక్రయిస్తాయి. ఇది రోగులకు భారీగా ప్రయోజనం చేకూరుస్తుంది. ప్రతి అమ్మకాన్ని కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేసిన ప్రత్యేక సాఫ్ట్వేర్లో నమోదు చేయాలి. తద్వారా రిటైలర్లు జనరిక్ ఔషధాల అమ్మకపు ధరలను మార్చటానికి వీలుండదు. చాలా అరుదైన సందర్భాలలో తప్ప జన ఔషధి దుకాణదారులు ఖరీదైన బ్రాండెడ్ మందులను విక్రయించరు. సంబంధిత అధికారుల ఆమోదంతో కొన్ని వ్యాధులకు జనరిక్ మందులు అందుబాటులో లేనప్పుడు మాత్రమే బ్రాండెడ్ మందులను విక్రయిస్తారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల్లో ప్రవేశపెట్టబోయే ఈ జన ఔషధి కేంద్రాలకు సంబంధించి ఇండియన్ రెడ్క్రస్ సొసైటీ తగు అనుమతులు పొందాల్సి ఉంటుంది.

## జాతీయ రక్షణ నిధికి ఒక నెల వేతనం విరాళం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జాతీయ రక్షణ నిధికి ఆంధ్రప్రదేశ్ శాసనసభ గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు తన ఒక నెల వేతనాన్ని విరాళంగా అందజేశారు. ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా ఈ విరాళాన్ని ఆయన జమ చేశారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ మన దేశ సాయుధ దళాలు ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు చేస్తున్న ధైర్యసాహసాలు ప్రతి భారతీయునిలో గర్వాన్ని కలిగించే అంశం. దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న వీర జవాన్లకు నా వంతుగా సంఘీభావంగా నా నెలవేతనాన్ని జాతీయ రక్షణ నిధికి విరాళంగా ఇచ్చాను. ఉగ్రవాద నిర్మూలనలో సాయుధ దళాలు ప్రదర్శిస్తున్న ధైర్యసాహసాలు దేశ ప్రజలందరికీ గర్వకారణంగా నిలుస్తున్నాయి అని అన్నారు.

## నేడు మురళీ నాయక్ అంత్యక్రియలు

**హాజరుకానున్న పవన్, లోకేష్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పాక్ సైన్యంతో వీరోచితంగా పోరాడి అమరుడైన మురళీ నాయక్ భౌతికకాయానికి రేవు అతడి స్వగ్రామమైన సత్యసాయి జిల్లా కళ్లితండా లో అధికారిక లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నారు..ఈ అంతిమయాత్రలో ఏపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ పాల్గొననున్నారు..కాగా, మురళీ నాయక్ తల్లిదండ్రులు శ్రీరామ్ లలిత భాయ్ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని పవన్ కల్యాణ్ కార్యాలయం నుండి సమాచారం అందజేశారు. కాగా మహరాష్ట్ర డిప్యూటీ సిఎం షిండే నేడు మురళీ నాయక్ కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు.. అలాగే వారి కుటుంబాన్ని ప్రభుత్వ తరువున ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కాగా, మురళీ బౌతిక కాయం నేటి సాయంత్రం అతడి స్వగ్రామమైన కళ్లితండాకు రానుంది.

## నెల జీతం విరాళంగా ఇచ్చిన బాలయ్య



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా జమ్మూ కశ్మీర్ యుద్ధ భూమిలో పోరాడుతూ అసువులు బాసిన తెలుగు జవాన్ మురళీ నాయక్‌కు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అండగా నిలిచారు. జవాన్ కుటుంబానికి తన వంతుగా ఆర్థిక సాయం అందజేశారు. ఒక నెల జీతాన్ని మురళీనాయక్ కుటుంబానికి ఇస్తున్నట్లు ప్రకటించారు ఎమ్మెల్యే. సోమవారం మురళీ నాయక్ స్వగ్రామానికి ఎమ్మెల్యే బాలయ్య వ్యక్తిగత కార్యదర్శులు వెళ్లనున్నారు. ఈ సందర్భంగా జవాన్ కుటుంబ సభ్యులను పరామర్శించి.. ఆపై బాలయ్య ప్రకటించిన నగదును వారికి అందిజేయనున్నారు. మరోవైపు ఆపరేషన్ సిందూర్‌లో వీరమరణం పొందిన ఆర్మీ జవాన్ మురళీనాయక్ మృతదేహం బెంగుళూరు ఎయిర్‌పోర్టుకు చేరుకుంది. ఈరోజు సాయంత్రం జవాన్ స్వస్థలం గోరంట్ల మండలం కల్లితండాకు పార్థివదేహం చేరుకోనుంది. బెంగళూరు ఎయిర్ పోర్టులో మురళీ నాయక్ భౌతికకాయానికి మంత్రి సవిత నివాళులర్పించారు. విమానాశ్రయం నుంచి జవాన్ భౌతికకాయాన్ని స్వయంగా మంత్రి సవితతో పాటు, సత్యసాయి జిల్లా అధికారులు స్వగ్రామానికి తీసుకువస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దు కొడికొండ చెక్‌పోస్టు నుంచి జవాన్ భౌతికకాయాన్ని భారీ ర్యాలీతో స్వగ్రామం వరకు తీసుకెళ్లేందుకు పెద్ద ఎత్తున స్థానికులు తరలివస్తున్నారు.

## మహానాడుపై పునరాలోచన



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మహానాడు పై టీడీపీ పునరాలోచనలో పడింది. ఆపరేషన్ సింధూరతో దేశ వ్యాప్తంగా పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. ఉగ్ర శిబిరాలే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సక్సెస్ అయింది. భారత్ నిర్ణయానికి పార్టీలకు అతీతంగా అందరూ మద్దతుగా నిలిచారు. ఆ తరువాత సరిహద్దు రాష్ట్రాల్లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతు న్నాయి. డ్రోన్లతో, మిసైల్లతో భారత్ లోని పలు నగరాల పైన దాడికి పాక్ చేస్తున్న ప్రయత్నాలను భారత్ సమర్ధవంతంగా తిప్పి కొడుతోంది. ఇదే సమయంలో ఏపీ సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం దిశగా మంత్రాంగం చేస్తున్నారు. ఆపరేషన్ సింధూర్ తో సరిహద్దుల్లో ఉద్రిక్తత పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఇండియన్ ఆర్మీకి ప్రజలంతా మద్దతుగా నిలుస్తున్నారు. ఇదే సమయంలో కూటమి ప్రభుత్వం ఏపీలో అధికారంలోకి వచ్చిన తరువాత టీడీపీ తొలి మహానాడుకు సిద్దమైంది. వ్యూహాత్మకంగా కడపలో ఈ సారి మహా నాడు నిర్వహణకు ఎంపిక చేసారు. ఈ మేరకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 27,28,29 తేదీల్లో నిర్వహణకు నిర్ణయించారు. కాగా, ఇప్పుడు దేశం మొత్తం యుద్ధ వాతావరణంలో ఉన్న ఈ సమయంలో పార్టీ మహానాడు ఘనంగా నిర్వహించటం సరి కాదనే అభిప్రాయం టీడీపీ సీనియర్ల నుంచి వినిపిస్తోంది. దీంతో, మహానాడు పై పార్టీ పునరాలోచనలో పడింది.

కాల్పుల విరమణ : అయితే శనివారం సాయంత్రం నుంచి ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ కు అంగీకారం కుదరండంతోపాటు ఆధివారం చర్చలు జరగనున్నాయి. ఈ చర్చలు సఫలం అయితే, మహానాడు నాటికి యుద్ధ వాతావరణ ఉండే అవకాశాలు లేవు. అయితే అప్పటి పరిస్థితులను బట్టి పార్టీ నిర్ణయం తీసుకుంటుందని చెబుతున్నారు.

## మాజీ మంత్రి విడదల రజిని ప్రధాన అనుచరుడు శ్రీకాంత్ రెడ్డి అరెస్టు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రదాన ప్రతినిది : ఇప్పటికే వరుస కేసులను ఎదుర్కొంటున్న మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత విడదల రజనికి తాజాగా మరో షాక్ తగిలింది. ఆమె ప్రధాన అనుచరుడు శ్రీకాంత్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఆమె కారు ఆపి, శ్రీకాంత్ రెడ్డిని అరెస్ట్ చేశారు. మాజీ మంత్రి కారులో ఉన్న శ్రీకాంత్ను తీసుకెళ్లడానికి పోలీసులు యత్నించారు. దీంతో పోలీసులకు విడదల రజనికి తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. అసలు ఏ కేసులో అరెస్టు చేస్తున్నారో చెప్పాలని ఆమె పోలీసులను కోరారు. దాంతో మీ పైన కూడా కేసు పెడతానంటూ పోలీసు అధికారి ఆమెను హెచ్చరించిన వీడియో వైరల్ అవుతోంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇక, ఇప్పటికే విడదల రజనిపై ఏసీబీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. వైసీపీ ప్రభుత్వ హయాంలో మంత్రిగా ఉన్న సమయంలో స్టోన్ క్రషర్ యాజమాన్యాన్ని బెదిరించి అక్రమంగా డబ్బులు వసూలు చేశారని ఆమెపై అభియోగాలు ఉన్నాయి.

## వీరజవాన్ మురళి నాయక్‌కి మహారాష్ట్ర ప్రభుత్వం అండ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రదాన ప్రతినిది : వీరజవాన్ మురళి నాయక్ మహారాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని మహారాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి ఉదయ్ సమత్ పేర్కొన్నారు. శనివారం గోరంట్ల మండలంలోని గుమ్మయ్యగారి పల్లి కల్లి తండాలోని దేశం కోసం ప్రాణాలర్పిచ్చిన వీర జవాన్ అగ్నివీర్ మురళి నాయక్ ఇంటిని సందర్శించి చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించి, మురళి నాయక్ తల్లి తండ్రి శ్రీరామ్ నాయక్ జ్యోతి బాయి లనుపరామర్శించి ఓదార్చారు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏకనాథ్ సిందే చరవాణి ద్వారా మురళి నాయక్ తల్లీ తండ్రిలను పరామర్శించి, మీ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలియజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మహారాష్ట్ర ప్రభుత్వం వారి కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. మహారాష్ట్రలో వారు నివసించిన ప్రదేశంలో విగ్రహం ఏర్పాటు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. మహారాష్ట్ర కు వలస వచ్చి వీర జవాన్ మురళి మురళి నాయక్ కుటుంబం నివాసం నివాసం ఉన్నదని తెలిపారు. వారి ఆత్మ శాంతి కలగాలని ప్రార్థించారు.

సూర్య
హైదరాబాద్
ఆదివారం
11 మే 2025



suryachitramagazine@gmail.com

సూర్య సినిమా

# ట్రిపుల్ఆర్కి సీక్వెల్ ఉందా..లేదా?



కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు, ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ సమ్మర్ సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ #సింగిల్. కేతిక శర్మ, ఇవానా కథానాయికలుగా నటించారు. వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మించారు. ఈ సందర్భంగా వెన్నెల కిషోర్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**సింగిల్ సినిమాలో మీ క్యారెక్టర్ కి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. సెకండ్ హీరో మీరే అనే రివ్యూస్ కూడా వచ్చాయి. ఎలా అనిపిస్తుంది?**

మనం చికెన్ బిర్యాని తిన్నప్పుడు అప్పుడప్పుడు లివర్ పీస్ వస్తుంది. అది బిర్యాని కి ఒక టేస్ట్ ని తీసుకొచ్చిందనే ఫీలింగ్ వస్తుంది. ఇందులో నా క్యారెక్టర్ కూడా అలాంటిదే(నవ్వుతూ)

**మీరు తప్పితే మరో ఆప్షన్ లేదని డైరెక్టర్ చెప్పారు?**

డైరెక్టర్ రాజ్ చాలా మంచి పర్సన్. శ్రీ విష్ణు చాలా స్పాంటేనియస్ గా డైలాగ్స్ ని ఇంప్రవిజ్ చేసేస్తారు.

## # సింగిల్లో అరవింద్ క్యారెక్టర్ చేయడం నా అదృష్టం

దానికి పక్కన అంతే స్పాంటేనియస్ గా రియాక్షన్ ఇచ్చే యాక్టర్ ఉండాలి. అలాంటి స్పాంటేనియస్ క్యారెక్టర్ కి నేనైతే కరెక్ట్ అని డైరెక్టర్ భావించారు. అందుకే శ్రీ విష్ణు ఉండే ఫ్రేంలో వెన్నెల కిషోర్ ఉండాలని ఆయన ముందే ఫిక్స్ అయ్యారు. ఈ సినిమా కథ విన్నప్పుడే చాలా హిలేరియస్ గా అనిపించింది. భాను నందు ఈ కథ చెప్పినప్పుడు చాలా ఎంజాయ్ చేశాను. అదే ఎంటర్టైన్మెంట్ స్క్రీన్ మీదకు వచ్చింది. సినిమాని థియేటర్స్ లో చాలా ఎంజాయ్ చేస్తున్నారు. నిజంగా నా సినిమా నేను స్క్రీన్ మీద చూసుకోలేను. కానీ ఈ సినిమా థియేటర్లో ఆడియన్స్ తో కలిసి చూసినప్పుడు ఆడియన్స్ రెస్పాన్స్ నాకు చాలా ఆనందం ఇచ్చింది.

**కామెడీ పాత్రల్లో కొత్తదనాన్ని ఎంచుకోవడానికి మీరు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటారు?**

నిజానికి కామెడీ పాత్రలని ఎంచుకునే అంత వెర్సటాలిటీ ఇప్పుడు లేదు. ముందు రైటర్స్ని మనం చాలా ఎంకరేజ్ చేయాలి. రైటర్స్ కొత్త కొత్త ఆలోచనలతో వస్తేనే కామెడీ పాత్రలు కూడా కొత్త వస్తాయి. చాలా సార్లు మనకి రెగ్యులర్ పాత్రలే వస్తుంటాయి. కానీ దాన్ని మనం ఓన్ చేసుకొని అందులోనే ఏదో ఒక యూనిక్నెస్ని ప్రజెంట్ చేసేలా ప్రయత్నం చేస్తుంటాను. నావల్ల ఒక సీన్ ముందుకెళ్లడం నాకు గొప్ప ఆనందం ఇస్తుంది.

**బేసిగ్గా ఎలాంటి పాత్రలు చేయడానికి ఆసక్తి చూపిస్తారు?**

మన ప్రపంచం కానీ ఒక ప్రపంచంలోకి ఎంటర్ అయ్యి అక్కడ అలరించే పాత్రలు చేయడం నాకు ఇష్టం. ఉదాహరణకు గీతగోవిందం అమీతుమీ చిత్రాల్లో చేసిన పాత్రలు నాకు బాగా ఇష్టం.

**ఇప్పుడున్న కాలంలో కామెడీ పండించడం ఎంత ఛాలెంజ్?**

వెరీ చాలెంజ్ ఇప్పుడు కంటెంట్ విపరీతంగా అన్ని ప్లాట్ఫామ్స్ లోనూ ఉంది. రీల్స్ ఓపెన్ చేస్తేనే బోలెడు కామెడీ వీడియోలు కనిపిస్తాయి. థియేటర్స్కి వచ్చి ఆడియన్స్ ఎంజాయ్ చేయాలంటే అంతకుమించి ఇవ్వగలగాలి. అలాంటి క్యారెక్టర్ కుదరాలి. అవన్నీ కుదరడం వెరీ బిగ్ చాలెంజ్.



టాలీవుడ్ స్టార్ హీరోలు రామ్ చరణ్, ఎన్టీఆర్ తొలి సారి కలిసి నటించిన యాక్షన్ డ్రామా RRR. జక్కన్న తెరకెక్కించిన ఈ మూవీ ప్రపంచ వ్యాప్తంగా సంచలనాలు సృష్టించింది. హాలీవుడ్ దిగ్గజ దర్శకులు జేమ్స్ కెమెరాన్, స్టీవెన్ స్పీల్ బర్గ్, స్టార్ వార్స్ డైరెక్టర్ జె.జె.అబ్రహం ఈ మూవీతో పాటు దర్శకుడు రాజమౌళి, హీరోలు రామ్చరణ్, ఎన్టీఆర్లపై ప్రశంసల వర్షం కురిపించారు. మరీ ముఖ్యంగా రామ్ చరణ్ ఇంట్రోతో పాటు ఎన్టీఆర్ ఎనిమల్ ఎంట్రీపై ప్రశంసలు కురిపించారు. స్టార్ వార్స్ డైరెక్టర్ జె.జె. అబ్రహం అయితే మరో అడుగు ముందుకేసి ఎన్టీఆర్తో సినిమాకు తాను రెడీ అంటూ స్టేట్మెంట్ ఇచ్చారు. హాలీవుడ్ ప్రముఖులని మెప్పించి వారి ప్రశంసల్ని సొంతం చేసుకున్న RRR వరల్డ్ వైడ్గా రూ.1300 కోట్లకు పైనే రాబట్టి రామ్చరణ్, ఎన్టీఆర్ల కెరీర్లో అత్యధిక వసూళ్లని రాబట్టిన పాన్ ఇండియా మూవీగా నిలిచి సంచలనం సృష్టించింది. రామ్ చరణ్ ఈ మూవీతో గ్లోబల్ స్టార్గా మారిపోయారు. హాలీవుడ్ డైరెక్టర్ల దృష్టిని ఆకర్షించారు. ఎన్టీఆర్ కూడా ఈ సినిమాతో తన మార్కెట్ని పెంచుకుని దిగ్గజ హాలీవుడ్ డైరెక్టర్ల ఆఫర్లు ఇచ్చే స్థాయికి చేరిపోయారు. ఇదిలా ఉంటే ఈ మూవీకి సీక్వెల్ ఉంటుందని అప్పట్లో వార్తలు షికారు చేయడం దానికి టీమ్ నుంచి ఎలాంటి కౌంటర్ లేకపోవడం, సీక్వెల్ ఉంటుందని ఇండైరెక్ట్గా ఇంట్ ఇవ్వడంతో అంతా సీక్వెల్ ఉంటుందని ఫిక్స్ అయ్యారు. తాజాగా RRR సీక్వెల్పై సోషల్ మీడియా వేదికగా వరుస కథనాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం జక్కన్న సూపర్ స్టార్ మహేష్ బాబుతో భారీ పాన్ వరల్డ్ మూవీని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. దాదాపు వెయ్యి కోట్ల భారీ బడ్జెట్తో రూపొందుతున్న ఈ మూవీకి ప్రముఖ హాలీవుడ్ టెక్నీషియన్స్ వర్క్ చేస్తున్నారు. గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్గా నటిస్తున్న ఈ మూవీ షూటింగ్ రాకెట్ స్పీడుతో సాగుతోంది. అయితే ఈ మూవీ తరువాత రాజమౌళి RRR సీక్వెల్ని ప్రారంభిస్తాడని తాజాగా ప్రచారం జరుగుతోంది.

## ‘వీర చంద్రహాస’ ట్రైలర్ లాంచ్

కంచి కామాక్షి కోల్కతా కాళీ క్రియేషన్స్ బ్యానర్పై ఎమ్వీ రాధాకృష్ణ తెలుగులో విడుదల చేస్తున్న కన్నడ చిత్రం ‘వీర చంద్రహాస’. మంచి టేస్ట్ ఉన్న ప్రొడ్యూసర్గా రాధాకృష్ణకు గుర్తింపు ఉంది. గతంలో శివరాజ్ కుమార్ నటించిన ‘వేద’, ప్రజ్వల్ దేవరాజ్ నటించిన ‘రాక్షస’ చిత్రాలను తెలుగులో రిలీజ్ చేసిన ఆయన.. తాజాగా ‘వీర చంద్రహాస’ తెలుగు రైట్స్ను దక్కించుకున్నారు. అతి త్వరలో తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. కేజీయఫ్, సలార్ లాంటి యాక్షన్ చిత్రాలకు సంగీతం అందించి మ్యూజిక్ డైరెక్టర్గా ఒక సంచలనం సృష్టించిన రవి బస్రూర్.. ‘వీర చంద్రహాస’ చిత్రంతో దర్శకుడిగా కూడా సత్తా చాటుతున్నారు. ఆయన దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ కీలక పాత్ర పోషించగా, శిథిల్ శెట్టి, నాగశ్రీ జివిస్, ప్రసన్న శెట్టిగార్ మందార్తి, ఉదయ్ కడబాల్, రవీంద్ర దేవాడిగ, నాగరాజ్ సర్వెగర్, గుణశ్రీ ఎం నాయక్, శ్రీధర్ కాసర్కోడు, శ్వేత అరెహోల్, ప్రజ్వల్ కిన్నాల్ ప్రధాన పాత్రలు పోషించారు.



కన్నడ అగ్ర నిర్మాణ సంస్థ హొంబలే ఫిల్మ్స్ సమర్పణలో ఓంకార్ మూవీస్ బ్యానర్పై ఎన్ ఎస్ రాజ్కుమార్ నిర్మించారు. ఏప్రిల్ 18న కన్నడలో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ టాక్ను సొంతం చేసుకుంది. దీంతో ఈ మూవీ తెలుగు రిలీజ్ కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. శుక్రవారం ఈ మూవీ తెలుగు వెర్షన్ ట్రైలర్ను మాస్ కా దాస్ విశ్వక్ సేన్ సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మాట్లాడుతూ “వీర చంద్రహాస’ టైటిల్తో పాటు ట్రైలర్ కూడా చాలా ఇంట్రెస్టింగ్గా ఉంది. రవి బస్రూర్ మల్టీ టాలెంట్ ఉన్న వ్యక్తి. ఇప్పటి వరకు ఆడియెన్స్ను తనదైన సంగీతంతో అలరించగా, డైరెక్టర్గా గానూ తానెంటో ప్రూవ్ చేశారు. ఎమ్వీ రాధాకృష్ణ గారు ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తుండటం చాలా ఆనందంగా ఉంది. టీమ్ అందరికీ ఆల్ ద బెస్ట్’ అని చెప్పారు.

## జూన్ 6న ‘బద్మాషులు’

మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి, మురళీధర్ గౌడ్ లీడ్ రోల్స్ లో శంకర్ చేగూరి దర్శకత్వంలో రూపొందున్న హిలేరియస్ ఎంటర్టైనర్ ‘బద్మాషులు’. తార స్టోరీ టెల్లర్స్ బ్యానర్ పై బి. బాలకృష్ణ, సి.రామ శంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఈ సినిమా ఫస్ట్ లుక్ మరియు టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న బద్మాషులు చిత్రం జూన్ 6న థియేటర్స్ లో గ్రాండ్ గా విడుదల కాబోతోంది. దీపా ఆర్ట్స్ ఈ సినిమాను థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి, మురళీధర్ గౌడ్ పాత్రలు విశేషంగా, రూరల్ రూటెడ్ కథ, కథనం, కామెడీ చాలా ఆర్గానిక్ గా ఈ చిత్రాల్లో ఉండబోతున్నాయి, డైరెక్టర్ శంకర్ చేగూరి టేకింగ్ చాలా రిఫ్రెషింగ్ గా అన్ని వర్గాల ఆడియన్స్ కు కనెక్ట్ అయ్యే విధంగా ఉండబోతోంది. ఇది మన ఊరి కథ అనే విధంగా ఈ చిత్రంలో పాత్రలు చాలా సహజంగా ఉంటాయి, డైరెక్టర్ శంకర్ చేగూరి వంద శాతం జనాలను రెండు గంటలు నవ్వించాలి అనే ఉద్దేశ్యంతో బద్మాషులు చిత్రాన్ని తెరకెక్కించారు.



## హిట్3 ని ఆడియన్స్ బిగ్ మాస్ కమర్షియల్ లా సెలబ్రేట్ చేసుకోవడం హ్యాపీగా ఉంది- నాని

నేచురల్ స్టార్ నాని సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ HIT: ది 3rd కేస్. శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటించింది. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమా, నాని యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. మే 1న పాన్ ఇండియా గ్రాండ్గా రిలీజ్ అయిన HIT: The 3rd Case అందరినీ ఆకట్టుకొని బ్లాక్ బస్టర్ సక్సెస్ని అందుకొని సక్సెస్ ఫుల్గా రన్ అవుతుంది. ఈ సందర్భంగా మేకర్స్ బ్లాక్ బస్టర్ సక్సెస్ మీటింగ్ నిర్వహించారు.. నాని మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సక్సెస్ సెలబ్రేషన్ గురించి డిస్కస్ వచ్చినప్పుడు దేశంలో పరిస్థితి సెన్సిటివ్ గా ఉంది కదా సెలబ్రేషన్స్ చేయొచ్చా అనే చర్చ వచ్చింది. శత్రువులు మనకి ఒక ప్రాబ్లం క్రియేట్ చేయాలని ప్రయత్నించారు. దానికి మన దేశం, సైన్యం చాలా హుందాగా బదులు చెప్పింది. వాళ్లు చేసిన పని వల్ల ఇండియాలో ఒకచోట సక్సెస్ సెలబ్రేషన్ క్యాన్సిల్ అయిందని ఒక సాటిస్ఫాక్షన్ కూడా వాళ్లకి ఇవ్వకూడదని ఉద్దేశంతో ఈ సెలబ్రేషన్ చేయడం జరిగింది. మనల్ని ఏమీ చేయలేకపోయారని స్టేట్మెంట్ పాస్ చేయాల్సిన బాధ్యత కూడా మన మీద ఉంది. లెట్స్ సెలబ్రేట్.. లెట్స్ సెల్యూట్ ద ఇండియన్ ఆర్మీ. సైన్యంలో ఉన్న అందరికీ నా, మా టీం తరపునుంచి ఏ బిగ్ సెల్యూట్. హిట్ 3 సినిమా విషయానికొస్తే ఈ సినిమా సక్సెస్ అవుతుందని అనుకున్నాను కానీ ఈ స్థాయిలో సక్సెస్ అవుతుందని నేను ఊహించలేదు. ఒక క్రైమ్ థ్రిల్లర్ ని ఒక బిగ్ మాస్ కమర్షియల్ సినిమాలా సెలబ్రేట్ చేసుకోవడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. థియేటర్స్ నుంచి వస్తున్న రెస్పాన్స్ చూస్తే అద్భుతం అనిపించింది. ఈ సినిమాలో నటించిన నటీనటులందరికీ పేరు పేరునా ధన్యవాదాలు. మా టెక్నీషియన్స్ అందరికీ థాంక్యూ. ఆ డైరెక్టర్ నాగేంద్ర అన్ బిలియబుల్ సెట్స్ వేశారు. డిఓపి సాను నా ఫేవరెట్. ఆయనతో నాది 4వ సినిమా. కథ చెప్పడానికి ఆయన బిగ్ స్ట్రెంత్. మిక్కీ సినిమాకి ఒక కొత్త టోన్ సెట్ చేసిన సౌండింగ్ ఇచ్చారు. డైరెక్షన్ డిపార్ట్మెంట్ అందరికీ థాంక్యూ. సతీష్, చాలా అద్భుతమైనటువంటి ఫైట్స్ ని డిజైన్ చేశారు. తెలుగు సినిమాలో ఎప్పుడు చూడని ఫైట్స్ ని ఆడియన్స్ చూశారు. శైలేష్ తో వర్క్ చేయడం చాలా ఫన్ గా ఉంటుంది. 2025 అటు కోర్ట్ ఇట హిట్ 3.. వెరీ మెమరబుల్ ఇయర్. 2026 దీన్ని మించి ల్యాండ్ చేయడానికి ట్రై చేస్తాం. థాంక్యూ సో మచ్'అన్నారు.



## ‘డ్యూడ్’ ఫస్ట్ లుక్

ప్రదీప్ రంగనాథన్ తను దర్శకత్వం వహించిన బ్లాక్ బస్టర్ ‘లవ్ టుడే’తో నటుడిగా అరంగేట్రం చేశారు, ఆ తర్వాత తమిళం, తెలుగు రెండింటిలోనూ విజయం సాధించిన తన రీసెంట్ హిట్ ‘డ్రాగన్’తో మ్యాసివ్ పాపులరిటీ సాదించారు. వరుస విజయాలతో ప్రదీప్ రంగనాథన్ తమిళ సినిమాల్లోనే కాకుండా తెలుగులో కూడా పేరు తెచ్చుకున్నాడు. పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ప్రదీప్ రంగనాథన్ హీరోగా తమిళం-తెలుగు ద్విభాషా ప్రాజెక్టు చేస్తోంది. కీర్తిశ్వరన్ ఈ చిత్రంతో డైరెక్టర్ గా పరిచయం కానున్నారు. ‘ప్రేమలు’ చిత్రంతో అందరినీ అలరించిన మమిత బైజు హీరోయిన్గా నటిస్తుండగా, సీనియర్ నటుడు శరత్ కుమార్ ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించారు. ఈ సినిమా టైటిల్ను అఫీషియల్గా విడుదల చేశారు, అద్భుతమైన ఫస్ట్ లుక్ను రివీల్ చేయడంతో పాటు, విడుదల తేదీకి సంబంధించి ఒక అనౌన్స్మెంట్ చేశారు. యూత్ ని ఆకట్టుకునే విధంగా ‘డ్యూడ్’ అనే టైటిల్ తో రూపొందిన ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ లో ప్రదీప్ రంగనాథన్ ఇంటెన్స్ అవతార్ లో, ముఖం మీద గాయాలు, చేతిలో మంగళసూత్రం పట్టుకుని కనిపించారు. టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ లో సూచించినట్లుగా, డ్యూడ్ మోడరన్ ట్విస్ట్ తో కూడిన పూర్తి ఎంటర్టైనర్ గా రూపొందుతోంది. ఈ చిత్రం 2025 దీపావళికి ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మైత్రి మూవీ మేకర్స్ ఈ ప్రాజెక్ట్ కోసం ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ ని ఎంపిక చేసింది. ఈ చిత్రానికి యంగ్ సెన్సేషన్ సాయి అభ్యాంకర్ మ్యూజిక్ అందిస్తుండగా, నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. లతా నాయుడు ప్రొడక్షన్ డిజైనర్గా, భరత్ విక్రమన్ ఎడిటర్గా పని చేస్తున్నారు.



## ఆ టైమ్లో ఎంతో కష్టమనిపించింది

బాలీవుడ్ నటి దీపికా పదుకొణె ఎంత పెద్ద స్టార్ అనేది అందరికీ తెలిసిందే. బాలీవుడ్ లోని తన సహనటుడు రణ్వీర్ సింగ్ ను 2018లో ప్రేమించి పెళ్లి చేసుకున్న దీపికా గతేడాది సెప్టెంబర్ లో ఆడబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. ప్రెగ్నెన్సీ టైమ్ లో కొన్నాళ్లు, పాప పుట్టిన తర్వాత కొన్నాళ్ల పాటూ సినిమాలకు దూరంగా ఉన్న దీపికా తిరిగి ఇప్పుడు షూటింగుల్లో పాల్గొనడానికి రెడీ అవుతోంది. రీసెంట్గా ఓ ఇంటర్వ్యూలో దీపికా తన ప్రెగ్నెన్సీ జర్నీ గురించి, తల్లిగా మారిన తర్వాత ప్రయాణం గురించి పలు విషయాలను షేర్ చేసు కుంది. కడుపుతో ఉన్నప్పుడు నెలలు నిండేకొద్దీ ఎంతో కష్టమనిపించినట్టు చెప్పిన దీపికా ఆ జర్నీలో ఎన్నో ఛాలెంజెస్ను ఎదుర్కొన్నట్టు తెలిపింది. మరీ ముఖ్యంగా నెలలు నిండిన తర్వాత ఎంతో కష్టంగా అనిపించిందని దీపికా వెల్లడించింది. ఫ్యామిలీ తనతోనే ఉండటాన్ని అదృ ష్టంగా భావించానని చెప్తున్న దీపిక తన కూతురికి పేరు పెట్టే విషయంలో ఎంతో ఆలోచించా నని, దాని కోసం ఎంతో రీసెర్చ్ చేశానని, చివరకు దువా అనే పేరుని డిసైడ్ చేసినట్టు దీపికా చెప్పుకొచ్చింది. దువా అంటే అర్థమేంటో తెలి యక చాలామంది తనను అడిగారని కూడా దీపికా ఈ సందర్భంగా వెల్లడించింది. దువా అనే పేరుకు అర్థం ప్రార్థన అని చెప్పిన దీపిక తల్లిగా ఓ వైపు కూతురి బాధ్యతల్ని చూసుకుంటూనే నటిగా షూటింగులకు హాజరవడం ఎప్పుడూ సవాలేనని, ప్రస్తుతం తాను మదర్హుడ్ను ఎంజాయ్ చేస్తున్నానని, త్వరలోనే షూటింగుల్లో జాయిన్ అవుతానని చెప్పిన ఆమె, తన కూతురికి తల్లిగా ఉంటూనే షూటింగ్స్లో పాల్గొంటానని చెప్పింది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·